సూర్య
18 వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com

# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

సోమవారం | 6 అక్టోబర్ 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 344
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం అశ్వయుజ మాసం చతుర్దశి ఉ.11.24 వరకు, పూర్వాభాద్ర ఉ.6.02 వరకు, వర్జ్యం మ.3.13 నుంచి 4.44 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.12 నుంచి 1.00 వరకు తిరిగి మ.2.34 నుంచి 3.22 వరకు

## దండకారణ్యంలో చీలిక?

# విప్లవమా? విరమనా?

- మావోయిస్టుల్లో భిన్నాభిప్రాయాలు
- సాయుధ పోరాటమే మార్గమని ఒకరు...ఆయుధాలు వదిలేయడమే మంచిదని మరొకరు



6 లో

దండకారణ్య మావోయిస్టు పార్టీ లో చీలిక వచ్చిందా? సాయుధ పోరాటమే మార్గమని ఒకరు..ఆయుధాలు వదిలేయడమే మంచిదని మరొకరు వాదిస్తున్న సమయంలో మావోయిస్టుల్లో చీలిక తప్పదా? అంటే అవుననే సమాధానం వస్తోంది.విప్లవోద్యమంలో ముందుకు సాగాలా? ఆయుధాలు వదిలేయాలా? అన్న విషయంపై మావోయిస్టు పార్టీలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ఆయుధ విరమణ అంశంపై కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ మాత్రమే తన వైఖరిని వ్యక్తం చేశారు. అయితే తాజాగా నార్త్ బస్తర్, గడ్చిరోలి ప్రాంత కమిటీలు కూడా అభయ్ అభిప్రాయానికి అనుగుణంగా విడుదల చేసిన ప్రకటనలు మావోయిస్టు పార్టీ నాయకత్వంలో నెలకొన్న అభిప్రాయ బేధాలను తేటతెల్లం చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం వచ్చే ఏడాది మార్చి 30 నాటికి మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా ఆపరేషన్ "కగార్"తో దండకారణ్య జోన్ లో విరుచుకుపడుతోంది.

## నవంబరు 22 కంటే ముందే

# బీహార్ అసెంబ్లీ పోల్స్

- పోలింగ్‌ను ఛట్ పూజలా సెలబ్రేట్ చేసుకోవాలి
- చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ప్రకటన




6 లో

బీహార్ అసెంబ్లీ గడువు నవంబరు 22న ముగుస్తుందని, అంతకంటే ముందే రాష్ట్రంలో ఎన్నికలు నిర్వహిస్తామని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ప్రకటించారు. బీహార్‌లో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ఈ ఏడాది జూన్ 24న ప్రారంభించి, నిర్ణీత గడువుతేదీలోగా పూర్తి చేశామని ఆయన వెల్లడించారు. ఆదివారం పాట్నాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జ్ఞానేశ్ కుమార్ మాట్లాడారు. తొలిసారిగా బూత్ లెవల్ అధికారుల (బీఎల్ఓ)కు కూడా తాము ట్రైనింగ్ ఇప్పించామని తెలిపారు.

# నేపాల్‌లో వరదల బీభత్సం

- కురుస్తున్న భారీ వర్షాలు... పోటెత్తుతున్న నదులు
- విరిగిపడ్డ కొండచరియలు ప్రాణాలు పోగొట్టుకున్న 60 మంది

నేపాల్‌లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వరదలు పొటెత్తుతున్నాయి. కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ప్రమాదంలో నేపాల్‌లో 43 మంది ప్రాణాలు కోల్పోయారు. భారత్ సరిహద్దులో మరో 20 మంది మృతి చెందారు. మొత్తంగా వరదల ప్రభావానికి 60 మంది మృతి చెందినట్లు ఆదివారం అధికారులు వెల్లడించాయి.



6 లో

# ఢిల్లీకి మంత్రుల పయనం

- డిప్యూటీ సీఎం మల్లు, మంత్రి పొన్నం, మహేష్ కుమార్ గౌడ్
- బీసీల 42% రిజర్వేషన్లపై న్యాయనిపుణలతో చర్చ
- సుప్రీంలో బలంగా వాదనలు వినిపించాలని నిర్ణయం

ఆదివారం సాయంత్రం ఢిల్లీ వెళ్లనున్న డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,మంత్రి పొన్నం ప్రభాకర్. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కృతనిశ్చయం తో ఇప్పటికే జరగాల్సిన ఎన్నికలు ఆలస్యం అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మొత్తం కేబినెట్ , పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ అంత కలిసికట్టుగా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ ఎన్నికలకు వెళ్లేందుకు ప్రభుత్వం సిద్ధమైంది



2 లో

# అడ్డుకుంటే ఖబడ్దార్

- బీసీలకు వాటా ఇవ్వాల్సిందే
- స్థానిక సంస్థల్లో 40% రిజర్వేషన్లు దక్కించుకోవాల్సిందే
- సుప్రీంలో ప్రభుత్వం బలమైన వాదన వినిపించాలి
- బడుగు బలహీన వర్గాల హక్కులు కాపాడాలి
- అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చినపుడు 50 శాతం సీలింగ్ గుర్తుకు రాలేదా?
- బీసీ రిజర్వేషన్లు ఇచ్చేటప్పుడు 50 శాతం సీలింగ్ గుర్తుకు రాలేదు
- మంత్రి వాకిటి శ్రీహరి, బీసీ నేత ఎంపీ ఆర్ కృష్ణయ్య, మాజీ గవర్నర్ దత్తాత్రేయతో పాటు మాజీ మంత్రులు మాజీ స్పీకర్‌తో పాటు హాజరైన పలువురు నేతలు

ఏది ఏమైనా స్థానిక సంస్థ ఎన్నికలలో బిసి రిజర్వేషన్లు 42 శాతం దక్కించుకుందాం. బీసీ సంఘాల బీసీ అఖిలపక్ష ప్రజా ప్రతినిధుల రౌండ్ టేబుల్ సమావేశం నిర్ణయం పిలుపు..ఇచ్చింది. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో మంత్రి వాల్కడీ శ్రీహరి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాజీ ఎంపీ వి హనుమంతరావు మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, గంగుల కమలాకర్ మాజీ స్పీకర్ మధుసూదనా చారితో పాటు పలువురు ముఖ్య నేతలు హాజరయ్యారు.



2 లో

## ఎక్కడున్నా మనమంతా హిందువులమే

### సింధీ క్యాంప్‌లో ఆర్ఎస్ఎస్ చీఫ్ కీలక వ్యాఖ్యలు

చాలా మంది సింధీలు పాకిస్థాన్‌కు వెళ్లలేదని.. మనమంతా అవిభక్త భారతదేశం అని గుర్తించుకోవాలని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ వ్యాఖ్యానించారు. సత్నాలో సింధీ క్యాంప్ గురుద్వారా ప్రారంభోత్సవానికి హాజరైన ఆయన బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగించారు.



6 లో

## అమ్మవారి దీక్ష బూనిన బండి సంజయ్



3 లో

దేవీ శరన్నపరాత్రి ఉత్సవాల్లో భాగంగా దసరా పండుగను పురస్కరించుకొని తొమ్మిది రోజులపాటు అత్యంత వైభవంగా జరిగే దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అమ్మవారి దీక్ష తీసుకున్నారు.

## ప్రతిపక్షాలకు ప్రశ్నించే

# హక్కు లేదు

- ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరాలి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి
- పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క



2 లో

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రతి ఇంటికి చేరవేస్తున్నామని దీనిపై ప్రశ్నించే హక్కు ప్రతిపక్షాలకు లేదని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. మండల స్థానిక సంస్థల సన్నాహా సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి సీతక్క. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై బి ఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ లో చేరారు.







నేటి దినపత్రిక సూర్య డైరెక్టర్ కాళ్ల రామచంద్రరావు, వెంకటమహాలక్ష్మి దంపతుల ఏకైక పుత్రుడు ఆదిత్య, సాహిత్యల రిసెప్షన్ ఆదివారం హైదరాబాద్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకకు నేటి దినపత్రిక సూర్య అధినేత నూకారపు సూర్యప్రకాశరావు, పద్మజ దంపతులతో పాటు సురేష్, సునంద గార్లు హాజరు. మరియు ప్రధాన కార్యలయంలో పనిచేస్తున్న సూర్య సిబ్బంది, ఇరు తెలుగు రాష్ట్రాల నుంచి జిల్లా ఇన్‌చార్జ్‌లు, బ్యూరో ప్రతినిధులు కార్యాలయ నిర్వహకులు పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు.

## తెలంగాణలో రెండు రోజులు

# వర్షాలు



2 లో

- పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ
- అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- వాతావరణ శాఖ హెచ్చరిక

క్యూములోనింబస్ మేఘాల ప్రభావంతో హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని అన్ని జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. ఈ రోజు తెలంగాణలోని అన్ని జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపారు.

## మాదక ద్రవ్యాలు

# అతిపెద్ద ముప్పు

- వీటికి యువత దూరంగా ఉండాలి
- ఇది వారి ప్రతిభను.. విద్యను దెబ్బతీస్తుంది
- ఉజ్వల భవిష్యత్తు నాశనం అవుతుంది
- మాదకద్రవ్యాల వ్యతిరేక రన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని రవాణా, బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. అపోలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ఆధ్వర్యంలో బంజారాహిల్స్‌ని కేబీఆర్ పార్క్ వద్ద జరిగిన 'స్టాప్ సబ్స్టెన్స్ అబ్యూస్' రన్ను మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో మాదకద్రవ్యాల వినియోగం పెరుగుతుందన్నారు. ఇది అతిపెద్ద ముప్పు అన్నారు.




2 లో



"నీ చర్యల వల్ల ఎలాంటి ఫలితాలు వస్తాయో నీకు ఎప్పటికీ తెలియకపోవచ్చు. కానీ నువ్వు ఏమీ చేయకపోతే ఫలితం ఉండదు."
- మహాత్మా గాంధీ



"రక్తమాంసాలతో ఇలాంటి వ్యక్తి ఈ భూమిపై నడిచాడని రాబోయే తరాలు నమ్మకపోవచ్చు."
- ఆల్బర్ట్ ఐన్‌స్టీన్



"మహాత్మా గాంధీ వచ్చి భారతదేశంలోని లక్షలాది మంది నిరుపేదల తలుపు వద్ద నిలిచాడు... వారి హృదయాలను తాకాడు."
- రవీంద్రనాథ్ ఠాగూర్

సూర్య
హైదరాబాద్
సోమవారం
6 అక్టోబర్ 2025



# గడ్డం వెంకటస్వామి 96వ జయంతి

● బడుగు, బలహీన వర్గాల కోసం జీవితాంతం పోరాటం చేసిన వెంకటస్వామి
● నివాళులు అర్పించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

తెలంగాణ బ్యూరో్రప్రతినిధి: చిన్ననాటి నుంచి మొదలుకొని సమాజంలోని బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం తపిస్తూ జీవితాంతం పోరాటం చేసిన మహనీయుడు జి. వెంకటస్వామి అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎంతో పాటు పలువురు మంత్రులు, ప్రముఖులు పాల్గొన్నారు. గడ్డం వెంకటస్వామి 96వ జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్ వద్ద ఆయన విగ్రహానికి ఘన నివాళులు అర్పించిన అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. వెంకటస్వామి 96వ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ పక్షాన ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నాం అన్నారు. వెంకటస్వామి కేంద్ర మంత్రిగా, రాష్ట్ర మంత్రిగా, ఉమ్మడి రాష్ట్రంలో పీసీసీ అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీకి, రాష్ట్రానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు. ప్రధానంగా కార్మికుల కోసం ఆయన ప్రత్యేకంగా చేసిన కార్యక్రమాలు, సేవలు ఆయన ప్రత్యేకంగా తెచ్చిన చట్టాలు సమాజంలోని తాడిత, పీడిత ప్రజలు కార్మికులకు పెద్ద ఎత్తున ఉపయోగపడ్డాయి అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలి, మలి దశలో ఆయన చేసిన పోరాటం మరువలేనిది అన్నారు. వారి



ఆశయాలను మార్గాలను అనుసరిస్తూ సమాజానికి మనమంతా పునరంకితం కావడమే వెంకటస్వామికి ఘనమైన నివాళులు అర్పించడమని డిప్యూటీ సీఎం తెలిపారు.

# ఢిల్లీకి మంత్రుల పయనం

● డిప్యూటీ సీఎం మల్లు, మంత్రి పొన్నం, మహేష్ కుమార్ గౌడ్
● బీసీల 42% రిజర్వేషన్లపై న్యాయనిపుణలతో చర్చ
● సుప్రీంలో బలంగా వాదనలు వినిపించాలని నిర్ణయం



తెలంగాణ బ్యూరో్రప్రతినిధి : ఆదివారం సాయంత్రం ఢిల్లీ వెళ్లనున్న డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,మంత్రి పొన్నం ప్రభాకర్. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కృతనిశ్చయం తో ఇప్పటికే జరగాల్సిన ఎన్నికలు ఆలస్యం అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మొత్తం కేబినెట్ , పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ అంత కలిసికట్టుగా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ ఎన్నికలకు వెళ్లేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి జీవో 9 జారీ చేయడం జరిగింది.. ఎన్నికల కమిషన్ స్థానిక సంస్థల షెడ్యూల్ కూడా ప్రకటించింది బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు పై సుప్రీంకోర్టు లో అఫిడవిట్ దాఖలైందున తెలంగాణ ప్రభుత్వం పక్షాన బలమైన వాదనలు వినిపించడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా సిద్ధమైంది. అందుకోసం సాయంత్రం డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ ఢిల్లీ వెళ్లి సీనియర్ న్యాయవాదులను కలిసి న్యాయపరమైన అంశాల్లో సలహాలు సూచనలు స్వీకరించి బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేలా ప్రభుత్వం పక్షాన బలమైన వాదనలు వినిపించనున్నారు.





# మాదక ద్రవ్యాలు అతిపెద్ద ముప్పు

● వీటికి యువత దూరంగా ఉండాలి ● ఇది వారి ప్రతిభను.. విద్యను దెబ్బతీస్తుంది
● ఉజ్వల భవిష్యత్తు నాశనం అవుతుంది ● మాదకద్రవ్యాల వ్యతిరేక రన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరో్రప్రతినిధి: యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని రవాణా, బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. అపోలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ఆధ్వర్యంలో బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్క్ వద్ద జరిగిన 'స్టాప్ సబ్స్టెన్స్ అబ్యూస్' రన్ను మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో మాదకద్రవ్యాల వినియోగం పెరుగుతుందన్నారు. ఇది అతిపెద్ద ముప్పు అన్నారు. ఇది వారి ప్రతిభను నాశనం చేస్తుందన్నారు. విద్యను దెబ్బతీస్తుందని చెప్పారు. ఉజ్వల భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. ప్రతి యువకుడు తాను మాత్రమే కాకుండా, తన చుట్టూ ఉన్న వారిని కూడా ఈ మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచేందుకు ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. ఈ రన్ లో అపోలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ డీన్ డాక్టర్ కే మనోహర్, సీఓఓ అపర్ణా రెడ్డి పాల్గొన్నారు. అనాస్టమోజ్ 2025 సాంస్కృతిక, క్రీడా, సాహిత్య మహోత్సవం అపోలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ వార్షిక ప్రతిష్టాత్మక ఉత్సవం. ఈ ఏడాది ఈ వేడుకలు అక్టోబర్ 5 నుంచి 11వ తేదీ వరకు జరుగనున్నాయి. తెలంగాణలోని వివిధ మెడికల్ కాలేజీల విద్యార్థులు ఇందులో పోటీ పడతారు. విభిన్న విభాగాల విద్యార్థులు తమ ప్రతిభను, బృంద స్ఫూర్తిని, సృజనాత్మకతను వివిధ రకాల పోటీలు, వినోద కార్యక్రమాల ద్వారా ప్రదర్శించనున్నారు. ఈ ఏడాది ఉత్సవం థీమ్ 'డైవ్ ఇన్టు ది మెడివర్స్ ఆఫ్ మ్యాడ్నెస్'. ఈ ఉత్సవంలో ఇండోర్, అవుట్డోర్ క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు, సాహిత్య పోటీలు, అకడమిక్ ఈవెంట్లు కలవు. క్రీడా విభాగంలో క్రికెట్, ఫుట్బాల్, చెస్ వంటి పోటీలు నిర్వహించనున్నారు. సాంస్కృతిక ప్రదర్శనల్లో నృత్యాలు, గానం, నాటకాలు, షార్ట్ఫిల్మ్స్ మరెన్నో కళారూపాలు ఉండనున్నాయి. సాహిత్య విభాగంలో క్విజ్, కవితా రచన, సృజనాత్మక రచన వంటి పోటీలు ఉంటాయి. అకడమిక్ విభాగంలో కేస్ స్టడీస్, పోస్టర్, పేపర్ ప్రెజెంటేషన్లు, మెడికల్ క్విజ్లు నిర్వహించబడతాయి. ఇంటరాక్టివ్ వర్క్షాప్స్, వినోదభరిత కార్యక్రమాలు అతిథులను అలరించనున్నాయి. ఈ కార్యక్రమంలో నాలుగు వందల మంది వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

**కాకా మా అందరికీ స్ఫూర్తి ప్రధాత**

కాకా వెంకట్ స్వామి మా అందరికీ స్ఫూర్తి ప్రధాత అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో వివేక్ నేను కలిసి వ్యూహరచన చేసే సందర్భంలో అనేక సలహాలు సూచనలు చేశారు. తెలంగాణ చూసిన తరువాత నే నా మరణం అని స్ఫూర్తి కలిగించి పోరాటం చేసిన వ్యక్తి. కాకా నిరాడంబరత పేదల



పట్ల వారికి ఉన్న కృషి ఈనాటి రాజకీయ నాయకులు నేర్చుకోవాల్సిన అవసరం ఉంది. ఆయన నేటి యువత రాజకీయాలకు ఒక ఐకాన్. కాకా వెంకట్ స్వామి కి ఘన నివాళులు అర్పిస్తున్న చరిత్రలో రాజకీయాల్లో కేంద్రస్థాయిలో కింది నుంచి ఆ స్థాయి వరకు ఎదగవచ్చు అని నిలువుటతద్దం కాక జీవితం అని మంత్రి పొన్నం తెలిపారు.

# ప్రతిపక్షాలకు ప్రశ్నించే హక్కు లేదు

● ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరాలి
● స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి
● పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రతి ఇంటికి చేరవేస్తున్నామని దీనిపై ప్రశ్నించే హక్కు ప్రతిపక్షాలకు లేదని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. మండల స్థానిక సంస్థల సన్నాహ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి సీతక్క. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై బి ఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ లో చేరారు .మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రతి పథకం ప్రతి ఇంటి దాకా చేరాలని ప్రతిపక్షాలకు ప్రశ్నించే హక్కు లేదు అని పది సంవత్సరాల నియంత పాలనతో ప్రజల మనసు విరిగి కాంగ్రెస్ పార్టీ వైపు చూసారని ఆ నమ్మకానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిలబెట్టుకుంటుంది అని అన్నారు. అనంతరం పోగుళ్ళపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క సమక్షంలో పార్టీ కీ రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది.

1) బండి కుమార్
2)నోముల పెద్ద వెంకన్న
3) పప్పు సురేష్.

మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేస్తామని అన్నారు.



# కేసీఆర్ ప్రభుత్వం ఆర్ ఆర్ ఆర్‌ను పట్టించుకోలేదు

● రెండు నెలల్లో ఉత్తర భాగం రీజినల్ రింగ్ రోడ్డు టెండర్ ప్రక్రియ ప్రారంభం ● డిసెంబర్ లోపు టెండర్లు పూర్తి చేసి జనవరిలో పనులు ప్రారంభించేలా చేస్తాం ● నేను మంత్రి అయిన తర్వాతనే 90 శాతం పైగా భూసేకరణ అందుకు రైతులను ఒప్పించాం ● 4లేన్ల ఆర్ఆర్ఆర్‌ను ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా 6లేన్లుగా మార్చుకున్నాం కేంద్రం సహకరించాలి● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,నేను రైతులకు అన్యాయం చేసే వాళ్లం కాదు ● రైతుల అంగీకారంతోనే ముందుకు పోతాం ● రోడ్లు అమ్ముకున్న వాళ్లే..అబద్ధపు ప్రచారాలతో రైతులను గందరగోళానికి గురిచేస్తున్నారు ● నల్లగొండ బిడ్డగా..ఈ గడ్డకు అన్యాయం జరిగితే ఊరుకోను మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

తెలంగాణ బ్యూరో్రప్రతినిధి : రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగం టెండర్ ప్రక్రియ ప్రారంభం కానుందని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. డిసెంబర్ లోపు టెండర్లు పూర్తి చేసి జనవరిలో పనులు ప్రారంభించేలా చేస్తామని చెప్పారు.శనివారం నాడు మంత్రి చిట్యాల లో మీడియాతో మాట్లాడారు...2017- 18 లో ప్రధాని మోదీ ఉత్తర భాగం రీజినల్ రింగ్ రోడ్డు కు అంగీకరిస్తే..బిఆర్ఎస్ ప్రభుత్వం భూ సేకరణ చేయకుండా నిర్లక్ష్యం వహించిందని మంత్రి కోమటి రెడ్డి నాటి కేసీఆర్ ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. తాను ఎంపీగా ఉన్నపుడు రైతులకు అన్యాయం జరగకుండా ధర్నాలో పాల్గొని,ప్రజా ప్రభుత్వం వచ్చి మంత్రి అయిన తర్వాత మార్కెట్ రేట్ ఇప్పించి రైతులను ఒప్పించానని అన్నారు. తాను మంత్రిగా అయిన కొత్తలో 6శాతం భూసేకరణ మాత్రమే అయితే రైతులను ఒప్పించి ఇప్పుడు 98శాతం పైగా పూర్తి చేసామని చెప్పారు.4లేన్ల ఆర్ఆర్ఆర్‌ను 2035 నాటికి ట్రాఫిక్ రద్దీ పెరుగుతుందని, భవిష్యత్ అవసరాల దృష్ట్యా 6లేన్లుగా మార్చుకున్నామని తెలిపారు.సంగారెడ్డి నుండి నర్సాపూర్,తూప్రాన్, గజ్వేల్,జగదేవపూర్ వయా భువనగిరి,చౌటుప్పల్ వరకు 161.518కిలో మీటర్ల నార్త్ పార్ట్ ఉండనుందని అన్నారు. భూసేకరణ కోసం 6వేల కోట్లు ఖర్చు అవుతున్నాయని కేంద్రం,రాష్ట్రం చెరిసగం వాటా ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వాటా 3వేల కోట్లు హడ్కో రుణం తెచ్చామని అన్నారు. ఇప్పటికే పలు మార్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిశామని,ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తాను కేంద్ర ప్రభుత్వ అధికారులతో సమావేశం అయ్యామని పనులు వేగం చేసేలా మాట్లాడామని చెప్పారు. ఉత్తర భాగం అలైన్మెంట్ లో ఎలాంటి మార్పు ఉండదని,జనవరిలో పనులు ప్రారంభిస్తామని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. అందుకు కేంద్రం సహకరించాలని కోరారు.

**దక్షిణ భాగం రీజినల్ రింగ్ రోడ్డు విషయంలో ఆందోళన వద్దు**

దక్షిణ భాగం విషయంలో రైతుల అనవసర ఆందోళన చెందొద్దని మంత్రి భరోసా కల్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆర్ అండ్ బి మినిస్టర్ అయిన తాను రైతుల అంగీకారం తోనే ముందుకు పోతామని తేల్చిచెప్పారు."నేను రైతు బిడ్డను..రైతుకు అన్యాయం జరిగితే ఊరుకుంటానా" అంటూ త్వరలోనే ముఖ్యమంత్రి తో మాట్లాడి మంత్రుల కమిటీ వేస్తామని తనను కలిసిన రైతులకు హామీ ఇచ్చారు.
అయితే ఇటీవల పత్రికల్లో,సోషల్ మీడియాలో రీజినల్ రింగ్ రోడ్డు విషయంలో అసత్య ప్రచారం చేస్తున్నారని రైతులు ఎవ్వరు ఆందోళన చెందాల్సిన అక్కర్లేదన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు భూసేకరణ,నిర్మాణం కోసం 45వేల కోట్ల వరకు ఖర్చు అవుతుంది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు కట్టిన,ఇప్పుడు లక్షన్నర కోట్ల విలువ గల ఆర్ఆర్ఆర్‌ను 7వేల కోట్లకు అమ్ముకున్న బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నదని,చరిత్రలో రోడ్లను అమ్ముకున్న పాపం బిఆర్ఎస్ ది మాత్రమేనని దుయ్యబట్టారు. రోడ్లు అమ్ముకున్న వాళ్లే..అబద్ధపు ప్రచారాలతో రైతులను గందరగోళానికి గురిచేస్తున్నారనీ, వాళ్ల ట్రాప్ లో పడొద్దని రైతులను కోరారు. వాళ్ళు ఒక్క ఇల్లు కట్టలే,రేషన్ కార్డు ఇయ్యలే,సన్న బియ్యం ఇయ్యలే,ఇంటికి ఉచిత కరెంట్ ఇయ్యలే కానీ లక్షల కోట్లు అప్పులు మాత్రం చేసారని ఎద్దేవా చేశారు.నితిన్ గడ్కరీ వ్యక్తిగతంగా తనను ఇష్టపడే వ్యక్తని తన పేరు చెప్పి గౌరెల్లి - భద్రాచలం హైవే,ఎల్బీనగర్ - మల్కాపురం రోడ్డు జీవో ఇచ్చారని గుర్తు చేశారు.హైదరాబాద్ - విజయవాడ హైవే 8లేన్ల నిర్మాణ పనులు వచ్చే ఫిబ్రవరిలో ప్రారంభం అవుతాయని మరోమారు స్పష్టం చేశారు.
రీజినల్ రింగ్ రోడ్డు విషయంలో ఎవరు ఆందోళన చెందాల్సిన అక్కర్లేదనీ,రైతులు ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. అలైన్మెంట్ విషయంలో పెద్ద వాళ్ళకు ఒక న్యాయం,పేద వాళ్లకు ఒక న్యాయం ఉండదని అందులో ఎలాంటి అనుమానం అవసరం లేదని తేల్చి చెప్పారు. "నల్లగొండ బిడ్డగా..ఈ గడ్డకు అన్యాయం జరిగితే ఊరుకోను" అని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పునరుద్ఘాటించారు.

# కాకాకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**ఘనంగా నివాళి**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం వెంకటస్వామి (కాకా) 96 వ జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్ వద్ద సాగర్ పార్క్ లో ఆయన విగ్రహానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాకా చేసిన సేవలను ఆయన అభినందించారు.కాకా వెంకటస్వామి అంబేద్కర్ బాటలో నడిచి పేద ప్రజలకు సేవ చేస్తే.. ఆయన వారసులు మంత్రి వివేక్, వినోద్?లు కాకా బాటలో ప్రజాసేవ చేస్తున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మూడు తరాలు ప్రజాసేవలో ఉండటం గొప్ప విషయం అని.. ఆయన మనుమడు ఎంపీ వంశీకృష్ణ కూడా ప్రజాసేవ చేయడం అభినందనీయం అని అన్నారు. కాకా వెంకటస్వామి జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి జూపల్లి.. ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు.

**పేద, మధ్యతరగతి జేబులు గుల్ల**

# సిటీ బస్సు ఛార్జీల పెంపుపై కేటీఆర్ ఫైర్

● ఒకేసారి రూ.10 పెంచడం దుర్మార్గంబీ నెలకు రూ.500 అదనపు భారం ● అసమర్థ పాలనతో ఆర్టీసీని గట్టెక్కించకుండా ప్రజల నడ్డి విరుస్తున్నారు : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ● జంట నగరాల ప్రజలపై కక్ష సాధింపు చర్య : కేటీఆర్ ధ్వజం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ జంట నగరాల్లో సిటీ బస్సు కనీస ఛార్జీని ఒకటి కాదు, రెండు కాదు.. ఏకంగా రూ.10 పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు తీసుకున్న నిర్ణయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు. ఈ దుర్మార్గమైన నిర్ణయం పేద, మధ్యతరగతి ప్రయాణికుల జేబులను కొల్లగొట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పన్నిన కుట్ర అని ఆయన విమర్శించారు.పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో రాష్ట్ర ప్రజలు అల్లాడుతున్న తరుణంలో ఈ ఛార్జీల పెంపు పిడుగులాంటిదని కేటీఆర్ అన్నారు. ప్రతి నిత్య ప్రయాణికుడిపై నెలకు కనీసం రూ.500 అదనపు భారం మోపితే, బడుగుజీవులు, దినసరి కూలీలు ఎలా బతకాలని ఆయన ముఖ్యమంత్రిని సూటిగా ప్రశ్నించారు. "ఇప్పటికే విద్యార్థుల బస్ పాస్ ఛార్జీలు, టీ-24 టిక్కెట్ ఛార్జీలను పెంచింది చాలదన్నట్టు, ఇప్పుడు కనీస ఛార్జీపై కనికరం లేకుండా 50 శాతం ధరలను పెంచడం రేవంత్ రెడ్డి అసమర్థ, అప్రజాస్వామిక విధానాలకు నిదర్శనం" అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.రాజధానివాసుల నడ్డివిరిచేలా ప్రతి నిత్యం దాదాపు కోటి రూపాయల భారాన్ని ప్రజలపై మోపాలని చూస్తున్న ముఖ్యమంత్రికి హైదరాబాద్ ప్రజలపై కక్ష పెంచుకుంటున్నట్టు స్పష్టమవుతోందని కేటీఆర్ ఆరోపించారు.
గత అసెంబ్లీ ఎన్నికల్లో జంటనగరాల్లో కాంగ్రెస్ పార్టీని పూర్తిగా తిరస్కరించారనే కసితోనే రేవంత్ రెడ్డి ఈ ప్రతీకార చర్యలకు దిగుతున్నారని ఆయన దుయ్యబట్టారు."తుస్సుమన్న ఉచిత బస్సు పథకంతో ఆర్టీసీ సంస్థను



దివాళా తీయించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు సామాన్య ప్రయాణికుల నడ్డి విరచాలని చూడటం క్షమించరానిది" అని కేటీఆర్ అన్నారు. ఈ అసమర్థ పాలన వలన రాష్ట్ర ప్రగతి రథచక్రాలే కాదు, చివరికి ఆర్టీసీ ప్రగతి రథచక్రాలు సైతం ధ్వంసం అయిన పాపం రేవంత్ రెడ్డితో పాటు, కాంగ్రెస్ సర్కారును కుప్పకూల్చే వరకూ వెంటాడుతూనే ఉంటుందని ఆయన హెచ్చరించారు.

# సామాన్య ప్రజలంటే సీఎంకు పట్టదా?

**బస్సు ఛార్జీల పెంపుపై జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఆర్టీసీ ఛార్జీల పెంపుపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాన్య ప్రజలంటే సీఎం రేవంత్రెడ్డికి ఎందుకంత కోపమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రశ్నించారు. బస్సు ఛార్జీల పెంపుపై ఆమె 'ఎక్స్' వేదికగా విమర్శలు చేశారు. ఇటీవల బస్సు పాస్ ధరలు పెంచి చిరుద్యోగులపై పెనుభారం మోపారన్నారు. ఇప్పుడు బస్సు ఛార్జీలను అమాంతం పెంచేశారని మండిపడ్డారు. బస్సు ఎక్కడమే పాపం అన్నట్లుగా ప్రజల జేబులను గుల్ల చేస్తున్నారని విమర్శించారు. గ్రీన్ జర్నీ పేరుతో సామాన్యుల రక్తాన్ని పీల్చేస్తున్నారని ఆరోపించారు.

# కాకా కార్మికుల పక్షపాతి

**టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**

తెలంగాణ బ్యూరో్రప్రతినిధి : మాజీ కేంద్ర మంత్రి కాకా వెంకట స్వామి గారి జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్. ఈ సందర్భంగా మహేష్ కుమార్ మాట్లాడారు. అణగారిన వర్గాల గొంతుకగా, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానేత కాకా వెంకట స్వామి జయంతి సందర్భంగా ఘన నివాళులు. కాకా వెంకట స్వామి చూపిన మార్గం, ఆయన విలువలు, సమానత్వం, న్యాయం, సేవబి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాల్లో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేదల కోసం 1949లో 'జాతీయ గుడిసెల సంఘం'ను స్థాపించి హైదరాబాద్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు.కార్మికుల పక్షపాతిగా కాకా చేసిన సేవలు అద్భుతమని పేర్కొన్నారు సింగరేణి కార్మికుల పట్ల కాకా గారికి ఉన్న పేగు బంధాన్ని స్మరించుకుంటూ, కేంద్ర మంత్రిగా సింగరేణి కార్మికుల ఐటీ మాఫీ చేయాలని పార్లమెంట్లో కోరిన మొదటి నేతగా ఆయన పేరు చరిత్రలో నిలిచిపోయిందని పేర్కొన్నారు. ప్రజాసేవే పరమావధిగా కాకా జీవించారని, నేటి తరం నాయకులకు ఆయన జీవితం స్ఫూర్తి ప్రదాతగా నిలుస్తుందని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. పేదల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన కాకా గారి ఆలోచనలు సామాజిక సమానత్వ సాధనలో మనకు దిశానిర్దేశం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.నర్సంపేట ఎమ్మెల్యేకు మాతృ వియోగం సంతాపం ప్రకటించిన టీపీసీసీ చీఫ్ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కి మాతృమూర్తి స్వర్గస్తులైనారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్గా సంతాపం ప్రకటించారు.



ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి తల్లి శ్రీమతి దొంతి కాంతమ్మ మరణం పట్ల సంతాపం వ్యక్తం చేశారు.ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యం, ఓర్పు భగవంతుడు ప్రసాదించాలని కోరుకుంటున్నాను" అన్నారు. కాంతమ్మ మరణంతో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కుటుంబానికి కలిగిన లోటు పూడ్చలేనిదని అన్నారు.దొంతి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరపున పూర్తి సానుభూతి ప్రకటిస్తున్నానని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.



"ఆశావాదం అనేది సాధనకు దారితీసే విశ్వాసం. ఆశ మరియు విశ్వాసం లేకుండా ఏమీ చేయలేము."
- హెలెన్ కెల్లర్



"మీ మార్గంలో వచ్చే మార్పులను ఎదిరించకుండా ప్రయత్నించండి. బదులుగా, జీవితం మీ ద్వారా జీవించనివ్వండి."
- రూమీ



"మీరు రోజూ పరిగెత్తండి లేదా రోజూ మిమ్మల్ని పరిగెత్తిస్తుంది."
- జిమ్ రోన్

# యాదాద్రికి భక్తుల తాకిడి

### దసరా పండగకి వెళ్లి తిరిగి వస్తూ స్వామివారి దర్శనం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దసరాకు సొంతూళ్లకు వెళ్లిన హైదరాబాద్ వాసులు తిరుగు ప్రయాణంలో యాదగిరిగుట్ట లక్ష్మీనర సింహస్వామిని దర్శించుకునేందుకు వస్తున్నారు. ఆదివారం యాదగిరి శ్రీ లక్ష్మీనరసింహా స్వామి దర్శనానికి భక్తులు భారీగా తరలివస్తున్నారు. దసరా సెలవులు నేటితో ముగుస్తుండటంతో ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. భక్తులు అధికంగా రావడంతో ధర్మ దర్శనానికి 3గంటలకు పైగా సమయం పడుతుంది , వీఐపీ దర్శనానికి గంట సమయం. (నిన్న) శనివారం స్వామివారిని 40వేలకు పైగా భక్తులు దర్శించుకొని తమ మొక్కులను తీర్చుకున్నారు. వివిధ పూజలతో నిత్యాదాయం రూ.41,31,970 వచ్చినట్లు ఆలయాధికారులు వెల్లడించారు. కాగా నూతన తెలంగాణ రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి కూడా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు

# తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్నా

### మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పెద్దన్న అని పిలుచుకునే మా సహచర మంత్రివర్యులు, మా ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సంబంధించిన అడ్లూరి లక్ష్మణ్ గురించి నేను అనని మాటలను అన్నట్టుగా వక్రీకరించి టి.ఆర్.ఎస్ సోషల్ మీడియా లో జరుపుతున్న ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. సహచర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నే మాకు గౌరవం..ఢిల్లీ వెళ్ళే హడావిడి లో ఇంకా టికెట్స్ కన్ఫర్మ్ చేయడానికి ఆలస్యం అవుతుండడం పై మా సిబ్బంది తో నేను అన్న మాటలను వక్రీకరించి అడ్లూరిని అన్నట్టు సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్న బి.ఆర్.ఎస్ వారి రాజకీయ నీచ బుద్ధికి నిదర్శనం..అని మంత్రి పొన్నం పేర్కొన్నారు

# ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దసరా పండుగ తిరుగు ప్రయాణం నేపథ్యంలో ప్రజలకు రవాణాపరమైన అసౌకర్యం కలుగకుండా టీజీఎస్ఆర్టీసీ ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఆదివారం నాడు సాయంత్రం 4 గంటల వరకు వివిధ ప్రాంతాల నుంచి హైదరాబాద్ కి 1050 స్పెషల్ బస్సులను సంస్థ ఏర్పాటు చేసింది. అందులో అత్యధికంగా వరంగల్ రీజియన్ నుంచి 229, కరీంనగర్ నుంచి 211, నల్గొండ నుంచి 137 ప్రత్యేక సర్వీసులని నడిపింది. ఆదివారం రాత్రి 9 గంటల వరకు రద్దీ కొనసాగనుంది. అలాగే, సోమవారం కూడా హైదరాబాద్ కి ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండనుంది. రద్దీ మేరకు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచుతున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు.

# పదవీ విరమణ చేసిన జర్నలిస్టులకు పెన్షన్ ఇవ్వండి

### డిప్యూటీ సీఎం మల్లు బట్టిని కలిసిన జర్నలిస్టుల బృందం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పదవీ విరమణ చేసిన జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని వర్తింప చేస్తామని డి. శ్రీధర్ బాబు నేతృత్వంలో ఏర్పాటైన కమిటీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో 17వ అంశంగా ఇచ్చిన హామీని అమలు చేయాలని వయోధిక పాత్రికేయ సంఘం విజ్ఞప్తి చేసింది. సంఘ నాయకులు కేశవరావు ,లక్ష్మణరావు, ఎన్. శ్రీనివాసరెడ్డి, బండారు శ్రీనివాసరావు, సి. .కేశవులు, ఫాజిల్, వేణుగోపాల్ లతో కూడిన బృందం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ను కలిసి వినతి పత్రాన్ని అందజేసింది. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు జర్నలిస్టుల సంఘ నాయకులు అప్పటి టిడిపి సీసీ అధ్యక్షులు ప్రస్తుత ముఖ్యమంత్రి ఏ .రేవంత్ రెడ్డి గారిని కలిసి పై మేరకు విజ్ఞాపన పత్రాన్ని అందజేయగా ఆయన సానుకూలంగా స్పందించిన విషయం విధితమే. దేశంలోని 19 రాష్ట్రాలలో పెన్షన్ పథకం అమలులో ఉన్నది.

కర్ణాటకతో సహా పలు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో కూడా ఈ పథకం అమలులో ఉన్నది. దీనికి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు సానుకూలంగా స్పందిస్తూ దీనిపై కమిటీ వేసి క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించి అమలు జరిగేటట్లు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు.

# మోసం చేసిన కాంగ్రెస్‌కు మీ ఓటుతో బుద్ధి చెప్పండి

- ‘ ఇంటింటికీ బాకీ కార్డు ‘ లో మాజీ మంత్రి హరీష్ రావు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పర్యటన



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో భాగంగా ఇంటింటికీ బాకీ కార్డు పంపిణీ లో బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజల్ని కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా మోసం చేసిందో ఇంటింటికి బాకీ కార్డు అందించడం ద్వారా తెలియజేస్తున్నాం.కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులను పంచి 22 నెలలైనా ఇప్పటివరకు ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు.ఏ ఒక్క హామీ నెరవేర్చకపోయినా ప్రజలు అడగడం లేదని అనుకుంటున్నారు.జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ ఓడితే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏం పడిపోదు.ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నా, ప్రతి మహిళకు 2500 రావాలన్నా, ప్రతి వృద్ధులకు 4000 రావాలన్నా, యువతకు రెండు లక్షల ఉద్యోగాలు రావాలన్నా, కాలేజీ విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ మెంట్ కావాలన్నా, కాంగ్రెస్ పార్టీకి ఇక్కడ బుద్ధి చెప్పాలి. వంద రోజుల్లో ఆరు గారంటీలు అమలు చేస్తామని మాట తప్పిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీని ఊడగొడితే ఇచ్చిన హామీలు అమలు అవుతాయి. ఒకవేళ గెలిపిస్తే మేము హామీలు అమలు చేయకపోయినా ప్రజలు ఏమనడం లేదనుకుంటారు.మోసం చేసిన కాంగ్రెస్కు మీ ఓటుతో బుద్ధి చెప్పాలి.మోసం చేసిన కాంగ్రెస్ కి ఓటు వేయడమంటే మన వేలుతో మన కన్నులు పొడుచుకోవడమే.కాంగ్రెస్ డబ్బులని నమ్ముకుంది. అధికార దుర్వినియోగాన్ని చేస్తూ పోలీసుల ద్వారా గెలవాలని చూస్తున్నారు.డబ్బుకో, మద్యం సీసాలకో మనం అమ్ముడుపోవద్దు.రేవంత్ రెడ్డి ఇచ్చే డబ్బులు మీ ఎడమకాలితో తన్ని బీ ఆర్ఎస్ ని గెలిపించాలని కోరుతున్నాను.గోపీనాథ్ గారు ఏ రకంగా అయితే మీ సేవలో ఉన్నారో మా బీఆర్ఎస్ అభ్యర్థి సునీత గారు కూడా పేదల పక్షాన ఉంటారు.సగటు మహిళల కష్టాలు తీరాలంటే సునీత గారు జూబ్లీలో గెలవాలి.గోపిగారి అడుగుజాడల్లో నడుస్తుంది. గోపి గారికి నిజమైన నివాళి ఇవ్వాలంటే సునీత గారిని గెలిపించాలి.కాంగ్రెస్ పార్టీ ముస్లింలను తీవ్రంగా మోసం చేసింది. షాదీ ముబారక్ తో పాటు తులం బంగారం ఇస్తామని మోసం చేశారు.కొడంగల్ లో మసీద్ దర్గాను కూల్చివేసింది కాంగ్రెస్ పార్టీ. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మైనార్టీలకు 4000 కోట్లు బడ్జెట్ పెడతామన్నారు. కనీసం ఒక వెయ్యి కోట్లు కూడా ఖర్చు చేయలేదు.కేసీఆర్ పెట్టిన మైనార్టీ స్కూళ్లలో విద్యను కూడా భ్రష్టు పట్టించారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క ముస్లిం మైనార్టీకి మంత్రి పదవి ఇవ్వలేదు.బీఆర్ఎస్ మైనార్టీని హెూం మంత్రిని చేసింది.దేశం అబ్బురపడే విధంగా 203 మైనార్టీ స్కూళ్లను ప్రారంభించారు కేసీఆర్.ఇమామ్ మౌజములకు జీతం పెంచుతా అని పెంచకుండా మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం.ఎన్నికల్లో ముస్లింలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి. అని హరీష్ రావు పేర్కొన్నారు.

# ఢల్లాస్‌లో తెలంగాణ విద్యార్థి మృతి

### ఎంపీ చామల సంతాపం



తెలంగాణ బ్యూరోప్రతినిధి : అమెరికా టెక్సాస్ రాష్ట్రంలోని డల్లాస్ నగరంలో జరిగిన దారుణ కాల్పుల ఘటనలో తెలంగాణకు చెందిన యువ విద్యార్థి చంద్రశేఖర్ పోలే మృతి చెందడం అత్యంత బాధాకరమని భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్కుమార్ రెడ్డి తెలిపారు. "ఒక యువ విద్యార్థి విదేశాలలో ఉన్నత విద్యా లక్ష్యాలతో వెళ్లి, ఇలాంటి హింసాత్మక ఘటనలో ప్రాణాలు కోల్పోవడం చాలా విచారకరం. చంద్రశేఖర్ కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబానికి భగవంతుడు ధైర్యం ఇవ్వాలని ప్రార్థిస్తున్నాను."అని ఎంపీ తెలిపారు, తాను ఈ ఘటనపై అమెరికా తెలుగు అసోసియేషన్ (ఎటిఎ) ప్రతినిధులతో పాటు టీ.పీ.సి.సి. (టిపిసీసీ) ఎన్ఆర్ఐ కమిటీ సభ్యులతో కూడా మాట్లాడి వివరాలు తెలుసుకున్నానని, వారు హ్యూస్టన్ లో ఉన్న ఇండియన్ ఎంబసీ వారి సహకారంతో విద్యార్థి శవాన్ని త్వరగా భారత్కు తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపడుతున్నారని తెలిపారు.అలాగే, భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో వెంటనే దౌత్య సహాయం అందించేలా కృషి చేస్తానని తెలిపారు. "అమెరికాలో ఉన్న తెలుగు విద్యార్థుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇటువంటి ఘటనలు మరలా జరగకూడదు," అని ఎంపీ చామల కిరణ్కుమార్ రెడ్డి అన్నారు

# టీజీ ఎన్పీడీసీఎల్ పరిధిలో

- ఘనంగా జి.వెంకటస్వామి జయంతి
- పేదల హృదయాల్లో గూడు కట్టుకున్న మహోన్నత వ్యక్తి
- సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి వెల్లడి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గూడు లేని ఎందరో నిర్వాసితులకు ఇల్లు నిర్మించి ఇచ్చిన పేదల మనిషి గడ్డం వెంకటస్వామి అని ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి కొనియాడారు . హన్మకొండ, నక్కలగుట్ట లోని నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణా లిమిటెడ్, విద్యుత్ భవన్ , కార్పొరేట్ కార్యాలయంలో ఆదివారం జి.వెంకటస్వామి 96వ జయంతి వేడుకలకు సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి విచ్చేసి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు . అనంతరం డైరెక్టర్లు వి . తిరుపతి రెడ్డి , టి . మధుసూదన్ , సి. ప్రభాకర్ పూలతో నివాళులు అర్పించారు . సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యమకారకుడిగా , ప్రజాసేవకుడిగా, రాజకీయ నాయకుడిగా విశిష్ట సేవలందించారని పేర్కొన్నారు . మాజీ భారత పార్లమెంటు సభ్యుడిగా పెద్దపల్లి లోక్సభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారన్నారు . భారత జాతీయ కాంగ్రెసు పొలిటికల్ పార్టీలో ముఖ్య సభ్యులుగా కూడా వ్యవహరించిన వెంకట స్వామి "కాకా" గా అందరికి సుపరిచితులు అన్నారు . ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వి.తిరుపతి రెడ్డి, టి. మధుసూదన్ , సి. ప్రభాకర్, సిఈలు : టి . సదర్ లాల్ , వెంకట రమణ ,సిజిఎం రవీంద్రనాధ్ , జియం వెంకట కృష్ణ, డిఈ (టెక్నికల్ ) సంపత్ రెడ్డి , ఎఎస్ రమణ రెడ్డి , ఏవో నీలారపు రాజేందర్, దేవేందర్, సుదర్శన్ రావు , రమేష్ , రవిచంద్ర , గోవర్ధన్ , హేమచందర్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి వి. నవీన్ యాదవ్?



తెలంగాణ బ్యూరో ప్రతినిధిబీ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే హఠాన్మరణం చెందడంతో ఆ నియోజకవర్గ ఉపఎన్నిక అనివార్యమైంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను ప్రధాన రాజకీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఈ ఉపాయానికను ప్రతిష్టాత్మకంగా తీసుకొని రాష్ట్రంలో బీసీ ఉద్యమం జరుగుతున్న పరిస్థితుల్లో ఎట్టి పరిస్థితుల్లోనైనా బీసీ సామాజిక వర్గానికి చెందిన వి. చిన్న శ్రీశైలం యాదవ్ తనయుడు నవీన్ కుమార్ యాదవ్ కు టికెట్ ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ ఈ విషయంలో చాలా ముందుంది. ఇప్పటికే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతను బీఆర్ఎస్ తమ అభ్యర్థిగా ప్రకటించింది. కేటీఆర్ ఆధ్వర్యంలో ప్రచారం కూడా ముమ్మరంగా చేసుకుంటోంది. కాంగ్రెస్ దాదాపుగా మహమ్మద్ అజారుద్దీన్ ను ఖరారు చేసినట్లే చేసి.. ఎమ్మెల్సీకి నామినేట్ చేస్తూ ట్విస్ట్ ఇచ్చింది. ఇక బీజేపీ సరైన అభ్యర్థినే ఎన్నుకునే ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ఈ క్రమంలో ఇప్పటికే హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో అభ్యర్థుల పరిశీలన జరిగింది. తెలంగాణ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ నేతృత్వంలో జరిగిన జూమ్ మీటింగ్ లోనూ ఈ ఉప ఎన్నిక అంశం ప్రధానంగా ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. ఇక.. రేసులో ముగ్గురు అభ్యర్థులతో కూడిన జాబితాను సిద్ధం చేసినట్లు ప్రచారం జరుగుతోంది. దీనిని త్వరలోనే పీసీసీకి సమర్పించబోతున్నట్లు సంకేతాలు అందుతున్నాయి. అన్నీ కుదిరితే.. ఈ నెల 6వ తేదీన పీసీసీ స్క్రీనింగ్ కమిటీ భేటీ అయ్యి అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉంది. ఇక ఈ లిస్టులో లోకల్ యంగ్ లీడర్ నవీన్ యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తుండగా.. అనూహ్యంగా రెహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పేరు వచ్చి చేరినట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. అలాగే గత గ్రేటర్ ఎన్నికల్లో బీఆర్ఎస్కు గ్రాండ్ విక్టరీకి కారణమైన మైనంపల్లి హనుమంతరావు పేరు కూడా తెర మీదకు రావడం గమనార్హం. మరోవైపు..బీజేపీ పార్టీ కూడా ఆపరేషన్ జూబ్లీహిల్స్ ను ముమ్మరం. కమిటీ వేసింది. ఇందులో మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, మాజీ ఎంపీ రాములు, అడ్వకేట్ కోమల ఆంజనేయులుకు చోటు కల్పించారు. వీళ్లు గ్రౌండ్ లెవల్ ఫీడ్ బ్యాక్ ఆధారంగా అతిత్వరలో అభ్యర్థిని ఖరారు చేస్తారని సమాచారం. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన లంకా దీపక్‌రెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి, పీవీ మనవడు ఎన్వీ సుభాష్, సామాజిక కార్యకర్త మాధవీలత, డాక్టర్ పద్మ విప్పర్తి, కీర్తి రెడ్డి.. ఇలా పలు పేర్లు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తంగా ఆ రెండు పార్టీలు వారం, పదిరోజుల్లో అభ్యర్థిపై స్పష్టత ఇచ్చే అవకాశం కనిపిస్తోంది.

# అమ్మవారి దీక్ష బూనిన

### కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దసరా పండుగను పురస్కరించుకొని తొమ్మిది రోజులపాటు అత్యంత వైభవంగా జరిగే దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అమ్మవారి దీక్ష తీసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు హిందువు బంధువులు, రాష్ట్రీయ స్వయంసేవక్ ప్రతినిధులు, విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు, భారతీయ జనతా పార్టీ నాయకులు అనుబంధ సంస్థల నాయకులు కార్యకర్తలు బండి సంజయ్ తో కలిసి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు దసరా సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిసి పండగల శుభాకాంక్షలు తెలిపారు.

# నా రాజీనామా ప్రచారంలో వాస్తవం లేదు

### ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఎమ్మెల్యే పదవికి తాను రాజీనామా చేస్తున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని మాజీ మంత్రి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఖండించారు. రాజీనామా ప్రచారం వాస్తవం కాదని స్పష్టం చేశారు. "నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడం లేదు. నేనంటే గిట్టనివాళ్లు దుష్ప్రచారం చేస్తున్నారు. రాజీనామా అనే ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దు" అని విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణలో మరో రెండు రోజులు వర్షాలు

- పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ
- అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- వాతావరణ శాఖ హెచ్చరిక



తెలంగాణ బ్యూరోప్రతినిధి : క్యూములోనింబస్ మేఘాల ప్రభావంతో హైదరాబాద్తో పాటు తెలంగాణలోని అన్ని జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. ఈ రోజు తెలంగాణలోని అన్ని జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఈ రోజు తెలంగాణలోని అన్ని జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించారు. సోమవారం తెలంగాణలోని ఆదిలాబాద్, కొమరం భీం, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపారు.. తెలంగాణలోని 27 జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. ఈ రోజు, రేపు తెలంగాణలోని అన్ని జిల్లాల్లో అక్కడక్కడ ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.

**వికారాబాద్లో భారీ వర్షం..**

వికారాబాద్లో తెల్లవారు జామునుంచి భారీ వర్షం కురుస్తోంది. భారీ వానలతో కోటిపల్లి ప్రాజెక్టు అలుగు పారుతోంది. ఉధృతంగా గొట్టిముక్కల వాగు ప్రవహిస్తోంది. ఈ క్రమంలో గొట్టిముక్కల – నాగారం గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. రాకపోకలు బంద్ అవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వికారాబాద్లో కురుస్తున్న భారీ వర్షాలతో మరోసారి మూసీకి వరద ప్రవాహం పెరిగే అవకాశాలు ఉన్నాయి.

**ఊటీని తలపిస్తోన్న అనంతగిరి అందాలు..**

వికారాబాద్లో భారీ వర్షం కురుస్తోండటంతో తెలంగాణ ఊటీగా పేరొందిన అనంతగిరి సోయగాలు ఊటీ అందాలని తలపిస్తున్నాయి. సమీప ప్రాంతాల్లో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంది.

అనంతగిరి సోయగాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. పచ్చని అడవి, కారు మబ్బులు అడవికి తాకుతున్నాయి. మంచుతో కప్పబడి ఉన్న అడవి అందాలను చూసి సంబరపడుతున్నారు స్థానికులు. గ్రేటర్ హైదరాబాద్లోని పలు ప్రాంతాల్లో వాన కురుస్తోంది. జూబ్లీహిల్, బంజారాహిల్స్, ఫిలింనగర్, యూసఫ్గూడ, మణికొండ, పెన్షన్ ఆఫీస్, అబిడ్స్, ఖైరతాబాద్, పంజాగుట్ట, లక్డీకపూల్ తదితర ప్రాంతాల్లో భారీగా వర్షం పడుతోంది.

పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ స్థంభించింది. ట్రాఫిక్ స్థంభించిపోవడంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. వాన దంచికొడు తోండటంతో అధికారులు సహాయక చర్యలు చేపట్టారు.

# చిన్ననాటి స్నేహితురాలిని

### పరామర్శించిన కల్వకుంట్ల కవిత



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సిద్దిపేట జిల్లా చింతమడక లో తన చిన్ననాటి స్నేహితురాలు వెంకటలక్ష్మిని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదివారం నాడు పరామర్శించారు. వెంకటలక్ష్మి భర్త మల్లారెడ్డి మరణించడంతో ఆమెతో పాటు కుటుంబ సభ్యులను ఓదార్చి కవిత ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ..20 రోజుల వ్యవధిలోనే రెండోసారి చింతమడకకు రావాల్సిన సందర్భం వచ్చింది. నా చిన్ననాటి స్నేహితురాలు వెంకటలక్ష్మి భర్త మరణించడంతో ఈ కష్టసమయంలో ఆమెను ఓదార్చి ధైర్యం ఇవ్వాలని స్నేహితురాలిగా ఇక్కడికి వచ్చాను. 20 రోజుల క్రితం నేను బతుకమ్మ ఆడాటానికి వచ్చినప్పుడు గ్రామస్తులంతా కలిసి పెద్ద ఎత్తున బతుకమ్మలతో వచ్చి నాకు స్వాగతం పలికారు.. ఆ రోజు నా స్నేహితులు వెంకటలక్ష్మి, బాలమణి తో కలిసి చిన్నప్పుడు బతుకమ్మ ఆడుకున్న రోజులను గుర్తు చేసుకున్నాం.. 20 రోజుల క్రితం నాతో కలిసి ఆడిపాడిన వెంకటలక్ష్మికి ఈరోజు పెద్ద కష్టం వచ్చింది.. అనుకోకుండా ఆమె భర్త చనిపోయారు.. ఈ క్లిష్టసమయంలో వెంకటలక్ష్మి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని కోరుకుంటున్నాను. ఆడబిడ్డకు భర్తను కోల్పోవడానికి మించిన కష్టం ఇంకొకటి ఉండదు.. ఆమె ఈ కష్టం నుంచి బయట పడాలని, వారి కుటుంబానికి ధైర్యం ఇవ్వాలని భగవంతుడిని వేడుకుంటున్నానని కవిత అన్నారు.

# విద్యకు క్రీడలు, సృజనాత్మకతల జోడింపు

- అంతర్జాతీయ ప్రమాణాల ‘యంగ్ ఇండియా పోలీస్ స్కూల్
- 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం

తెలంగాణ బ్యూరోప్రతినిధి: విలువలతో కూడిన విద్యకు క్రీడలు, సృజనాత్మకత తోడైతే విద్యార్థి బంగారు భవితకు సోపానం అవుతుంది. ప్రాథమిక దశలోనే క్రమశిక్షణ అలవరిస్తే ఉత్తమ పౌరుడిగా మారేందుకు ఆస్కారం ఏర్పడుతుంది. ఈ అంశాల మేళవింపుతో రూపుదిద్దుకున్నదే ‘యంగ్ ఇండియా పోలీస్ స్కూల్– హైదరాబాద్’ (వైఐపీఎస్–హెచ్). విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగిఉన్న ప్రతిభను చిన్నతనంలోనే వెలికితీయడం... తద్వారా లక్ష్యాన్ని నిర్దేశించుకునేలా ప్రోత్సహించడం... గమ్యాన్ని చేరేందుకు అవసరమైన వాతావరణాన్ని కల్పించడం... ఇదే ఈ విద్యాసంస్థ ఉద్దేశం. ఆర్మీ స్కూల్, సైనిక్ స్కూల్, డిఫెన్స్ అకాడమీల్లా తీర్చిదిద్దాలనే సంకల్పంతో పోలీస్ స్కూల్ను ఏర్పాటు చేశారు. 2026–27 విద్యాసంవత్సరానికి సంబంధించి 1–6 తరగతుల్లో ప్రవేశాల ప్రక్రియను తాజాగా ప్రారంభించారు.తరగతి గదిలోనే కాకుండా క్రీడా మైదానంలోనూ చిన్నారుల్ని రాటుదేల్చడం ద్వారా మానసిక, శారీరక దృఢత్వం కలిగించాలనే సంకల్పంతో రాష్ట్రం ప్రభుత్వం ఈ పాఠశాలను ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా మంచిరేవుల గ్రామంలో సువిశాల ప్రాంగణంలో దీన్ని నెలకొల్పారు. తొలుత ఐదు తరగతులతో ప్రారంభమైన ఈ విద్యాసంస్థలో ఇప్పటికే ఒక బ్యాచ్ పూర్తయింది. రెండో బ్యాచ్ కోసం ప్రవేశాల ప్రక్రియను తాజాగా ప్రారంభించారు. ఈ విద్యాసంస్థలో 18 మంది నిపుణులైన ఉపాధ్యాయులున్నారు.పోలీస్ కుటుంబాలకు చెందిన పిల్లలకు 50% సీట్లను... ఇతరులకు మిగిలిన సీట్లను కేటాయించారు. పోలీస్శాఖకు సంబంధించి హెూంగార్డు మొదలుకొని ఐపీఎస్ అధికారుల పిల్లల వరకు అందరికీ అవకాశం కల్పిస్తున్నారు. ప్రస్తుతానికి విద్యార్థుల రాకపోకల కోసం హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల నుంచి బస్సు సదుపాయం కల్పించారు.

భవిష్యత్తులో వసతిగృహాలను అందుబాటులోకి తీసుకువచ్చే యోచనతో ఉన్నారు. పాఠశాల నిర్వహణ కోసం పోలీస్శాఖలోని ఉన్నతాధికారులు, విద్యా నిపుణులు తదితరులతో సలహా మండలిని నియమించారు. భవిష్యత్తులో 50 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న క్యాంపస్లో 5 వేల సీట్లతో పాటు 1,750 పడకలతో వసతిగృహం ఏర్పాటు చేసే యోచనలో ప్రభుత్వం ఉంది. విద్యాసంస్థ అభివృద్ధికి తొలుత రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్ ఇన్ ఎయిడ్ కింద రూ.5 కోట్లను మంజూరు చేసింది. సీఎస్ఆర్ కింద రూ.100 కోట్ల మేర నిధులు సమీకరించే యోచనలో ఉంది. పాఠశాలలో సీబీఎస్ఈ సిలబస్ బోధిస్తారు. అంతర్జాతీయ బోధన విధానాల్ని అనుసరిస్తున్నారు. తరగతి గదిలో డిజిటల్ అక్షరాస్యతను అనుసంధానించే ఆన్లైన్ లెర్నింగ్ ప్లాట్ఫాంలతో కూడిన డిజిటల్ ల్యాబ్లను అందుబాటులోకి తెచ్చారు. సాంకేతిక పరిజ్ఞానం కోసం మైక్రోసాఫ్ట్ వంటి ప్రఖ్యాత సంస్థల సహకారం తీసుకుంటున్నారు. క్రీడల నిర్వహణకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(సాయ్)తోపాటు ప్రముఖ స్పోర్ట్స్ అకాడమీలతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. పోలీస్ కుటుంబాల పిల్లలకు ఏటా రూ.50 వేలు.. ఇతరులకు రూ.1.6 లక్షల వార్షిక రుసుంగా నిర్ణయించారు.

తరగతి గదిలో విజ్ఞాన సముపార్జనకే పరిమితం కాకుండా విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలను పెంపొందించడంతోపాటు నాయకత్వ లక్షణాలను మెరుగుపరచడానికి ‘ఇగ్నైట్’ పేరిట పలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. దీని ద్వారా ‘నేను చేయగలను... నేను చేస్తాను... నేను ఉన్నాను...’ అనే బలమైన నమ్మకాన్ని వారిలో కలిగిస్తున్నారు. శారీరక దృఢత్వానికి రాక్ క్లైంబింగ్, జిప్ లైన్, మార్షల్ ఆర్ట్స్,




ఫుట్బాల్ టర్ఫ్, స్విమ్మింగ్కు ప్రాధాన్యమిస్తున్నారు. మ్యూజిక్, ఆర్ట్, డ్యాన్స్ కోసం ప్రత్యేకంగా స్టూడియోలను కేటాయించారు. కమ్యూనికేషన్ స్కిల్స్ను మెరుగుపరచడం ద్వారా నాయకత్వ లక్షణాల్ని పెంపొందించే చర్చలు, ఇష్టాగోష్ఠులు, విజువల్ ఎయిడ్స్ను ఉపయోగిస్తూ ప్రసంగించడం లాంటి కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపరిచేందుకు రివర్స్ ఇంజినీరింగ్ ఛాలెంజ్లను నిర్వహిస్తున్నారు. జీవన నైపుణ్యాలను పెంపొందించడంలో భాగంగా కుకింగ్, బేకింగ్ వంటివి నేర్పించడంతోపాటు ఇంటి ఖర్చులను సమర్థంగా నిర్వహించడం వంటి అంశాల్లో తర్ఫీదు ఇస్తున్నారు.

ప్రకృతితో మమేకం చేయించడంతోపాటు పర్యావరణ పరిరక్షణపై అవగాహనకు మొక్కల్ని నాటించడం, పెంపుడు జంతువుల సంరక్షణ వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యమిస్తున్నారు. మట్టితో కుండల్ని, బొమ్మల్ని తయారు చేయించడంతోపాటు రాక్ పెయింటింగ్ చేయిస్తున్నారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4

సోమవారం 6 అక్టోబర్ 2025

suryaeditpage@gmail.com

## మిత్రమా ! మళ్ళీ కలుసుకుంటున్నాం



గత జ్ఞాపకాల తొలి గీతమై
గుండెల్లో మెరుస్తున్న క్షణమై
తరగతి గదుల అల్లరి బాలలమై
గురువుల బోధనలతో జీవన మార్గమై
మిత్రమా! మళ్ళీ కలుసుకుంటున్నాం
ఆ తరగతి గదుల దృశ్యాలు
ఆ ఆట మైదానంలోని క్రీడా పోటీలు
ఆ గురువుల బోధనల్లోని సారాంశాలు
పీరియడ్ పీరియడ్ కు మ్రోగే గంట సవ్వడులు
గత జ్ఞాపకాలే హృదయం నిండా
పూల వర్షమై కురుస్తుంటే
ఆకాశమంత స్నేహ గీతాలై
విహరిస్తున్నాం
దారులు వేరైనా
మనసు ద్వారాలు తెరిచే ఉన్నాయి
కాలం కరిగిపోయినా
స్నేహం కరగలేదు
సంధ్యలోకి కరిగిపోయిన కాలాన్ని
మళ్ళీ ఉషోదయంలోకి ఆహ్వానిస్తున్నాం
గుండె పువ్వులై విరిసే నవ్వులతో
మళ్ళీ కలుసుకుంటున్నాం
మన మధ్యన ఎంత నిరీక్షణ
ఎంతటి మౌనం
ఇప్పుడు ఎడతెగని ఊసుల్లో నుంచి
నక్షత్ర వీధుల్లోకి స్నేహ గీతాలై
మళ్ళీ కలుసుకుంటున్నాం
జీవిత చీకటిని పారద్రోలే
కాంతి కిరణమై
మూసుకున్న మబ్బులను తెరిచే
పౌర్ణమి వెన్నెలలై
స్నేహ మాధుర్య హస్తాలతో
మళ్ళీ కలుసుకుంటున్నాం
మిత్రమా! మనం మళ్ళీ కలుసుకుంటున్నాం

**(సూర్య విద్యాలయ SSC సమ్మేళనం సందర్భంగా)**

**మహ్మద్ నసీరుద్దీన్, 9440237804**

## తలరాత



తలమీది రాతనో
చేతిలోని గీతనో
నీ జీవితాన్ని నడిపేది!
తలచే ఆలోచనలు
నీవు చేసే పనులు
చేర్చుతాయి నీ గమ్యాన్ని!
అదృష్టాన్ని నమ్ముకుని
కష్టం చేయనివాడు
అవధిలో పడతాడు!
కష్టం చేసే
ఫలితాన్ని ఆశించినవాడు
అందలమెక్కుతాడు!
లాటరీ తగలాలంటే
టికెట్టయినా కొనాలి కదా
అదే నీ యత్నం ప్రయత్నం!
స్వర్ణ కిరీటధారణకు
కావాల్సింది మొదటగా
బంగారం కాదు తలకాయ ఉండడం!
గెలుపో ఓటమో
ఫలితం తేలాలంటే
ముందు పోరాటం చేయాలి!
తలరాత.....
కాదది నీవు దాటలేని గీత!
సంకల్పంతో
అది నీ చేతి రాత!!

**జగ్గయ్య.జి, 9849525802**

## నది ప్రాశస్త్యం..!



పంచ భూతాలలో ఒక
రూపమై
యుగయుగాలలో ప్రాశస్త్యమై
ధరణికి దేహభాగమై
జలధారలుగా ప్రవహించేనది
%ప్రకృతి ప్రసాదించిన సహజ
ఒనరు!
నవనాగరికతల చరిత్రలకు
కుదురు!
పర్వత శ్రేణుల్లో ఉద్భవించి
అనవరతం సజీవంగా
పయనిస్తూ
కొండలనీ, కోనలనీ
దాటుకుంటూ
ప్రకృతి పరవశాలతో
పులకరిస్తూ
పరుగుల వయ్యారి
సయ్యాటలతో
ఇసుకను, రాళ్ళు రప్పల్ని
తడుముతూ
పలు మలుపులు తిరుగుతూ
కడకు కడలి గమ్యంచేరేనది
%సృష్టికి మూలం
జీవకోటికి ప్రాణాధారం
కర్షకులకు ప్రియ నేస్తం
జలచరాలకు స్వేచ్ఛాఆవాసం
బహుళార్థసాధక ప్రాజెక్టులకు
కేంద్రం
జల విద్యుదుత్పత్తికి ఆధారం
మానవ జీవన సంస్కృతికి
నిలయం!
నది..
మట్టిని స్పర్శించి
విత్తులు మొలిపిస్తుంది!
తాగునీరై
జనాల్నిమురిపిస్తుంది!
సాగునీరై పొలాల్ని
సస్యశ్యామలం చేస్తుంది!
జీవనాధార నెలవై
బెస్తలకుభుక్తినిస్తుంది!
పుష్కర కాలంలో
పుణ్యస్నానాలకు,
పిండతర్పణాలకు
పావన తీర్థమవుతుంది!
ఒకదానికొకటి అనుసంధిస్తే
కావలిసిన చోట ప్రవహిస్తుంది!
నది...
ఓ నిత్య చైతన్య ఝరి!
నిరంతర చలన నిరరి!!

**పి.వి.ప్రసాద్, 9440176824**

## రం గరం చాయ్ పుస్తక ఆవిష్కరణ

పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా తిరుపతి చాప్టర్ ఆధ్వర్యంలో 01/10/2025 న ఆర్సీ కృష్ణస్వామి రాజు 'గరం గరం చాయ్' పుస్తక ఆవిష్కరణ జరిగింది. తిరుపతి వేమన విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో త్రిపుర దమ్మ దీప అంతర్జాతీయ బౌద్ధ విశ్వ విద్యాలయం ఉప కులపతి ఎం.పి. నరసింహ రాజు, కుప్పం ద్రావిడ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్, జి.శైలమ్మ, కవి ఎన్.ధర్మయ్య, నిర్వాహకులు డాక్టర్ జి.ఎస్.ప్రసాద్, డి.చంద్ర మోహన్ పాల్గొన్నారు.



# శ్రీకృష్ణుడి లీలా మాయను అర్థం చేసుకున్న బ్రహ్మ

## శ్రీ మహాభాగవత కథ-55





**వనం జ్వాలా నరసింహారావు**
**80081 37012**

**కంll చదివెడిది భాగవతమిది,**
**చదివించును కృష్ణు, దమృతఝరి పోతనయున్**
**చదివినను ముక్తి కలుగును,**
**చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై**

దూడలన్నీ పరుగెత్తిపోయి ఎక్కడో మేస్తున్నాయని గ్రహించిన శ్రీకృష్ణుడు, గోపకులతో చెప్పి, వాటిని వెతికి తీసుకు రావడానికి అడవికి బయల్దేరి పోయాడు. దూడలను వెతుకుతూ అడవిలో చాలా దూరం నడిచాడు. లేగదూడల జాడలను అనుసరించి పోయాడు. అలా వెతుకుతున్న బాలుడి సామర్థ్యం పరీక్షించాలనుకున్నాడు బ్రహ్మదేవుడు. తన మాయతో దూడలను, గోపబాలురను రహస్యంగా దాచిపెట్టాడు. బ్రహ్మదేవుడి మోసం కనిపెట్టాడు కృష్ణుడు. తనలో తానే చిరునవ్వు నవ్వుకున్నాడు. గోపబాలుర రూపంలోనూ, లేగదూడల రూపంలోనూ, అన్నీ తానే అయి శ్రీకృష్ణుడు బృందావనానికి బయల్దేరి వెళ్లాడు. అలా గోకులానికి తిరిగి వచ్చాడు. అందరి ఇండ్లలో వివిధ రూపాలలో ప్రవేశించాడు. అంతా ఎప్పటిలాగా ఆనందించారు. ఇలా ఒక సంవత్సరం గడిచింది.

ఒకనాడు ఆవులను, వాటిని మేపుతున్న గోపకులను గమనించిన బలరాముడికి ఏదో వింతగా కనపడ్డది. అంతా మహాద్భుతంగా అనిపించింది. ఇది విష్ణుమాయ అని అర్థం చేసుకున్నాడు. ఏడాది పాటు జరుగుతున్నది తెలియకపోయినా, అంతకాలం ఆ లీలకు కారణం తెలియకున్నా, అప్పుడు మోహం నుండి విడివడి తన దివ్యదృష్టి ద్వారా గోపబాలకులుగ, దూడలుగ వున్నది శ్రీకృష్ణుడే అని గ్రహించాడు. దీనికి కారణం ఏమిటని కృష్ణుడిని 'మహాత్మా' అని సంభోదిస్తూ ప్రశ్నించాడు. కృష్ణుడు అన్నను గౌరవించి వాస్తవాన్ని తెలియచేశాడు. బలరాముడు జరిగినదానికి సంతోషించాడు.

అప్పుడు బ్రహ్మ వచ్చి దూడలను, బాలురను చూశాడు. తాను మాయచేసినవారెలా అక్కడ వున్నారో ఆయనకు అర్థం కాలేదు. సృష్టికర్త అయిన తన ప్రమేయం లేకుండా దూడలు, బాలురు ఎలా పుట్టారని ఆశ్చర్యపోయాడు. బ్రహ్మ ఆ రహస్యాన్ని భేదించలేకపోయాడు. ఇంతవరకూ తనకు తెలియకుండా మరో సృష్టి జరగలేదు కదా, మరి ఇలా రెండవ సృష్టి ఎలా జరిగిందని ఆలోచనలో పడ్డాడు. ఆయన చూస్తున్న బాలురంతా కోటి సూర్యుల తేజస్సులాంటి తేజస్సుతో మహా వైభవంగా కనిపించారు. పరమాత్మ స్వరూపాన్ని కలిగి వున్నారు. శ్రీమహావిష్ణువు వంటి ఆకృతి కలిగి మనోహరంగా వెలిగిపోతున్నారు. చివరకు బ్రహ్మదేవుడి సకలేంద్రియాలకు ఆ బాలుర తేజస్సు సహించరానిదై పోయింది. ఆయన సంతాపాన్ని పొందుతూ చేష్టలుడిగి అలా వుండిపోయాడు. ఆ పరిస్థితిలో ఆయన్ను శ్రీకృష్ణుడు చూశాడు.

ఇంతలో బ్రహ్మకు ఒక్కసారిగా చలనం వచ్చినట్లుగా అయిపోయి, చుట్టుపక్కల చూశాడు. బృందావనాన్ని తేరిపార చూశాడు. అందులో కృష్ణపరమాత్మను చూశాడు. ఆయన సర్వజ్ఞుడై వుండికూడా ఏమీ తెలియనివాడిలాగా తోటి బాలురను పిలుస్తున్నాడు. గొల్లపిల్లవాడిలాగా వున్న గోపాల కృష్ణుడిని చూశాడు బ్రహ్మ. భూమ్మీద సాగిలపడి ఆయనకు మొక్కాడు. కన్నుల నుండి కారిన ఆనంద బాష్పాలతో స్వామి పాదాలను కడిగాడు. అతడిపట్ల తాను చూపిన మహిమాతిశయాన్ని తలచుకుని సిగ్గుపడ్డాడు. ఆ తరువాత శ్రీకృష్ణుడిని స్తుతించాడు అనేక విధాలుగా. తనను కరుణతో రక్షించమని వేడుకున్నాడు. తన పుట్టుకతో పాటు తన ఓటమి కూడా పుట్టిందన్నాడు. భగవంతుడి లీలలు అనంతమనీ, వాటిని తెలుసుకోవడం ఎవరికీ శక్యం కాదనీ, ఆయన స్వరూప-స్వభావాలు బ్రహ్మజ్ఞానులు మాత్రమే తెలుసుకోగలరనీ, ఆయన తత్త్వం తెలుసుకోవడం తేలికైన విషయం కాదనీ అన్నాడు. తన అపరాధాన్ని మన్నించమని వేడుకున్నాడు. ఇలా చెప్పి, మూడు సార్లు శ్రీకృష్ణుడికి ప్రదక్షిణ నమస్కారం చేసి, పాదాలమీద పడి సెలవు తీసుకుని బ్రహ్మ వెళ్లిపోయాడు.

బ్రహ్మ వెళ్లిన తరువాత మాయమై తిరిగి తనవద్దకు వచ్చిన దూడలను, గొల్లపిల్లలను ఇసుక తిన్నెల వద్దకు చేర్చాడు. బ్రహ్మ మోసం చేసి తమను దాచిపెట్టిన సంవత్సర కాలాన్ని బాలకృష్ణుడి మాయ వల్ల వారంతా రెప్పపాటు కాలంగా భావించారు. గోపబాలకులతో కలిసి చల్ది తిని వనం నుండి బయల్దేరారు. గోకులానికి చేరుకున్నారు.

బలరామకృష్ణుల వయస్సు అయిదు సంవత్సరాలు దాటింది. ఎప్పటిలాగే పశువుల కాపరులతో చేరుకొని బృందావనంలో పశువులను మేపడం ఆరంభించారు. ఒకనాడు కృష్ణుడు పొద్దున్నే నిద్దుర లేచాడు. బలరాముడు, గోపబాలకులతో సహా పిల్లనగ్రోవి వూదుకుంటూ ఆవుల గుంపును తోలుకుంటూ బయల్దేరాడు. వనంలో ఆటలాడుదామనుకున్న కృష్ణుడు బలరాముడితో ఆ మాటే చెప్పాడు. అంతా కలిసి ఆటపాటల్లో మునిగి తేలారు. బాలకృష్ణుడు పశువులను మేపుతూ, ఒక చోట తుమ్మెదల ఝుంకారంతో గొంతు కలిపి వాటిలాగే ఝుంకారం చేసేవాడు. హంసలతో కలిసి వాటిలాగే క్రేంకారాలు చేసేవాడు. నెమళ్లతో కలిసి తానూ నృత్యం చేసేవాడు. ఏనుగులను చూసి వాటి వెనుకనే హొయలుగా నడిచేవాడు. క్రౌంచ పక్షులు, చక్రవాక పక్షులు, ధ్వని చేస్తుంటే తాను కూడా వాటిలాగే ధ్వని చేసేవాడు. సింహాలు, పెద్దపులులను చూసి పరుగెత్తే జింకలతో పాటే తానూ పరుగెత్తేవాడు. దూరంగా మేసే ఆవులను చక్కటి సుస్వరంతో పేరుపేరునా పిలిచేవాడు. అలసిపోయిన అన్న బలరాముడు విశ్రాంతి తీసుకుంటుంటే ఆయన చేతులు, కాళ్లు ఒత్తి సపర్యలు చేసేవాడు. తాను శ్రీమహావిష్ణువునే విషయాన్ని మరచి, శ్రీకృష్ణ పరమాత్మ గొల్లవారితో సమానంగా ప్రవర్తించేవాడు.

ఒకనాడు గాడిద రూపంలో వున్న ధేనుకుడు అనే రాక్షసుడి ఉనికిని, అతడు తోపులోని తాటి చెట్ల కింద వుండి ఎవరినీ పండ్లు తిననీయక పోవడాన్ని శ్రీదాముడు అనే బాలకుడు, ఇతర గోపాలకులు శ్రీకృష్ణుడికి చెప్పారు. వెంటనే బలరామకృష్ణులిద్దరూ చిరునవ్వుతో తాటి తోపుకు వెళ్లారు. వీళ్ల చప్పుడు విని ధేనుకాసురుడు అక్కడికి వచ్చి బలరాముడి వక్షస్థలాన్ని బలంగా తన్నాడు. అప్పుడు బలరాముడు వాడి కాళ్లను పట్టుకుని గిర-గిరా తిప్పుతూ వాడిని పడేసి చంపేశాడు. వాడి బంధువులు అంతా గాడిద రూపాలలో వచ్చి వీరిమీద పడ్డారు. అందరినీ చంపేశారు బలరామకృష్ణులు. ఆ తరువాత తాటి పండ్లను తనివితీరా బక్షించారు. గోపకులంతా రామకృష్ణులను కీర్తించారు.

ఇదంతా జరిగిన తరువాత ఎప్పటిలాగే శ్రీకృష్ణుడు అందరితో కలిసి వ్రేపల్లెలో ప్రవేశించాడు. రోహిణీయశోదలు పుత్రులను తనివితీరా దీవించారు.

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం, రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)**

## ధమ్మచక్ర ప్రవర్తన దినోత్సవం



అక్టోబర్ 2, 2025న నాగ్పూర్లో జరిగిన 69వ ధమ్మచక్ర ప్రవర్తన దినోత్సవం భారతదేశ బౌద్ధ సముదాయానికి మాత్రమే కాకుండా, సామాజిక న్యాయ పోరాటానికి ఒక మైలురాయిగా నిలిచింది. దీక్షాభూమి వద్ద జరిగిన ఈ సమ్మేళనం, డా.బి.ఆర్. అంబేద్కర్ ఆయన అనుచరులు 1956లో బౌద్ధ మతానికి మారిన చారిత్రక ఘటనను గుర్తుచేస్తూ, లక్షలాది మంది బౌద్ధ భక్తులను ఆకర్షించింది. ఈ దినోత్సవం హిందూ కులవ్యవస్థకు వ్యతిరేకంగా అంబేద్కర్ చేసిన త్యాగాన్ని స్మరించుకుంటుంది. అంబేద్కర్, భారత రాజ్యాంగ రచయితగా ప్రసిద్ధి చెందిన దళిత నాయకుడు, బ్రాహ్మణీయ నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ దోపిడీ వ్యవస్థ నుండి విముక్తి కోసం బౌద్ధ ధర్మాన్ని లక్షలాదిమంది ఎంచుకున్నారు. 1956 అక్టోబర్ 14న ముంబైలో 3,80,000 మంది అనుచరులతో జరిగిన మాస్ కన్వర్షన్, భారతీయ సమాజంలో విప్లవాత్మక మార్పును తీసుకొచ్చింది. నాగ్పూర్లో దీక్షాభూమి, ఈ ఘటనకు చిహ్నంగా మారింది. ఈ సమ్మేళనం ద్వారా బౌద్ధ సిద్ధాంతాలు – "సమతా, కరుణ, అహింస"– ప్రస్తుత ఆధునిక సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లకు పరిష్కారాలుగా ప్రదర్శించబడ్డాయి. 2025లో ఈ ఈవెంట్, మహారాష్ట్రలో రాజకీయ, సామాజిక ఉద్యమాలకు కొత్త ఊపిరిలు పోసింది. చారిత్రకంగా, ధమ్మచక్ర ప్రవర్తన దినోత్సవం బుద్ధుడు ధర్మ చక్రాన్ని ప్రవర్తించిన సారనాథ్ ఘటనకు దీనిని లింక్ చేస్తుంది. అయితే, భారతీయ సందర్భంలో ఇది అంబేద్కర్ ఉద్యమానికి సంబంధించినది. 1956లో అంబేద్కర్ బౌద్ధ మతాన్ని స్వీకరించడం ద్వారా, దళితులు, ఓబీసీలు, కుల బంధాల నుండి విముక్తి పొందారు. ఈ మార్పు, భారత సెక్యులర్ రాజ్యాంగానికి బలాన్ని చేకూర్చింది. నాగ్పూర్, అంబేద్కర్ జన్మస్థలం మహారాష్ట్రలో ఉండటం వల్ల, ఈ స్థలం బౌద్ధ తీర్థక్షేత్రంగా మారింది. 2025 సమ్మేళనం, గత ఏడాది కంటే ఎక్కువ భక్తులను ఆకర్షించింది. అంచనాల ప్రకారం, 10 లక్షల మందికి పైగా భక్తులు హాజరయ్యారని అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ ఈవెంట్, డ్రాగన్ ప్యాలెస్ టెంపుల్ నుండి దీక్షాభూమి వరకు "పంచశీల్ పీస్" మార్చ్తో ప్రారంభమైంది. అక్టోబర్ 1న ఉదయం 10:30 గంటలకు జరిగిన ఈ మార్చ్, అహింస, సత్యం వంటి బౌద్ధ సూత్రాలను ప్రచారం చేసింది. దీక్షా భూమి లో బౌద్ధ భిక్షువులు, ఆచార్యులు ధర్మోపదేశాలు ఇచ్చారు. సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, బౌద్ధ సంగీతం సమ్మేళనాన్ని ఆనందపు రంగుల హంగులతో నింపాయి. మాజీ మంత్రి సలేఖా కుంభారే, ఆర్థిక శాస్త్రవేత్త డా. సుఖదేవ్ థోరట్వంటి వారు ఈ సమ్మేళన ఉత్సవంలో పాల్గొన్నారు. 2025 సంవత్సరంలో ఈ సమ్మేళనం రాజకీయ రంగంలో కూడా ప్రభావం చూపనుంది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, డ్రాగన్ ప్యాలెస్ టెంపుల్ను సందర్శించి, బుద్ధుడు, అంబేద్కర్లకు నమస్కారాలు అర్పించారు. ఇది బీజేపీ ప్రభుత్వం బౌద్ధ సముదాయంతో సంబంధాలను బలోపేతం చేసే ప్రయత్నంగా కనిపిస్తుందని కొందరు మీడియాలో వ్యాఖ్యా నిస్తున్నారు. కానీ దాన్ని పట్టించుకోవాల్సిన అవసరం లేదు. మహారాష్ట్రలో దళిత ఓటు బ్యాంక్ ముఖ్యమైనది. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ-ఎన్సిపి అలయన్స్ దళిత ఓటులపై ఆధారపడి ఉంది. ఈ సందర్భన, అంబేద్కర్ ఉద్యమాన్ని రాజకీయీకరించడానికి ఒక వ్యూహంగా ఐతే అయి ఉండవచ్చు. అయితే, బౌద్ధ సముదాయం దీన్ని సానుకూలంగా చూశారా? %శ% ప్లాట్ఫాంలో (ఫార్మర్లీ ట్విట్టర్) పోస్టులు చూస్తే, చాలా మంది "జై భీం" స్లోగన్తో శుభాకాంక్షలు తెలిపారు, కానీ కొందరు రాజకీయ ఉపయోగాన్ని విమర్శించారు. ఉదాహరణకు, నాగ్పూర్ మెట్రో రైల్ రికార్డు ప్యాసింజరేజ్ (1,50,599 మంది)ను పోస్ట్ చేసింది, ఇది ఈవెంట్ యొక్క ప్రభావాన్ని చూపిస్తుంది. ఈ రికార్డు, పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ను ప్రోత్సహించడం ద్వారా బౌద్ధ సూత్రాలైన సస్టైనబుల్ డెవలప్మెంట్కు లింక్ చేయవచ్చు. సామాజికంగా, ఈ సమ్మేళనం దళిత ఎంపవర్మెంట్కు చిహ్నంగా నిలిచింది. భారతదేశంలో బౌద్ధులు (సుమారు 0.7 శాతం పాపులేషన్) వీరిలో అధికులు దళితుల నుండి వచ్చినవారే. అంబేద్కర్ ఉద్యమం, కుల వివక్షకు వ్యతిరేకంగా బౌద్ధ ధర్మాన్ని ఆయుధంగా మార్చింది. 2025లో, మణిపూర్ వైలెన్స్, ఉత్తరప్రదేశ్లో దళిత అట్రాసిటీలు వంటి సంఘటనల మధ్య, ఈ దినోత్సవం సమతా సందేశాన్ని ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తి చేసింది. ఏక్లవ్యా ఇండియా ఫౌండేషన్ వంటి సంస్థలు స్టాల్స్ ఏర్పాటు చేసి, విద్య, సామాజిక న్యాయంపై చర్చలు నిర్వహించాయి. ఇది యువతకు బౌద్ధ ఫిలాసఫీని ఆధునిక సమస్యలతో లింక్ చేస్తుంది. అయితే, ఇంకా అనేక సవాళ్లు ఉన్నాయి. కరోనా తర్వాత ఈవెంట్ల సంఖ్య పెరిగినా, మైనారిటీ రైట్స్పై దాడులు (సీఏఏ-ఎన్.ఆర్.సీ.వంటివి) కూడా బాగా పెరిగాయి. శాంతి కాముకులైన బౌద్ధ సముదాయాన్ని బీజేపీ శ్రేణుల దౌర్జన్యాలు భయపెట్టుతున్నాయి. ఈ సమ్మేళనం, ఇటువంటి భయాలకు వ్యతిరేకంగా ఐక్యతను ప్రదర్శించింది. బౌద్ధ దళితుల్లో ఈ దాడులను ఎదుర్కోవడానికి ఒక నూతన ధైర్యాన్ని, ఉత్సాహాన్ని ఇచ్చింది. భద్రతా ఏర్పాట్లు ఈ సమ్మేళనంలో మరో ముఖ్య అంశం. లక్షలాది మంది హాజరయ్యేందుకు, పోలీసులు ఏఐ, డ్రోన్ సర్వెయిలెన్స్,(ఎస్.ఐ.ఎం.బీ.ఏ.)-లింక్డ్ సీసీటీవీలు ఏర్పాటు చేశారు.(ఎన్.డీ.ఆర్.ఎఫ్ టీమ్) దీక్షాభూమిలో డిస్ప్లేయ్ అయింది. రోడ్ డైవర్షన్లు, రెలీఫ్ సెంటర్లు సిద్ధం చేశారు. ఇది మాత్రమే కాకుండా, దసరా ఫెస్టివల్తో కలిసి జరిగినందున, ట్రాఫిక్ మేనేజ్మెంట్ సవాలుగా మారింది. నాగ్పూర్ మెట్రో రికార్డు రైడర్షిప్, ఈ ఏర్పాట్ల సామర్థ్యాన్ని చూపిస్తుంది. ఈ భద్రతా వ్యవస్థ, భారతదేశంలో మెగా ఈవెంట్స్కు మోడల్గా మారవచ్చు. మొత్తంగా, 2025 ధమ్మచక్ర ప్రవర్తన దినోత్సవం, బౌద్ధ సమ్మేళనం మాత్రమే కాకుండా, సామాజిక మార్పు దిశగా ఉద్యమానికి పునరుద్ధరణగా నిలిచిం ది. అంబేద్కర్ దృష్టి సమాజం లేకుండా వ్యక్తి లేదు . ఈ రోజుల్లో మరింత ప్రస్తుతం. రాజకీయంగా దీన్ని వాడుకోవాలని కొన్ని రకాల శక్తులు చూసినా, అక్కడ చేరిన దళిత బౌద్ధ సముదాయం దాని మూల సందేశాన్ని కాపాడుకుంది. భవిష్యత్తులో, ఈ సమ్మేళనాలు దళిత యువతకు ఇన్స్పిరేషన్గా మారనున్నాయి. బౌద్ధ ధర్మం, ప్రస్తుత బ్రాహ్మణీయ కుల వ్యవస్థలో సంకుచిత ధోరణులను ధ్వంసం చేసి, సమతా సమాజాన్ని నిర్మించడానికి మార్గదర్శకంగా మారే అవకాశం ఉంది. ఈ దినోత్సవం, భారతదేశ ప్లూరలిజానికి ఒక ఆశాకిరణంగా కనపడుతుంది.

**డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్. 9849328496.**

## బాహ్య సంపదలో



కూడబెట్టుకున్న ఆస్తులు
కట్టుకున్న అంతస్తులు
కొనితెచ్చుకున్న అందం
అహంకారం అనే అలంకారం
గడించిన కీర్తి, ప్రతిష్ఠలు
అంతరంగిక సంపదలో
కల్మషం లేని చిరునవ్వు
స్పందించె హృదయం
కరుణ కలిగిన హృదయం
సమ భావం, సహాయ భావం
మానసిక శాంతి, స్థిరత్వం
సమగ్రత, సచ్ఛీలత
నిగర్వం, నిగ్రహం
బాహ్య సంపద కలిగిన మహాన-
ుభావులు ఎందరో
మరి అంతరంగిక సంపద
స్వరూపులు?

**చల్లా.రమేష్ కుమార్**
**8431697653**

## పుస్తకాల తోటలో (59)

**డా: అమ్మిన @ 77298 83223**




ఉపాధ్యాయునికి బోధనలో ఒక అంశం అయిన ఉన్ముఖీ కరణలో భాగం కథ చెప్పడం, పిల్లలను తాము చెప్పబోయే పాఠంలోకి ఆకర్షించే ఈ పని ద్వారానే అధ్యాపకులంతా అర్థవంతమైన బోధనలతో విద్యార్థుల మనసులో నిలిచిపోతున్నారు. అందులో భాగంగానే కథా ప్రక్రియను ఎంచుకొని తాను రాయడమే కాక, తన విద్యార్థులతో కథలు వ్రాయించి "కథల తోట" పేరుతో జల్లేపల్లి కథలు వెలువరించారు కొమ్మవరపు కృష్ణయ్య,

ఖమ్మం జిల్లా బాల కథాసింధువు అయిన ఆయన సంపాదకత్వంలో వెలువడిన ఈ సంకలనములో మొత్తం 14 కథలు వ్రాసిన ఈ పిల్లలంతా ఏడు, తొమ్మిది, పది, తరగతులు చదివే పాఠశాల స్థాయి వారు కావడం గమనార్హం, ఇక కథల విషయానికి వస్తే కథలన్నీ సమకాలిన అంశాలే వస్తువులుగా చేసుకుని చెప్పబడ్డవి, అత్యాశతో కల్తీ సరుకుల వ్యాపారం చేసి చివరికి తన కన్న కొడుకుని కోల్పోయిన కాంతారావు వ్యధ తెలిపిన "అగాధం" కథ నిజాయితీ యొక్క విలువ చాటి పిల్లలకు స్ఫూర్తిని అందిస్తుంది, తల్లిదండ్రుల కష్టం తెలుసుకొని కోరికలు కోరాలి తప్ప మనం అనుకున్న ప్రతిదాన్ని అమ్మానాన్నలు నెరవేర్చి తీరాలి అనే మంకు పట్టు పిల్లలకు అస్సలు పనికిరాదు అని మంచి హితబోధ చేసిన కథ "జ్ఞానోదయం", మొదలు స్నేహంలోని రెండు కోణాలు చూపిస్తూ అన్ని స్నేహాలు మంచివి కాదు అలాగే చెడ్డవి కాదు అనే సత్యాన్ని చాటిన చక్కని కథ "చెలిమి" వరకు సాగిన ఈ జల్లేపల్లి పిల్లల కథల బండిలోని ప్రతి కథ సందేశం నిండిన విజ్ఞాన ఫలమే!! అనడంలో అతిశయం ఏమీ లేదు. ఈ చిన్నారులు వ్రాసిన కథల్లో నిడివి పెద్దగా ఉన్న చివర్లో చక్కని కోసమెరుపు ముగింపులు ఉండి పెద్ద కథ చదివామనే అలసటే తెలియదు.

రాహుల్ అనే నీతి నిజాయితీ గల సింగరేణి కంపెనీలోని జూనియర్ ఉద్యోగి తనలోని ఆత్మస్థైర్యం తో తనను అవమానపరిచిన తోటి ఉద్యోగులను సైతం గని ప్రమాదం నుంచి ఎలా బయటకు తీసుకువచ్చి వారి ప్రాణాలు రక్షించాడో తెలియాలి అంటే "పరివర్తన" కథ విధిగా చదవాలి. "మనసుపెట్టి ఆలోచిస్తే మనుషుల మధ్య పరిష్కరించలేని సమస్యలేమి ఉండవు"అనే చక్కని నీతిని సందేశాన్ని చాటిన మంచి కథ "పరిష్కారం", ఇద్దరు అన్నదమ్ముల గొడవకు కారణం అయిన మామిడి చెట్టును రమేష్ అనే విద్యార్థి ఎలా సమంగా పంచి సమస్యను తొలగించాడో చెబుతూ సమస్య పరిష్కారానికి వయసుతో అవసరం లేదని ఆలోచన ముఖ్యమని నిరూపించాడు ఈ కథా రచయిత, యుక్తిదాయక శ్రేణిలో చేరే ఈ కథతో పాటు స్వంత ఆస్తి అనుభవించడంలోని ఆనందం విలువ చాటిన "నిజాయితీ" కథ పిల్లలకు ఆలోచనలు అందిస్తాయి,

జీవ కారుణ్య గుణం పిల్లలకు అత్యవసరం అని దానిని ప్రతి అమ్మానాన్న తమ బిడ్డలకు అందించాలనే మంచి సందేశం చెప్పిన కథ "ప్రాణం ఖరీదు" తో పాటు... నాన్న ప్రేమను అర్థం చేసుకోక అపార్థం చేసుకున్న ఒక బాలిక సాహస జీవన చిత్రం చెబుతూ తండ్రికి బిడ్డ పట్ల గల ప్రేమ త్యాగం ఆవిష్కరిస్తూనే దీక్షతో చదివి కలెక్టర్ అయిన 'లిఖిత' కరుణ రసాత్మక గాధ తెలిపిన కథ "తొలగిన తెర", స్త్రీ విద్యఆవశ్యకత చెబుతూ...... జ్యోతి అనే అమ్మాయి చిన్న చదువుతో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నదో వివరిస్తూ చివరకు తనకు గల జ్ఞానంతో తన కష్టాలను ఎలా ఎదిరించి నిలిచిందో కళ్ళకు కట్టిన కథ "జ్యోతి సంకల్పం",

ఇలా ఈ బాలల కథా సంకలనంలోని కథలన్నీ నేటితరం బాల బాలికల ఆలోచన రీతులను ఆవిష్కరించాయి, ప్రతి కథలో కేవలం నీతి సందేశాలే కాదు నేటి బాలల ఆవేదనలు అర్థమవుతాయి, ఈ కథా సంకలనం సంపాదకులు కృషి ప్రశంసనీయం... అందరికీ ఆదర్శనీయం.

**కథల తోట (జల్లేపల్లి పిల్లల కథలు), పేజీలు:80,వెల:100/-రూ, ప్రతులకు: కొమ్మవరపు కృష్ణయ్య, సెల్:94406 71251.**

## ప్రయాణాలకు విమానాశ్రయాలు మరింత అనుకూలత




విమానాశ్రయాలు ప్రయాణానికి సంక్లిష్టమైన పర్యావరణ వ్యవస్థలు, ఇక్కడ భద్రత, సామర్థ్యం, సాంకేతికత మరియు మానవ నైపుణ్యం ప్రపంచాన్ని అనుసంధానిం చడానికి కలుస్తాయి. ఎయిర్పోర్ట్ టాలెంట్ మేనేజ్మెంట్: యాన్ ఇన్సైట్ అనేది ఆధునిక విమానాశ్రయ నిర్వహణ యొక్క లోతైన అన్వేషణ, ఇది పెరుగుతున్న ప్రపంచీకరణ మరియు సాంకేతికత-ఆధారిత ప్రపంచంలో విమానాశ్రయాలు ఎలా పనిచేస్తాయి మరియు అభివృద్ధి చెందుతాయి అనే దాని గురించి పాఠకులకు వివరణాత్మక, నిర్మాణా త్మక మరియు ఆచరణాత్మక అవగాహనను అందిస్తుంది. ఈ పుస్తకం విమానయాన నిపుణులు, విమానాశ్రయ నిర్వహణ విద్యార్థులు, విధాన రూపకర్తలు మరియు ఆధునిక సమాజంలోని అత్యంత కీలకమైన మౌలిక సదుపాయాలలో ఒకదాని యొక్క అంతర్గత పనితీరు ద్వారా ఆకర్షితులైన ఎవరికైనా ఒక ఖచ్చితమైన మార్గదర్శి. జాగ్రత్త గా రూపొందించిన అధ్యాయాలతో, ఇది విమానాశ్రయాల యొక్క సంస్థాగత, కార్యా చరణ, వాణిజ్య మరియు వ్యూహాత్మక కోణాలను విప్పుతుంది - పాఠకుడిని పాలన, సాంకేతికత మరియు ప్రయాణీకుల అనుభవాల ఖండన వద్ద ఉంచుతుంది.

: విమానాశ్రయాలకు పరిచయం,వాటి భాగాలు, వర్గీకరణలు మరియు ప్రపంచ కనెక్టివిటీ, వాణిజ్యం మరియు పర్యాటక రంగంలో అవి పోషించే కీలక పాత్ర. చైర్పర్సన్లు, మేనేజింగ్ డైరెక్టర్లు, సిఈఓలు మరియు డైరెక్టర్ల బోర్డుల పాత్రలు మరియు బాధ్యతలు, జవాబుదారీతనం, పనితీరు మరియు సంఘర్షణ పరిష్కారం , కార్యకలాపాలు, ఇంజనీరింగ్, కార్గో, ఏఆర్ టిఎఫ్ మరియు ప్రయాణీకుల అనుభవం నుండి ఆర్థికం, %ఎ=% మరియు స్థిరత్వం వరకు ప్రతి ప్రధాన విభాగం యొక్క వివరణాత్మక అవలోకనాలు కీలక పనితీరు సూచికలు (%ఖూ×%లు), ఉద్యోగ వివరణలు మరియు సంస్థాగత చార్టతో పూర్తి చేయబడ్డాయి.

**ఆపరేషనల్ ఎక్సలెన్స్:** ఏఓసిసి, ఎయిర్సైడ్ మరియు టెర్మినల్ నిర్వహణ, సామాను నిర్వహణ, కార్గో, గ్రౌండ్ ట్రాన్స్పోర్టేషన్ మరియు అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థల ద్వారా రియల్-టైమ్ ఆపరేషనల్ నియంత్రణలో లోతైన డైవ్.

**వాణిజ్య- వ్యూహాత్మక విధులు:** విమానాశ్రయాలు ఏరోనాటికల్ మరియు నాన్-ఏరోనాటికల్ స్ట్రీమ్ల ద్వారా ఆదాయాన్ని ఎలా ఉత్పత్తి చేస్తాయి, దీర్ఘకాలిక వ్యూహాలను అభివృద్ధి చేస్తాయి మరియు పోటీతత్వాన్ని కొనసాగించడానికి ఆవిష్కరణలను ఏకీకృతం చేస్తాయి.

**భద్రత, భద్రత - స్థిరత్వం:** గ్లోబల్ రెగ్యులేటరీ ఫ్రేమ్వర్క్లు, ఐసిఏఓమరియు ఐఎటిఏ ప్రమాణాలు, భద్రతా నిర్వహణ వ్యవస్థలు, సైబర్ భద్రత మరియు పర్యావరణ స్టీవార్డ్షిప్ పద్ధతులు భవిష్యత్ విమానాశ్రయాలను రూపొందిస్తాయి.

**విమానాశ్రయాల భవిష్యత్తు:** ప్రయాణీకుల ప్రయాణాలను మరియు కార్యాచరణ సామర్థ్యాన్ని పునర్నిర్వచించే "స్మార్ట్ విమానాశ్రయాల"ను సృష్టించడంలో స్మార్ట్ టెక్నాలజీలు, బయోమెట్రిక్స్, ఏఐ, లాట్ మరియు డేటా-ఆధారిత వ్యవస్థల పాత్ర.

సైద్ధాంతిక చట్రాలను వాస్తవ-ప్రపంచ అనువర్తనాలతో కలపడం ద్వారా ఆచరణాత్మక, పరిశ్రమ-ఆధారిత విధానం ఈ పుస్తకాన్ని ప్రత్యేకంగా చేస్తుంది. ప్రతి అధ్యాయం విమానాశ్రయ వ్యవస్థల యొక్క "ఏమిటి, ఎందుకు మరియు ఎలా" అనే దానిపై స్పష్టతను అందించడానికి రూపొందించబడింది, పాఠకులు నిర్మాణాన్ని అర్థం చేసుకోవడమే కాకుండా విమానయానంలో విజయాన్ని నడిపించే పనితీరు కొలమానాలు మరియు నాయకత్వ వ్యూహాలను కూడా గ్రహించేలా చేస్తుంది.

మీరు ఆశావహులైన విమానాశ్రయ నిర్వాహకులైనా, విమానయాన వృత్తికి సిద్ధమవుతున్న విద్యార్థి అయినా, మీ నైపుణ్యాన్ని పదును పెట్టాలనుకునే ప్రొఫెషనల్ అయినా, లేదా టెర్మినల్స్ మరియు రన్వేల వెనుక కనిపించని ప్రపంచం గురించి ఆసక్తి ఉన్న ఔత్సాహికుడైనా - ఈ పుస్తకం విమానాశ్రయాలను వాటి పూర్తి సంక్లిష్టతలో అర్థం చేసుకోవడానికి అంతర్దృష్టులు మరియు సాధనాలను మీకు అందిస్తుంది.

నేటి పరస్పరం అనుసంధానించబడిన ప్రపంచంలో, విమానాశ్రయం యొక్క విజయాన్ని అది నిర్వహించే విమానాల సంఖ్య ద్వారా మాత్రమే కాకుండా, అది ప్రదర్శించే సామర్థ్యం, భద్రత, ప్రయాణీకుల సంతృప్తి, స్థిరత్వం మరియు స్థితిస్థాపకత ద్వారా కొలుస్తారు. %కూవీ%: యాన్ ఇన్సైట్ ఈ కోణాలను నేర్చుకోవడానికి ఒక రోడ్మ్యాప్ను అందిస్తుంది, ఇది వాయు రవాణా యొక్క భవిష్యత్తును రూపొందించడానికి కట్టుబడి ఉన్నవారికి ఇది ఒక అనివార్య సహచరుడిగా మారుతుంది.

ఆధునిక విమానయాన నాడీ కేంద్రాలలోకి అడుగుపెట్టి, విమానాశ్రయాలు నిజంగా ఎలా పనిచేస్తాయో కనుగొనండి - కంటికి కనిపించే దానికంటే చాలా ఎక్కువ.

వివరాలు : ASIN: B0FRNPRHC3, ప్రచురణ తేదీ: సెప్టెంబర్ 17, 2025, భాష: ఇంగ్లీష్, ఫైల్ పరిమాణం: 7.0 ఎంబి, 947 పేజీలు

## జ్ఞాపకాల ఒడి అరుగు బడి




'దుర్గమ్ భైతి' కలం పేరుతో భైతి దుర్గయ్య పిల్లలకోసం అనేక కథలు రాస్తున్నారు. హిందీ భాషను బోధించే ఉపాధ్యాయుడు అయినప్పటికీ సాహితీవేత్తగా తెలుగు భాషా వికాసానికి ముఖ్యంగా బాలసాహిత్య వికాసానికి నిత్యం కృషిచేస్తూ, పిల్లలకు కథలపట్ల ఆసక్తి కలిగించడమే కాకుండా వారు స్వయంగా కథలు రాసేలా కూడా ప్రోత్సహిస్తున్నారు భైతి దుర్గయ్య. అలా పిల్లలు రాసిన కథలను వివిధ పత్రికలకు పంపుతూ వారికి ఉత్తేజాన్ని కలిగిస్తున్నారు. అంతేకాక వీలుచిక్కినప్పుడల్లా తన కలానికి కూడా పదును పెడుతూ పిల్లల కొరకు కథలు రాసి పుస్తక రూపంలో తెస్తున్నారు. అలా వచ్చినవే రామసక్కని గాలిపటం, నక్షత్ర కోట, అరుగుబడి కథల పుస్తకాలు.

తన చుట్టూ ఉన్న పరిసరాలను గమనిస్తూ, సమాజంలో జరిగిన సంఘటనల ఆధారంగానే దుర్గయ్య కథలు ఎక్కువగా ఉంటాయి. అభూత కల్పనలకు, అసత్యాలకు దూరంగా ఉండి, ఏదో ఒక మంచి సందేశం ఉండేలా ఈయన కథలు ఉంటాయి. అలాంటి కథలతో వచ్చినదే "అరుగుబడి" బాలల కథల పుస్తకం. రచయిత తమ ఊరిలో ఉన్న 'అరుగుబడి'లో చదువుకున్నాడు. రాములు సార్ ఇంటి అరుగు మీద కూర్చొని పాఠాలు చెప్పేవాడు. తన చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ తాను చదువుకున్న 'అరుగుబడి' ని ఈ పుస్తక శీర్షికగా పెట్టారు.

'అరుగుబడి' పుస్తకంలో మొత్తం 14 కథలు ఉన్నాయి. ఇందులో ఉన్న ప్రతి కథలో కూడా ఏదో ఒక నీతి లేదా సందేశం ఉంది. మొదటి కథ 'అంజయ్య కొండ పొలం'. ఈ కథలో అంజయ్యను తన తమ్ముళ్లు ఏవిధంగా మోసం చేస్తారు. అమాయకుడైన అంజయ్య చివరికి ఎం చేశాడు. అంజయ్య కూతుళ్ళు అతనికి ఏ విధంగా సాయం చేశారు., అన్నకు ద్రోహం చేసిన తమ్ముళ్లలో చివరికి ఏవిధంగా మార్పు వచ్చింది అనేది కథలో ఆసక్తికరంగా ఉంది. 'నిత్య సంతోషం' కథలో మనిషి ఉన్నంతలో తృప్తిగా ఉండాలని, ఆపదలో ఉన్నవారికి సాయం చేయాలని చెపుతుంది. తెలివైన వాళ్లము అని భావించే ఒక ఊరు ప్రజలను ఒక దొంగ ఏవిధంగా మోసం చేశాడనేది 'ఎవరు తెలివైన వారు' కథ చదివితే తెలుస్తుంది. జ్ఞానం అనేది ఏ ఒక్కరి సొత్తు కాదని రచయిత ఈ కథ ద్వారా తెలియజేసిన తీరు బాగుంది.

కథలు విని అందులోని నీతిని, నైతిక విలువలను, నిజ జీవితంలో కూడ పాటించినట్లయితే ఏవిధంగా లాభం చేకూరుతుందనేది 'నిజాయితీ' కథ తెలియజేస్తుంది. పిల్లలకు మంచి చదువుతో పాటు సంస్కారంను నేర్పి, వారి హృదయాలలో చోటు సంపాదించుకున్న ఉపాధ్యాయుడు బదిలీపై వెళ్ళినపుడు జరిగిన పరిణామాలను ఉన్నది ఉన్నట్టు మన కళ్ళముందు నిలిపారు 'మాస్టారు బదిలీ' కథలో. ఇది బహుశ రచయిత దుర్గయ్య గారి స్వీయ అనుభవం కావచ్చు. 'రాజు గర్వం - రాజ్యం మాయం' కథ అధికారం ఉంది కదా అని అహంకారం ప్రదర్శించకూడదని తెలియజేస్తుంది.కథల పేర్లు ఆకట్టుకునేల ఉంటే ఆ కథను చదువాలనే ఉత్సుకత పాఠకులలో కలుగుతుంది. అలాంటి శీర్షికే 'ఎర్ర కోడి - తెల్ల పిల్లి - నల్లకుక్క'. ఈ కథ చెప్పుడు మాటలు చేటు చేస్తాయని, ఎవరి పనిని వారు సక్రమంగా చేస్తే ఎటువంటి గొడవలు ఉండేవని తెలియజేస్తుంది. అంతేకాక సృష్టిలో ప్రతిజీవికి ఓ ప్రత్యేకత ఉంటుందని, అన్ని జీవులు గొప్పవనే విషయాన్ని ఈ కథ ద్వారా చాటిచెప్పారు. కష్టాల్లో ఉన్న వారిని అదుకున్నప్పుడు వారి కళ్ళల్లో కనిపించే వెలుగే నిజమైన దీపావళి అని అందుకే ఇతరులకు సహాయం చేసే మంచి గుణం ఉండాలని 'నిజమైన దీపావళి' కథ ద్వార ఉద్బోధించారు. 'పచ్చని చెట్టు తోడుంటే' కథ చెట్ల యొక్క అవశ్యకతను తెలియజేసేలా ఉంది. 'మంచి చెపితే వినాలి' కథలో అడవికి రాజైన సింహం చెప్పిన మంచి మాటలు వినకుండా పెడచెవినపెట్టిన ఎలుగుబంట్లు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నాయి, వాటిని ఏనుగులు ఏ విధంగా రక్షించాయి అనే విషయాన్ని తెలుపుతుంది. అందుకే పెద్దలు ఏమైనా మంచి మాటలు చెపితే వాటిని పాటించాలని, లేకపోతే ఈ కథలో ఎలుగుబంట్లలాగ ఇబ్బందులు ఎదురవుతాయని పిల్లలకు అంతర్లీనంగా తెలియజేశారు.

'అరుగుబడి' కథలో రచయిత దుర్గయ్య తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుతెచ్చుకుంటూ రాశారు. రాములు సార్ లాంటి గురువు దొరకడం వలన తమకు చదువుపై అసక్తి కలిగిందని తెలియజేశారు. అంతేకాక ఈ పుస్తకాన్ని కూడా తనకు చిన్నప్పుడు ఓనమాలతో పాటు విద్యాబుద్ధులు నేర్పిన రాములు సార్ కే అంకితం చేసి గురువుల పట్ల తనకున్న గౌరవాన్ని చాటుకున్నారు. 'దోషి ఎవరు - నిర్దోషి ఎవరు' కథ తొందరపాటుతనం ఉండకూడదని, తల్లిదండ్రులకు, పిల్లలకు మధ్య ఉండవల్సిన బాంధవ్యాలను తెలుపుతూ నేటితరం వారికి కనువిప్పు కలిగించేల ఉంది. 'నేను చదువుకుంటాను', 'బడికి ఎందుకు రాలేదు' అనే కథలు పేదరికం చదువుకు అడ్డుకాదని, అందరికీ చదువుకునే హక్కు ఉంటుందని తెలియజేశాయి. ఈ అరుగుబడి పుస్తకంలో చివరికి 'పిల్లలూ, మీరు కథలు రాయండి' అంటూ పిల్లలు కథలు రాయడానికి కొన్ని సూచనలు చేశారు రచయిత దుర్గమ్ భైతి.

అరుగుబడి పుస్తకం వెల. 60/- రూ.లు

**ప్రతులకు... భైతి తార, గ్రా. రాముని పట్ల, మం.చిన్నకోడూర్, జి. సిద్దిపేట, 502 267. 9959007914.**

**సమీక్షకులు.. కందుకూరి భాస్కర్, 9441557188.**

సూర్య
హైదరాబాద్
సోమవారం
6 అక్టోబర్ 2025



# బిజినెస్

## బిఎస్ఎన్ఎల్ చీపెస్ట్ రీఛార్జ్ ప్లాన్




ప్రముఖ ప్రైవేట్ టెలికాం కంపెనీలైన రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్ తమ యూజర్లకు అధిక ధరలలో రీఛార్జ్ ప్లాన్‌లను అందిస్తున్నాయి. నెల రోజుల వ్యాలిడిటీతో రీఛార్జ్ చేసుకోవాలంటే దాదాపు రూ.300లకు పైగానే డబ్బులు పెట్టాల్సిందే. ఈ క్రమంలో ప్రభుత్వ రంగ సంస్థ అయిన బిఎస్ ఎన్ ఎల్ ఆఫర్ల మీద ఆఫర్లు ప్రకటిస్తూ తమ యూజర్లను ఆకట్టుకుంటోంది. తరచూ కొత్త కొత్త ప్లాన్‌లతో అట్రాక్ట్ చేస్తోంది.

ఇందులో భాగంగానే బిఎస్ ఎన్ ఎల్ తాజాగా మరొక బిగ్ అనౌన్స్‌మెంట్ చేసింది. దీపావళికి ముందే అతి తక్కువ ధరలో కొత్త ప్లాన్‌ను తీసుకొచ్చి సంచలనం సృష్టించింది. అదే సమయంలో కొత్త ప్లాన్‌తో ప్రైవేట్ టెలికాం కంపెనీలను ఆశ్చర్యపరిచింది. బిఎస్ ఎన్ ఎల్ కొత్త ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ ప్లాన్‌లో బిఎస్ ఎన్ ఎల్ వినియోగదారులు ఎక్కువ రోజుల వ్యాలిడిటీ పొందుతారు. అదే సమయంలో ప్రతి రోజు డేటా, ఫ్రీ ఎస్ఎంఎస్ ప్రయోజనాలు కూడా పొందొచ్చు. అందువల్ల ప్రతి నెలా రీఛార్జ్ చేయడంలో ఇబ్బంది పడకూడదనుకునే వినియోగదారులకు ఈ ప్లాన్ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసిన తర్వాత.. ఏడాది పొడవునా మళ్లీ రీఛార్జ్ చేయడం గురించి ఆలోచించాల్సిన అవసరమే లేదు.

బిఎస్ఎన్ఎల్ దీపావళి పండుగకు ముందు రూ. 1999 రీఛార్జ్ ప్లాన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ ప్లాన్ ఎక్కువ రోజుల వ్యాలిడిటీతో వస్తుంది. దాదాపు 330 రోజుల చెల్లుబాటును కలిగి ఉంది. అంటే వినియోగదారులు 11 నెలల పాటు రీఛార్జ్ చేసుకోవడం గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ ప్లాన్‌లో డేటాను కూడా పొందుతారు. ఇదే విషయాన్ని బిఎస్ఎన్ఎల్ తాజాగా తన సోషల్ మీడియా ఖాతాలో వెల్లడించింది. ఈ ప్లాన్‌లో వినియోగదారులు రోజుకు 1.5జిబి డేటా పొందుతారు. అంతేకాకుండా అపరిమిత కాలింగ్ సౌకర్యం లభిస్తుంది. ప్రతిరోజూ 100 ఎస్ఎంఎస్ లు లు ఫ్రీగా ఇస్తుంది.

## దేశీయ నోట్‌బుక్ పరిశ్రమకు జీఎస్టీ దెబ్బలు




దేశీయ నోట్‌బుక్ తయారీదారులు జీఎస్టీ 2.0 కారణంగా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆసియన్ ఉచిత వాణిజ్య ఒప్పందం ద్వారా దిగుమతి నోట్‌బుక్స్‌పై కస్టమ్ డ్యూటీ లేకపోవడం, జీఎస్టీ 0%గా ఉండటం వలన విదేశీ ఉత్పత్తులు మరింత చౌకగా మారాయి. దేశీయ దేశీయంగా తయారవుతున్న నోట్‌బుక్స్ పోటీకి దూరమవుతున్నాయి. ఈ పరిశ్రమ విస్తరణ, కార్మిక ఆధారితంగా ఉండటంతో లక్షలాది మంది ఉపాధిని కోల్పోయే ప్రమాదం ఏర్పడింది. కాగితం, ప్యాకేజింగ్ పదార్థాలపై 18% జీఎస్టీ ఉండటం, వాటిపై ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ లభించకపోవడం వల్ల దేశీయ తయారీదారుల ఖర్చులు పెరిగిపోతున్నాయి. "మేడ్ ఇన్ ఇండియా", "స్వదేశీ" లక్ష్యాలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఈ పరిస్థితిపై ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకోవాలని సంఘం విజ్ఞప్తి చేస్తోంది.

## గోద్రెజ్ ప్రాపర్టీస్‌కు జీఎస్ఆర్ఈఎస్‌బీ గౌరవం

గోద్రెజ్ ప్రాపర్టీస్ గ్లోబల్ రియల్ ఎస్టేట్ సస్టైనబిలిటీ బెంచ్‌మార్క్ 2025లో 100 పాయింట్లతో గరిష్ట స్కోరు సాధించి, ప్రపంచవ్యాప్తంగా నివాస అభివృద్ధిదారులలో నంబర్ 1గా గుర్తింపు పొందింది. 2013 నుండి ఈ బెంచ్‌మార్క్‌లో పాల్గొంటున్న ముంబయి ఆధారిత ఈ సంస్థ, తన పర్యావరణ, సామాజిక, పరిపాలనా విధానాలను గ్లోబల్ రియల్ ఎస్టేట్ సస్టైనబిలిటీ ఇనిషియేటివ్ ప్రమాణాలకు అనుగుణంగా అమలు చేస్తోంది. సంస్థ చైర్‌పర్సన్ పిరోజ్షా గోద్రెజ్ తెలిపిన ప్రకారం, స్థిరత్వం (సస్టైనబిలిటీ) కోసం గోద్రెజ్ తీసుకుంటున్న కృషికి ఇది ప్రపంచ స్థాయిలో దక్కిన గౌరవం అని పేర్కొన్నారు.

## కోకాకోలా లాల్ పార్ చీరలతో వారసత్వ ఉత్సవం



ఈ దుర్గాపూజ సందర్భంగా కోకాకోలా ఓగిల్వీ ఇండియాతో కలిసి రూపొందించిన ప్రత్యేక "లాల్ పార్" చీరల ద్వారా బెంగాల్ యొక్క చేతివృత్తి, హ్యాండ్‌లూమ్, మరియు బ్లాక్‌ప్రింట్ సంప్రదాయాలకు గొప్ప గౌరవం చెల్లించింది. నదియా జిల్లాలోని ఫులియా గ్రామం చేనేతకారులు తయారు చేసిన ఈ చీరలు, శియాలీ పూలు మరియు చేపల మోటిఫ్‌లతో రూపొందించబడి, కోకాకోలా బాటిల్ ఆకృతితో ఆధునికతను జోడించాయి. పునర్వినియోగ పేట్ నూలు సన్నివేశంతో తయారైన ఈ చీరలు సంప్రదాయాన్ని, పర్యావరణ బాధ్యతను కలిపిన ప్రతీకగా నిలిచాయి. పండుగ సంబరాల్లో భాగంగా కోల్‌కతాలోని ప్రముఖ పూజా పండాల్లో వీటిని ఆవిష్కరించడంతో పాటు, పశ్చిమ బెంగాల్ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ సభ్యులకు బహుమతులుగా అందజేశారు.

## కమ్మిన్స్ ఇండియా ఎన్ఎస్ఈలో 30 ఏళ్ల విజయగాథ




కమ్మిన్స్ ఇండియా లిమిటెడ్ ఎన్ఎస్ఈలో తన లిస్టింగ్‌కు 30 ఏళ్లను పూర్తి చేసుకొని, ఈ సందర్భంగా ముంబయిలో ఘనంగా వేడుకలు జరిపింది. 1995 నుండి ఇప్పటివరకు కంపెనీ షేర్ హోల్డర్లకు 76 రెట్లు రాబడి (16% వార్షిక వృద్ధి రేటుతో), ఆదాయంలో 19 రెట్లు, లాభాల్లో 30 రెట్లు వృద్ధిని సాధించింది. ఎన్ఎస్ఈలో టాప్ 100 మార్కెట్ క్యాపిటలైజేషన్ కంపెనీల్లో స్థానం దక్కించుకుంది. రూ. 8,910 కోట్ల డివిడెండ్లను కూడా పంపిణీ చేసింది. రైలు, మైనింగ్, డేటా సెంటర్లు వంటి 10 పరిశ్రమలలో కార్యకలాపాలు విస్తరించడంతో పాటు, దక్షిణ ఆసియా, మధ్యప్రాచ్యం, లాటిన్ అమెరికా, యూరోప్, ఆఫ్రికా తదితర గ్లోబల్ మార్కెట్లకు "మేడ్ ఇన్ ఇండియా" ఉత్పత్తులను అందిస్తోంది. గ్రూప్ సస్టైనబిలిటీ లక్ష్యంతో పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ, శుద్ధంగా కొత్త ఎనర్జీ పరిష్కారాలను అందిస్తూ, దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోంది.

## హిందూపురంలో గ్యాస్ పైపులైన్ దెబ్బ - థింక్ గ్యాస్ స్పందన



హిందూపురం హౌసింగ్ బోర్డు కాలనీలో 2025 సెప్టెంబర్ 23న జరిగిన అనధికార తవ్వకాల్లో థింక్ గ్యాస్ నగర గ్యాస్ పైప్‌లైన్ దెబ్బతినడంతో, కొద్ది సేపు సరఫరాలో అంతరాయం కలిగింది. భారతి ఎయిర్‌టెల్‌కు ప్రాజెక్ట్ చేస్తున్న సైటెక్ టెక్నాలజీ లిమిటెడ్ కాంట్రాక్టర్ తరపున ఫైబర్ కేబుల్ వేయడం జరుగుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. థింక్ గ్యాస్ అత్యవసర బృందం తక్షణమే స్పందించి, 10 నిమిషాల్లో సరఫరాను పునరుద్ధరించింది. సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతోపాటు, సంస్థ "తవ్వకానికి ముందు ఫోన్ చేయండి %-% 1800 2022 999" అనే సూచనతో, రహదారి తవ్వకానికి ముందు మునిసిపల్ అధికారులు లేదా గ్యాస్ సంస్థకు సమాచారం ఇవ్వాలని అందరిని కోరింది. ఐపీసీ సెక్షన్ 285, 336 ప్రకారం గ్యాస్ సరఫరా వ్యవస్థను హానిచేయడం నేరం, గరిష్టంగా మూడు సంవత్సరాల జైలు శిక్ష లేదా ₹25 కోట్ల వరకు జరిమానా విధించవచ్చు. థింక్ గ్యాస్ అనంతపురం, కడప ప్రాంతాల్లో భద్రమైన పిఎన్జి మరియు సిఎన్జి గ్యాస్ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేస్తోంది.

## వుడ్‌బర్న్స్ భారతీయ విస్కీకి ప్రపంచ గౌరవం లభించింది




ఎబిడి మాస్ట్రో దాని వుడ్‌బర్న్స్ కాంటెంపరరీ ఇండియన్ మాల్ట్ విస్కీ, 2025లో బెల్జియం ఆధ్వర్యంలోని కాంకర్స్ మాండియల్ డె బ్రస్సెల్స్ (సిఎంబి) ప్రపంచ స్పిరిట్స్ పోటీలో భారతదేశానికి మొదటిసారిగా "గ్రాండ్ గోల్డ్" మరియు "రివలేషన్ బెస్ట్ బ్లెండెడ్ విస్కీ ఆఫ్ ది ఇయర్" పురస్కారాలను అందించి చారిత్రక ఘనత సాధించింది. దీనితో పాటు, ఫుమారి జిన్ గోల్డ్ మెడల్, అర్థాస్ బ్లెండెడ్ మాల్ట్ స్కాచ్ విస్కీ సిల్వర్ మెడల్ సాధించాయి. 70 దేశాల నుంచి వచ్చిన 2,598 ఎంట్రీల మధ్య 140 అంతర్జాతీయ నిపుణుల ఆధారంగా జరిగిన బహుముఖ న్యాయప్రక్రియలో ఈ గెలుపు భారతీయ స్పిరిట్స్ నాణ్యతను ప్రపంచం ముందు నిలబెట్టింది. భారతీయ స్వాభిమాన గౌరవాన్ని పెంచే ఈ విజయాలు, ఎబిడీ మాస్ట్రో విశ్వస్థాయి బ్రాండ్ల కట్టుబాటును ప్రతిబింబిస్తున్నాయి.

## సెప్టెంబర్‌లో టయోటా 31,091 వాహనాల విక్రయాలు

టయోటా కిర్లోస్కర్ మోటార్ 2025 సెప్టెంబర్‌లో మొత్తం 31,091 యూనిట్లను విక్రయించగా, ఇందులో 27,089 యూనిట్లు దేశీయ మార్కెట్‌కు, మిగిలిన 4,002 యూనిట్లు ఎగుమతులుగా ఉన్నాయి. గత ఏడాది సెప్టెంబర్‌తో పోలిస్తే 16% YoY వృద్ధి, మరియు ఏప్రిల్-సెప్టెంబర్ 2025 మధ్య కాలంలో 14% వృద్ధి నమోదైంది. కేంద్ర ప్రభుత్వ జీఎస్టీ సంస్కరణలు, పండుగ సీజన్ ప్రారంభం వంటి కారణాలతో మార్కెట్ మనోభావాలు బలపడగా, టయోటా తక్షణ డెలివరీలపై దృష్టి సారించి వినియోగదారుల ఉత్సాహాన్ని మరింత పెంచే ప్రయత్నాల్లో ఉంది. కొత్త రూమియన్ మోడల్‌ను 6 ఎయిర్‌బ్యాగ్‌లతో ప్రవేశపెట్టడం, ధరలు తగ్గించడంతో పాటు, జపాన్‌కి చెందిన గ్రాండ్ టావో గ్రూప్‌తో బ్రాండ్ భాగస్వామ్యం వంటి కీలక అంశాలు సెప్టెంబర్‌లో వెలుగులోకి వచ్చాయి.

## నెస్లే ఇండియా - ఆహార ప్రాసెసింగ్ మంత్రిత్వ శాఖ మధ్య ఎంఓయూ కుదుర్చిన దశ




న్యూఢిల్లీ అక్టోబర్, 2025: భారతదేశ ప్రగతి ప్రయాణంలో తన నిబద్ధతను కొనసాగిస్తోంది

నెస్లే ఇండియా, ఒడిశాతో పాటు, ఇప్పటికే ఉన్న తమ తయారీ కేంద్రాలలో గ్రీన్ ఫీల్డ్ మరియు బ్రౌన్ ఫీల్డ్ ప్రాజెక్టులలో పెట్టుబడులను వేగవంతం చేయడానికి, ఆహార శుద్ధి పరిశ్రమల మంత్రిత్వ శాఖతో (మోఎఫ్పిఐ) ఒక అవగాహన ఒప్పందం (అవగాహన ఒప్పందం) కుదుర్చుకోవడం ద్వారా భారతదేశానికి తన నిబద్ధతను మరింత బలోపేతం చేసుకుంది. ఈ అవగాహన ఒప్పందంపై న్యూఢిల్లీలో జరిగిన వరల్డ్ ఫుడ్ ఇండియా సమ్మిట్ 2025లో సంతకాలు జరిగాయి. నెస్లే ఇండియా ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ మనీష్ తివారీ మాట్లాడుతూ, "ఆహార శుద్ధి పరిశ్రమల మంత్రిత్వ శాఖతో ఈ అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం, రాబోయే 2 నుండి 3 సంవత్సరాల కాల వ్యవధిలో ఒడిశా మరియు ఇప్పటికే ఉన్న తయారీ కేంద్రాలలో గ్రీన్ ఫీల్డ్ మరియు బ్రౌన్ ఫీల్డ్ ప్రాజెక్టులలో పెట్టుబడులు పెట్టడానికి నెస్లే ఇండియా యొక్క నిబద్ధతను నొక్కి చెబుతుంది. ఇది ప్రత్యక్ష మరియు పరోక్ష ఉపాధి అవకాశాలను కూడా సృష్టిస్తుందని అంచనా వేస్తున్నాము. ఆత్మనిర్భర్ భారత్ దిశగా మా ప్రయాణాన్ని కొనసాగిస్తూ, భారతదేశ అభివృద్ధి గాథ పట్ల మా నిబద్ధతను ఇది పునరుద్ఘాటిస్తోంది" అని అన్నారు. నెస్లే ఇండియా సుస్థిరమైన, సమ్మిళితమైన మరియు భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే ఆహార వ్యవస్థలను రూపొందించడంపై దృష్టి సారించింది. ఇది బ్రాండ్‌లు మరియు మౌలిక సదుపాయాలలో పెట్టుబడులు పెడుతూ, ఆర్థిక పురోగతిని ప్రోత్సహిస్తుంది మరియు పౌరులందరి జీవన నాణ్యతను మెరుగుపరుస్తుంది. అంతేకాకుండా, సాహసోపేతమైన ఆవిష్కరణల ద్వారా వినియోగదారులకు వేగంగా, విస్తృతంగా మరియు ఉత్తమంగా ఉత్పత్తులను మరియు అనుభవాలను అందించడానికి కట్టుబడి ఉంది. నెస్లే ఇండియా కార్పొరేట్ వ్యవహారాల హెడ్, శ్రీ కున్వర్ హిమ్మత్ సింగ్ వ్యాఖ్యానిస్తూ, "భారతదేశంలో 113 సంవత్సరాలకు పైగా ఉనికితో, నెస్లే ఇండియా పాలు, కాఫీ, సుగంధ ద్రవ్యాలు, గోధుమలు, చెరకు మరియు బియ్యం పండించే రైతులతో సహా 100,000 మందికి పైగా రైతులతో కలిసి పనిచేస్తుంది. దీనికి బలమైన సరఫరాదారుల భాగస్వామ్యం కూడా తోడైంది. భారతదేశంలోని మా తొమ్మిది ఫ్యాక్టరీలు అత్యున్నత నాణ్యత మరియు ప్రమాణాలతో ఉత్పత్తులను తయారు చేస్తాయి. ఇవి 10,000 మంది పంపిణీదారులు, పునఃపంపిణీదారులు మరియు 5.2 మిలియన్ల రిటైల్ అవుట్‌లెట్‌ల ద్వారా వినియోగదారులకు చేరువవుతున్నాయి" అని అన్నారు. నెస్లే ఇండియా యొక్క సామాజిక కార్యక్రమాలు పోషకాహార అవగాహన, విద్య, వ్యర్థాల నిర్వహణ, స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం, పారిశుధ్యం, ఆహార సహాయక కార్యక్రమాలు, మరియు వీధి వ్యాపారులకు ఆహార భద్రత మరియు పరిశుభ్రతపై శిక్షణ వంటి కార్యక్రమాల ద్వారా 16 మిలియన్లకు పైగా జీవితాలను ప్రభావితం చేశాయి. ఇంకా, నెస్లే ఇండియా సమాజ సంక్షేమాన్ని మెరుగుపరచడానికి గ్రామ దత్తత కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటుంది.

## వెలుగులోకి సామ్‌సంగ్ 'సాల్వ్ ఫర్ టుమారో' ఫైనలిస్టులు

**భారత్ నుండి యువ విద్యార్థులు ఫైనలిస్ట్ పూల్‌లో ఆధిపత్యం చెలాయిస్తున్నారు, విభిన్న నేపథ్యాలు కలిగిన 12 రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.**




గురుగ్రామ్, భారత్ – అక్టోబర్ 2025 – భారతదేశ అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్ ఈరోజు తన భారతదేశవ్యాప్త ఆవిష్కరణ పోటీ సాల్వ్ ఫర్ టుమారో 2025 యొక్క 4వ ఎడిషన్‌లో టాప్ 20 ఫైనలిస్ట్ జట్లను ప్రకటించింది. ఫైనలిస్టులలో గ్రామీణ భారతదేశం, 12 రాష్ట్రాలలోని ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల నుండి తెలివైన యువతీ యువకులు ఉన్నారు. ఇది మార్పు తెచ్చే యవతను తమ కమ్యూనిటీలలో విస్తృత స్థాయి సమస్యలను పరి ష్కరించడానికి సాంకేతికతను ఉపయోగించుకునేలా ప్రోత్సహించాలనే ఈ కార్యక్రమం దార్శనికతను ప్రతిబింబి స్తుంది. ఈ సంవత్సరం 14 ఏళ్ల వ్యక్తి ఫైనలిస్ట్‌గా అర్హత సాధించగా, అంతా బాలికలే ఉన్న బృందం చివరి రౌండ్‌లోకి ప్రవేశిం చింది. ఈశాన్య ప్రాంతం నుండి రెండు జట్లు టాప్ 20లో చోటు దక్కించుకున్నాయి. దృష్టి లోపం ఉన్న వ్యక్తులు స్వతంత్రంగా చెస్ ఆడటానికి వీలు కల్పించడానికి ఏఐ ఆధారిత పరిష్కారం, కాలుష్య డేటాను సేకరించడానికి, వోక్సెల్ మ్యాప్‌లను రూపొందించడానికి ఇమేజింగ్ సెన్సార్‌లను అమర్చిన డ్రోన్‌లు వంటి ఆవిష్కరణలపై వారు పని చేస్తున్నారు. అంతేకాకుండా, అంతర్జాతీయ సరిహద్దుల్లో చొరబాటు నిరోధించడం, భద్రతా ఉల్లంఘనలను అప్రమత్తం చేయడానికి డ్రోన్-ఆధారిత ఏఐ పర్యవేక్షణ వ్యవస్థ కూడా తాజా ఆలోచనలలో ఉంది. ఎంపిక చేసిన బృందాలు నాలుగు కీలక ఇతివృత్తాలపై ఆలోచనలను సమర్పించాయి: సురక్షిత, తెలివైన, సమ్మిళిత భారత్ కోసం ఏఐబీ భారతదేశంలో ఆరోగ్యం, పరిశుభ్రత, శ్రేయస్సు భవిష్యత్తుబీ సాంకేతికత ద్వారా పర్యావరణ సుస్థిరత్వంబీ క్రీడలు, సాంకేతికత ద్వారా సామాజిక మార్పు: విద్య %ఱ% మెరుగైన భవిష్యత్తు కోసం. "ప్రతి సంవత్సరం సామ్‌సంగ్ సాల్వ్ ఫర్ టుమారో మరింత పెద్దదిగా, ధైర్యంగా, మరింత సృజనాత్మకంగా మారుతోంది. గ్రామీణ, మారుమూల భారతదేశంలోకి లోతుగా చేరుకుంటుంది. స్మార్ట్ భారత్ కోసం ఆవిష్కరణలను అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే సామ్‌సంగ్ దార్శనికతను కొనసాగిస్తోంది. సహానుభూతి, సందర్భంతో అన్వయించినప్పుడు, ఆరోగ్య సంరక్షణ, సుస్థిరత్వం లేదా సమ్మిళిత క్రీడలలో జీవితాలను ఎలా మార్చవచ్చో టాప్ 20 ఫైనలిస్టులు సూచిస్తారు. వృద్ధులు, విభిన్న వర్గాల వారికి మద్దతు ఇవ్వడానికి ఐఓటీ, ఇతర వృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించుకుంటూ, ఈ సంవత్సరం పోటీని నిజంగా సమ్మి ళితం చేస్తూ, అత్యంత ముఖ్యమైన ఆరోగ్య సంరక్షణ సవాళ్లను పరిష్కరించడానికి విద్యార్థులు ఏఐని ఎలా ఉప యోగిస్తున్నారో మేం ప్రత్యక్షంగా చూశాం, "అని సామ్‌సంగ్ సౌత్‌వెస్ట్ ఆసియా కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్పీ చున్ అన్నారు.

## కెనరా రోబెకో 'నివేశ్ బస్ యాత్ర' ప్రారంభం



కెనరా రోబెకో అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ, మ్యూచువల్ ఫండ్‌లపై ప్రజల్లో అవగాహన పెంపొందించడానికి 'నివేశ్ బస్ యాత్ర'ను ప్రారంభించింది. ఇది ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లోని 8 నగరాలపై దాదాపు నెలరోజుల పాటు తిరుగుతూ పెట్టుబడిదారులకు ఆర్థిక విద్యను నేరుగా అందించనుంది. హైదరాబాద్, కర్నూలు, అనంతపురం, తిరుపతి, నెల్లూరు, గుంటూరు, విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో ఈ బస్సు ప్రయాణించనుంది.

కంపెనీ ఎండీ రజనీష్ నరులా మాట్లాడుతూ, పెట్టుబడి జ్ఞానాన్ని ప్రజలకు అందించేందుకు తమ కట్టుబాటు ఇదని పేర్కొన్నారు. అలాగే, సేల్స్ %ఱ% మార్కెటింగ్ హెడ్ గౌరవ్ గోయల్ ఈ కార్యక్రమం ద్వారా మ్యూచువల్ ఫండ్ పెట్టుబడిపై అపోహలు తొలగించి, దీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళికపై ప్రజల్లో విశ్వాసం పెంచే లక్ష్యంగా ఉందని తెలిపారు.

నివేశ్ బస్ యాత్రలో వినూత్న ఆవిష్కరణలు

ఈ బస్సులో పెట్టుబడి జ్ఞానాన్ని అందించేందుకు ప్రత్యేకంగా డిజైన్ చేసిన ఇంటరాక్టివ్ డిజిటల్ సౌకర్యాలు, ఆడియో-విజువల్ ప్రదర్శనలు మరియు ఎడ్యుకేషనల్ బ్రోచర్లు అందుబాటులో ఉన్నాయి. బస్సులోకి వచ్చే సందర్శకులు మ్యూచువల్ ఫండ్‌లు ఎలా పనిచేస్తాయో, వాటి రిస్క్ ప్రొఫైల్, రాబడులు, సిప్ (సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్) వంటి అంశాలపై స్పష్టమైన అవగాహన పొందగలుగుతారు. ఈ యాత్ర వయస్సు, వృత్తి, విద్యా నేపథ్యం ఏమైనా సరే ప్రతి ఒక్కరికి ఆర్థిక విద్యను సరళంగా, ఆచరణాత్మకంగా వివరించడమే లక్ష్యంగా పెట్టుకుంది.

## ఆర్‌బిఐ కీలక నిర్ణయం- వడ్డీ రేట్లు యథాతథం




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) మ-రోసారి కీలకవడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించింది. విశ్లేషకుల అంచనాలకు భిన్నంగా వరసగా రెండోసారి రెపో రేటును 5.5 శాతం వద్ద కొనసాగిస్తున్నట్లు బుధవారం ప్రకటించింది.

ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్ సమీక్షల్లో 0.25 శాతం చొప్పున కీలక రేట్లను తగ్గించిన ఆర్‌బీఐ జూన్ సమావేశంలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు తగ్గించింది. అలా మూడు వరుస సమీక్షల్లో కలిపి రెపోరేట్ 1% తగ్గింది. ట్రంప్ టారిఫ్, అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో ఆగస్టు సమావేశంలో మాత్రం యథాతథంగా 5.5 శాతం వద్దే ఉంచింది. ఈసారి యథాతథంగా కొనసాగిస్తున్నట్లు ఆర్‌బీఐ ప్రకటించింది.

అయితే, 2026-27 ఆర్థిక సంవత్సరానికి వినియోగదారుల ధరల ఆధారిత సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం 4 శాతం లేదా అంతకంటే తక్కువ స్థాయిలో ఉండవచ్చని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ) నివేదిక అంచనా వేసింది. జీఎస్టీ హేతుబద్ధీకరణతో అక్టోబర్‌లో అది మరింత తక్కువ ఉండే అవకాశముందని పేర్కొంది. దాంతో కీలక వడ్డీరేట్లను (రెపోరేట్) మరో 25 బేసిస్ పాయింట్లు తగ్గించేందుకు హేతుబద్ధత ఉందని తెలిపింది. కానీ అంచనాలకు భిన్నంగా ఈసారి రేట్‌ను యథాతథంగా కొనసాగించింది.

అలాగే మోదీ సర్కార్ తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలపై ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పందించారు. ఇది దేశ ఆర్థిక వృద్ధిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల ప్రభావాన్ని కొంతమేర భర్తీ చేస్తుందని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం రెండో భాగంలో సుంకాలకు సంబంధించిన పరిణామాలు తగ్గే అవకాశం ఉందని పేర్కొన్నారు. 2026 ఆర్థిక సంవత్సరానికి జీడీపీ వృద్ధి అంచనాలను 6.5 నుంచి 6.8 శాతానికి ఆర్‌బీఐ సవరించిందని చెప్పారు. దీంతో అనుకూల పరిస్థితులు, తక్కువ ద్రవ్యోల్బణం, ద్రవ్య సడలింపుల ద్వారా ఆర్థిక వృద్ధి అంచనా స్థిరంగా ఉందని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో దేశీయ ఆర్థిక కార్యకలాపాలు ఊపందుకున్నట్లు పేర్కొన్నారు.

మోదీ ప్రభుత్వం ప్రకటించిన వృద్ధిని ప్రేరేపించే విధాన సంస్కరణలు అమెరికా సుంకాల ప్రతికూల ప్రభావాలను ఎదుర్కోవడానికి సహకరిస్తాయని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలిపారు. సాఫ్ట్‌వేర్, సేవల ఎగుమతి బలంగా ఉందని చెప్పారు. దేశంలోని 700.2 బిలియన్ డాలర్ల విదేశీ మారకపు (ఫారెక్స్) నిల్వలు 11 నెలల దిగుమతులను సరిచేయడానికి సరిపోతాయని పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బలమైన చెల్లింపులు అవసరమని చెప్పారు. ద్రవ్యోల్బణం గురించి మాట్లాడుతూ, భారత ఆర్థికవ్యవస్థ అధిక వృద్ధిని నమోదు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు.

రూపాయి అంతర్జాతీయకరణకు మూడు ప్రతిపాదనలు

రూపాయి ఆధారిత లావాదేవీలను పెంచే లక్ష్యంతో నేపాల్, భూటాన్, శ్రీలంకలోని ప్రవాసులకు భారత రూపాయిలలో రుణాలు ఇవ్వడానికి బ్యాంకులను అనుమతించాలని ఆర్‌బీఐ ప్రతిపాదించింది.

వాణిజ్యాన్ని సులభతరం చేయడానికి భారతదేశ ప్రధాన వాణిజ్య భాగస్వాముల కరెన్సీలకు పారదర్శక సూచన రేటును ఏర్పాటు చేయాలని సూచించింది. అదనంగా, కార్పొరేట్ బాండ్లు, వాణిజ్య పత్రాలలో పెట్టుబడులను అనుమతించడం, ప్రాంతీయ వాణిజ్యంలో రూపాయి ఏకీకరణను ప్రోత్సహించడం ద్వారా స్పెషల్ రూపీ వోస్ట్రో ఖాతా బ్యాలెన్స్‌ల వినియోగాన్ని విస్తరించాలని సూచించింది

## ఆరోఓ బ్రాండ్‌తో వేదాంగ్ రైనా మరియు ఖుషి కపూర్



భారతదేశంలోని ప్రీమియం పురుష వేర్ బ్రాండ్ అయిన ఆరోఓ, తన 170 సంవత్సరాల వార్షికోత్సవానికి సంబంధించి కొత్తగా నటులు వేదాంగ్ రైనా మరియు ఖుషి కపూర్‌ను బ్రాండ్ అంబాసడర్లుగా నియమించుకున్నట్లు గౌరవంగా ప్రకటించింది. ఈ భాగస్వామ్యం బ్రాండ్‌కు కొత్త దిశను తీసుకురావడమే కాకుండా, కొత్త తరానికి ఆధునిక శైలిని పునర్నిర్మించడంలో భాగమవుతుంది. వేదాంగ్ రైనా తన ఆత్మవిశ్వాసం, శక్తివంతమైన ఉనికిని మరియు అద్భుతంగా దు-స్తులు ధరించడాన్ని పోలి ఉన్నాడు. ఆయన వ్యక్తిత్వం ఆరోఓ బ్రాండ్‌కు తగినట్లుగా ఉంది. అదే విధంగా, ఖుషి కపూర్ తన సహజమైన అందంతో మరియు ఆధునిక దృష్టితో ఆరోఓకు కొత్త శక్తిని తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఆరోఓ ఇండియా సీఈవో ఆనంద్ అయ్యర్ మాట్లాడుతూ, "ఆరోఓ ఎప్పుడూ శైలి, ఆత్మవిశ్వాసం మరియు అధునాతనత కోసం నిలిచింది. వేదాంగ్ మరియు ఖుషి ఈ రోజుల్లోని ఆశావహ భారతదేశాన్ని ప్రతిబింబిస్తున్నారు. వారి వ్యక్తిత్వాలు మాకు కావలసిన నవయువతను ప్రతిబింబిస్తాయి."ఈ భాగస్వామ్యం భాగంగా, వేదాంగ్ మరియు ఖుషి "గుడ్ లైఫ్ కోసం ప్రత్యేకంగా రూపొందించిన" అనే ఆరోఓ కొత్త ప్రచారంలో పాల్గొంటారు. ఈ ప్రచారం, న్యూ యార్క్ లో చిత్రీకరించబడింది, బ్రాండ్ యొక్క సంప్రదాయాలను ఘనంగా ఆరాధిస్తూ, ఆధునికతను కూడా ప్రదర్శిస్తుంది. ఈ భాగస్వామ్యం ద్వారా, ఆరోఓ తన పాత వారసత్వంతో సహా కొత్త తరాన్ని చేరుకుంటుంది

## హైదరాబాద్‌లో ఆసుస్ 7వ ఎక్స్‌క్లూసివ్ స్టోర్ ప్రారంభం




తైవాన్‌కు చెందిన ప్రముఖ టెక్ కంపెనీ ఆసుస్, దేశవ్యాప్తంగా తన రిటైల్ వ్యాప్తిని బలోపేతం చేయడానికి భాగంగా హైదరాబాద్‌లో 350 చదరపు అడుగుల విస్తీర్ణంలో 7వ ఎక్స్‌క్లూసివ్ స్టోర్‌ను ప్రారంభించింది. ఈ స్టోర్‌లో వివోబుక్, జెన్‌బుక్, ఆర్‌ఓజి ల్యాప్‌టాప్లు, గేమింగ్ డెస్క్‌టాప్లు, ఆల్-ఇన్-వన్ డెస్క్‌టాప్లు మరియు యాక్సెసరీస్ వంటి ఫ్లాగ్‌షిప్ ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయి. జిగ్నేష్ భవ్సార్, నేషనల్ సేల్స్ మేనేజర్, ఆసుస్ భారతదేశం ప్రకారం, తెలంగాణ ముఖ్యమైన మార్కెట్ కావడంతో ఈ స్టోర్ వినియోగదారులకు అత్యాధునిక టెక్నాలజీ అనుభవాన్ని అందించడంలో కీలకంగా ఉంటుంది. కొత్త స్టోర్ అడ్రస్: ఆసుస్ ఎక్స్‌క్లూజివ్ స్టోర్ - కంప్యూటర్ ప్లానెట్, నం. 16, 2701/6/10, మలక్‌పేట్ రోడ్, చెర్మాస్ పక్కన, ఆనంద్ నగర్ కాలనీ, న్యూ మలక్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ -500036.

## మారుతి సుజుకి కార్ల్లు కాశ్మీర్ రైల్వే



మారుతి సుజుకి సంస్థ దేశంలో తొలిసారిగా భారత రైల్వే ద్వారా కార్లను కాశ్మీర్ లోని అనంతనాగ్ రైల్వే టెర్మినల్‌కు రవాణా చేసింది. మానేసార్‌లోని ప్లాంట్ రైల్వే సైడింగ్ నుంచి మొదలైన ప్రయాణంలో 100కిపైగా బ్రెజ్జా, డిజైర్, వాగన్ ఆర్, ఎస్-ప్రెసో వంటి వాహనాలు 850 కిలోమీటర్ల దూరం వెళ్లి చేరాయి. ప్రపంచంలోనే అత్యున్నత చీనాబ్ నదిపై రైల్వే వంతెన దాటిన ఈ రైలు, రవాణాను సులభతరం చేసి ప్రాంత అభివృద్ధికి తోడ్పడుతోంది. రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ మరియు మారుతి సుజుకి సీఈవో హిసాషి టాకుచి ఈ ప్రయాణం ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందన్నారు.

## 270+ నగరాల్లో అమెజాన్ ఫ్రెష్ విస్తరణ



అమెజాన్ ఇండియా అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సందర్భంగా అమెజాన్ ఫ్రెష్ సేవను 270కి పైగా నగరాల్లో విస్తరించింది, అందులో తెలంగాణలో అదిలాబాద్, వరంగల్ కూడా ఉన్నాయి. ఈ సేవ ద్వారా 40,000 పైగా తాజా పండ్లు, కూరగాయలు, కిరాణా సరుకులు, గృహోపయోగ వస్తువులు 2 గంటల్లో డెలివరీగా అందుబాటులో ఉంటాయి. గత రెండు సంవత్సరాల్లో అమెజాన్ ఫ్రెష్ 4.5 రెట్లు విస్తరించి, వినియోగదారులకు సౌకర్యవంతమైన ఆన్లైన్ షాపింగ్ అనుభవాన్ని కలిగిస్తోంది. దేశవ్యాప్తంగా 13,000 కు పైగా రైతులతో భాగస్వామ్యం చేసి నాణ్యతా నియంత్రణలో అత్యంత జాగ్రత్తలు తీసుకుంటూ సేవలను అందిస్తోంది. ఫెస్టివల్ సీజన్లో వినియోగదారులకు ప్రత్యేక తగ్గింపులు, క్యాష్ బ్యాక్ ఆఫర్లు కూడా లభిస్తున్నాయి.

## క్యాప్రి హౌసింగ్ హైదరాబాద్‌లో పరిధి విస్తరణ



క్యాప్రి గ్లోబల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తన తొలి ప్రాంతీయ కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించి, తెలంగాణలో తమ విస్తరణ ప్రణాళికను అధికారికంగా ప్రారంభించింది. సోమాజిగూడ ప్రాంతంలో స్థాపించబడిన ఈ కార్యాలయం 2,100 చదరపు అడుగుల విస్తీర్ణంతో రాష్ట్రంలో తమ ప్రాప్యతను పెంచడానికి కీలక కేంద్రంగా పనిచేస్తుంది. కరీంనగర్, వరంగల్ లో రెండు శాఖలతో పాటు, త్వరలో ఐదు ఇతర శాఖలను కూడా తెరవడం ద్వారా క్యాప్రి, రాష్ట్రంలో సులభ ఆర్థిక సాయం అందించి, సుమారు 28 లక్షల కొత్త ఇళ్ల అవసరాన్ని తీర్చేందుకు సన్నద్ధమవుతోంది. కంపెనీ, అప్రతిష్ఠిత ఆదాయ కుటుంబాలకు అనుకూలమైన క్రెడిట్ పరిష్కారాలతో లక్ష్య సాధన చేయాలని కట్టుబడి ఉందని మునీష్ జైన్ వెల్లడించారు.

## సామ్‌సంగ్ పంజాబ్‌లో విపత్తు సహాయ కార్యక్రమం ప్రారంభం



సామ్‌సంగ్ ఇండియా పంజాబ్‌లో ఇటీవల వచ్చిన వరదల కారణంగా బాధితులకు తక్షణ సహాయం అందించడానికి 'డిజాస్టర్ రిలీఫ్ %ఱ% కేర్ ప్రోగ్రామ్' ను ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా బాధిత ప్రాంతాల్లో క్యాంపులు ఏర్పాటు చేసి, నీటిలో మునిగిన స్మార్ట్‌ఫోన్లు, వాషింగ్ మెషీన్లు, ఫ్రిజ్‌లు వంటి దెబ్బతిన్న గృహోపకరణాల మరమ్మతులకు వేగవంతమైన సేవలను అందిస్తారు. పంజాబ్ సహా దేశంలోని ఇతర ప్రధాన నగరాల్లో కూడా తగిన సదుపాయాలు ఏర్పాటు చేసి, ఆపత్కాలంలో సమగ్ర సహాయం అందించేందుకు సామ్‌సంగ్ సన్నద్ధమైంది. కంపెనీ, గతంలో కేరళ, మహారాష్ట్ర, శ్రీనగర్ వంటి ప్రాంతాల్లో నిర్వహించిన సహాయక కార్యక్రమాలతో తన కస్టమర్ల పట్ల వంతెనగా నిలుస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా సామ్‌సంగ్, సాంకేతికతతో పాటు సామాజిక బాధ్యతలోనూ అగ్రగామిగా నిలవాలని నిరూపిస్తోంది.

### ఏఎమ్/ఎన్ఎస్ భారతదేశం కొత్త ఆప్టిగల్‌ప్రైమ్ ను జమ్మూ - కాశ్మీర్‌లో ప్రవేశపెట్టింది

ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా (ఏఎమ్/ఎన్ఎస్ ఇండియా) యూరోపియన్ ప్రమాణాలకు అనుగుణంగా, అధిక ప్రతిఘటన కలిగిన ఆప్టిగల్‌ప్రైమ్ అనే రంగు తుడిచిన స్టీల్‌ను జమ్మూ %ఱ% కాశ్మీర్‌లో ప్రారంభించింది. ఈ ఉత్పత్తి, పొడవైన వర్షకాలం, కఠిన శీతల వాతావరణం, ఫ్రీజ్-థా సైకిల్స్ వంటి భారీ పరిస్థితులను ఎదుర్కొనేలా రూపొందించబడింది. సాధారణ తుడిచే కవరింగ్‌లతో పోలిస్తే మూడు రెట్లు ఎక్కువ రొగడం నిరోధకత కలిగిన ఈ స్టీల్‌కి 15 సంవత్సరాల వారంటీ ఉంటుంది. అతి నాణ్యత గల ఆరుగురు ప్రత్యేక వేరియంట్లలో లభ్యమయ్యే ఈ ఉత్పత్తి, పర్యావరణ అనుకూలంగా తయారవుతూ, సుసంవత్సర నిర్మాణాలకు అనుకూలంగా ఉంటుంది. ఏఎమ్/ఎన్ఎస్ ఇండియా దీనిని పూణే లో తయారుచేస్తూ, ప్రాంతీయ మరియు పెద్ద స్థాయి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు సరఫరా చేస్తోంది. ఈ ద్వారా జమ్మూ %ఱ% కాశ్మీర్ ప్రాంతంలో నాణ్యత కలిగిన స్టీల్ సరఫరాదారుగా ఏఎమ్/ఎన్ఎస్ ఇండియా ముందుంచుకుంది.

### ఐఎస్బి హైదరాబాద్, ఎస్బిఐ లైఫ్ ఐడియేషన్ఎక్స్2.0 ఫైనలిస్ట్ గా నిలిచింది



ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐడియేషన్ఎక్స్ 2.0 పోటీలో ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్బి), హైదరాబాద్ టీమ్ సెమీఫైనల్‌లో విజయం సాధించి, గ్రాండ్ ఫైనలేకు అర్హత పొందింది. దేశ వ్యాప్తంగా 3,500 కంటే ఎక్కువ బి-స్కూల్స్ నుంచి 40 టీమ్స్ పాల్గొన్న ఈ పోటీలో ఐఎస్బి, గ్లిమ్ చెన్నైలో జరిగిన సెమీఫైనల్‌లో అత్యున్నత ప్రదర్శన ఇచ్చింది. ఐఎస్బి టీమ్ సభ్యులు %-% మెహుల్ చుగ్, అయుష్ చౌబే, కిష్మిష్ సక్సేనా ఫైనల్ 8లో చోటు సంపాదించారు. ఎస్బిఐ లైఫ్ అధికారి రవీంద్ర శర్మ మాట్లాడుతూ యువతలో ఇన్నోవేషన్ మరియు డిజిటల్ ఆలోచనలతో భారతదేశంలో బీమా విస్తరణను పెంచడం ముఖ్యమని, ఈ కార్యక్రమం 2047 నాటికి 'ఇన్సూరెన్స్ ఫర్ ఆల్' లక్ష్యం సాధించడంలో కీలకమని పేర్కొన్నారు. ఐడియేషన్ఎక్స్2.0 ద్వారా ఎస్బిఐ లైఫ్ యువ ప్రతిభను ప్రోత్సహిస్తూ భారతీయ బీమా రంగంలో నూతన ఆవిష్కరణలకు దారితీస్తోంది.

### సన్‌బర్న్ 2026లో అబుధాబీలో అంతర్జాతీయ ప్రాంగణం ప్రారంభం




ఇండియాలో 18 సంవత్సరాలుగా ఈడీఎమ్ సంగీత సంస్కృతిని రూపుదిద్దుకున్న సన్‌బర్న్ ఫెస్టివల్ 2026లో అబుధాబీలో తన మొదటి అంతర్జాతీయ ఎడిషన్‌తో ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తోంది. భారతీయ సాంస్కృతిక ఎగుమతిగా ఈ ప్రఖ్యాత పండుగ, బుక్‌మైషో మరియు మధ్యప్రాచ్య ప్రముఖ లైవ్ ఈవెంట్ సంస్థ ఎథారా తో కలిసి, భారత్ మరియు యూఏఈలో ఒకేసారి జరుగుతుంది. రెండు దేశాలలోని అభిమానులకు సింక్రనైజ్డ్ మ్యూజిక్ అనుభవాన్ని అందించడంతో పాటుగా, ఇది ఆసియా మరియు మధ్యప్రాచ్యంలో ఈడీఎమ్ సాంస్కృతిక శక్తిగా మారేందుకు దోహదపడుతుంది.



"సృజనాత్మకత అంటే తెలివితేటలు ఆనందించడం." - ఆల్బర్ట్ ఐన్‌స్టీన్



"మీరు ఉన్న చోట, మీకు ఉన్నదానితో మీరు చేయగలిగినది చేయండి." - %థియోడర్ రూజ్‌వెల్ట్



"ఉత్తమ మార్గం ఎల్లప్పుడూ ద్వారానే బయటపడుతుంది." రాబర్ట్ ఫ్రాస్ట్

# నవంబరు 22 కంటే ముందే బిహార్ అసెంబ్లీ పోల్స్

- పోలింగ్‌ను ఛట్ పూజలా సెలబ్రేట్ చేసుకోవాలి
- చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ప్రకటన




న్యూఢిల్లీ : బిహార్ అసెంబ్లీ గడువు నవంబరు 22న ముగుస్తుందని, అంతకంటే ముందే రాష్ట్రంలో ఎన్నికలు నిర్వహిస్తామని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ప్రకటించారు. బిహార్లో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్ ) ప్రక్రియను ఈ ఏడాది జూన్ 24న ప్రారంభించి, నిర్ణీత గడువుతేదీలోగా పూర్తి చేశామని ఆయన వెల్లడించారు. ఆదివారం పాట్నాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జ్ఞానేశ్ కుమార్ మాట్లాడారు. తొలిసారిగా బూత్ లెవల్ అధికారుల (బీఎల్ఓ)కు కూడా తాము ట్రైనింగ్ ఇప్పించామని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహణలో విరామం ఎరుగకుండా పనిచేసిన బీఎల్ఓలకు మానసిక మోటివేషన్ కోసం గౌరవ భత్యాన్ని చెల్లించామని ఆయన వెల్లడించారు. ఓటరు జాబితాలను శుభ్రం చేయడంలో బీఎల్ఓలు కీలక పాత్ర పోషించారన్నారు. తమ పని ద్వారా 90,217 మంది బీఎల్ఓలు ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను నిర్వహించే విషయంలో యావత్ దేశానికి ఒక ఉదాహరణగా నిలిచారని జ్ఞానేష్ కుమార్ కొనియాడారు. ప్రజాస్వామ్యం దిశగా బాట ఎలా ఉంటుందో ఈ ప్రపంచానికి చూపించిన ఘనత బిహార్లోని వైశాలి జిల్లాకు దక్కిందన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేసినందుకు ఓటర్లు అందరికీ సీఈసీ అభినందనలు తెలిపారు.

**ఎన్నికలకు ముందు ఎస్ఐఆర్ నిర్వహణ చట్టపరం :** సీఈసీ "బిహార్లో అసెంబ్లీ ఎన్నికల తర్వాతే ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను నిర్వహించాలని కొందరు వాదించారు. అలా మాట్లాడటం సరికాదు. ప్రతీ ఎన్నికకు ముందుగానే ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్వహించాలని ప్రజా ప్రాతినిధ్య చట్టం చెబుతోంది. మేం చట్టపరంగానే ముందుకు పోయాం. రాష్ట్రంలో ఎస్ఐఆర్ను నిర్వహించాం" అని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ స్పష్టం చేశారు.

**గత రెండు రోజులుగా రాష్ట్రంలోనే ఈసీ సమీక్షలు :** ఎస్ఐఆర్ను విజయవంతం చేసిన స్ఫూర్తినే త్వరలో రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లోనూ కనబర్చాలని బిహార్ ప్రజలకు జ్ఞానేశ్ కుమార్ పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యపు పండుగలుగా పేరొందిన పోలింగ్ తేదీలను ఛట్ పూజా మహోత్సవాల్లా ఉత్సాహంగా సెలబ్రేట్ చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు తప్పకుండా ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. బిహార్లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయని, వీటిలో ఎస్టీలకు 2, ఎస్సీలకు 38 రిజర్వ్ అయ్యాయని ఆయన చెప్పారు. ఎన్నికల సంఘం మొత్తం టీమ్ గత రెండు రోజులుగా రాష్ట్రంలోనే ఉందన్నారు. ఎన్నికల ఏర్పాట్ల అంశంపై బిహార్ పోలీసులు, దర్యాప్తు సంస్థలు, నోడల్ అధికారులతో ఈసీ అధికారులు సమీక్షా సమావేశాలు నిర్వహించారని ఆయన పేర్కొన్నారు.

**మాక్ పోల్స్ను పోలింగ్ ఏజెంట్లు స్వయంగా చూడాలి :** "ఎన్నికల్లో పారదర్శకత కోసం మాక్ పోల్స్ను నిర్వహించడం తప్పనిసరి. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనున్న అభ్యర్థులంతా వారి పరిధిలోని పోలింగ్ బూత్లకు పోలింగ్ ఏజెంట్లను నామినేట్ చేయాలి. ఓటింగ్ ప్రారంభం కావడానికి ముందే పోలింగ్ బూత్లకు పోలింగ్ ఏజెంట్లు చేరుకోవాలి. మాక్ పోల్స్ను ఆ ఏజెంట్లు స్వయంగా చూడాలి. పోలింగ్ బూత్లో ఓటింగ్ ప్రక్రియ ముగిశాక అక్కడున్న ప్రిసైడింగ్ అధికారి నుంచి ఫామ్ 17సీని పొందాలి" అని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ సూచించారు.

**ఇంటి నంబరు గురించి బెంగ వద్దు :** "సొంత ఇళ్లు లేని వారు లేదా స్థానిక సంస్థ నుంచి ఇంకా ఇంటి నంబరును పొందని వారు తమ సమీపంలోని ఏదైనా ఒక ఇంటి నంబరును ఇవ్వొచ్చు. లేదంటే ఇంటి నంబరు స్థానంలో జీరో రాయొచ్చు. దీని గురించి ఓటర్లు బెంగపడాల్సిన అవసరం లేదు. అర్హులైన వారు ఓటుహక్కును కోల్పోయారనే ఆందోళన ఉన్నా, అనర్హులైన వారికి ఓటుహక్కును ఇచ్చారనే అభ్యంతరం ఉన్నా లేవనెత్తే, క్లెయిమ్ చేసే అవకాశం అన్ని రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లకు ఉంది. అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల దాఖలు చివరితేదీకి 10 రోజుల ముందు వరకు ఈ అంశంపై వారు స్థానిక ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ల (ఈఆర్ఓ)కు సమాచారాన్ని ఇవ్వొచ్చు. వీటికి ఈఆర్ఓలు సత్వరం పరిష్కారాన్ని చూపిస్తారు. ఇంకా టైం మిగిలే ఉంది. దీన్ని రాజకీయ పార్టీలు సక్రమంగా వాడుకోవచ్చు. బిహార్లో 1.60 లక్షల మందికిపైగా బూత్ లెవల్ ఏజెంట్లను రాజకీయ పార్టీలే నామినేట్ చేశాయి. ఎన్నికల నామినేషన్ల ఘట్టం ముగిసినప్పటి నుంచి పోలింగ్ ముగిసే వరకు ఓటర్ల జాబితా ఫ్రీజ్ అవుతుంది" అని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు.

**ప్రతి జిల్లాకు ఒక వ్యయ పరిశీలకుడిఆనియామకం :** "ఎన్నికల వ్యయాలకు సంబంధించిన మార్గదర్శకాలను మేం జారీ చేస్తాం. దీన్ని పర్యవేక్షించేందుకు ప్రతి జిల్లాకు ఒక వ్యయ పరిశీలకుడిని నియమిస్తాం. రెవెన్యూ సర్వీసులకు చెందిన అధికారికి ఈ బాధ్యతలను అప్పగిస్తాం. వ్యయ పరిశీలకులే అందరు అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల ఖాతాలను పర్యవేక్షిస్తారు. అందరు అభ్యర్థులు ఈసీ రూల్స్ను ఫాలో కావాల్సిందే. ఒకవేళ ఎవరైనా అభ్యర్థికి క్రిమినల్ రికార్డు ఉంటే వార్తాపత్రికల ద్వారా ఆ సమాచారాన్ని ప్రజలకు తెలియపర్చాలి" అని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ చెప్పారు.

# నేపాల్‌లో వరదల బీభత్సం

- కురుస్తున్న భారీ వర్షాలు పొటెత్తుతున్న నదులు
- విరిగిపడ్డ . కొండచరియలు ప్రాణాలు పోగొట్టుకున్న 60 మంది

ఖాట్మండ్ : నేపాల్లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వరదలు పొటెత్తుతున్నాయి. కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ప్రమాదంలో నేపాల్లో 43 మంది ప్రాణాలు కోల్పోయారు. భారత్ సరిహద్దులో మరో 20 మంది మృతి చెందారు. మొత్తంగా వరదల ప్రభావానికి 60 మంది మృతి చెందినట్లు ఆదివారం అధికారులు వెల్లడించాయి. శుక్రవారం నుంచి నేపాల్లో భారీ వర్షాలు కురవడంతో నదులు ఉప్పొంగుతున్నాయి. అనేక ప్రాంతాలు నీటమునిగాయి. పలు ప్రాంతాల్లో రోడ్లు తెగిపోయాయి, మరికొన్ని చోట్ల వంతెనలు కొట్టుకుపోయాయి. నేపాల్లోని ఇలాం జిల్లాలో కొండచరియలు విరిగిపడి ఏకంగా 37 మంది చెందారు. రాత్రి భారీగా వర్షాలు కురవడంతో కొండచరియలు విరిగిపడ్డాయని అక్కడి జిల్లా అధికారి సునీతా నేపాల్ తెలిపారు. అనేక రోడ్లు బ్లాక్ అయ్యాయని.. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు రాజధాని ఖట్మాండ్లో కూడా వర్షాల ధాటికి నదులు పొంగిపోర్లుతున్నాయి. అక్కడి స్థానికులను భద్రతా సిబ్బంది హెలికాప్టర్లు, మోటార్ బోట్లతో సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇక నేపాల్ సరిహద్దు ప్రాంతమైన పశ్చిమ బెంగాల్లోని డార్జిలింగ్ జిల్లాలో వరదల ప్రభావానికి 20 మంది మృతి చెందారు. రాత్రి భారీగా వర్షాలు కురవడంతో వరదలు పోటెత్తాయి. కొండచరియలు విరిగిపడ్డాయి. అనేక ఇళ్లు ధ్వంసమయ్యాయి. ఇక్కడ కూడా ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. నేపాల్లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వరదలు పొటెత్తుతున్నాయి. కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ప్రమాదంలో నేపాల్లో 43 మంది ప్రాణాలు కోల్పోయారు. భారత్ సరిహద్దులో మరో 20 మంది మృతి చెందారు. నేపాల్లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వరదలు పొటెత్తుతున్నాయి. కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ప్రమాదంలో నేపాల్లో 43 మంది ప్రాణాలు కోల్పోయారు. భారత్ సరిహద్దులో మరో 20 మంది మృతి చెందారు. మొత్తంగా వరదల ప్రభావానికి 60 మంది మృతి చెందినట్లు ఆదివారం అధికారులు వెల్లడించాయి. శుక్రవారం నుంచి నేపాల్లో భారీ వర్షాలు కురవడంతో నదులు ఉప్పొంగుతున్నాయి. అనేక ప్రాంతాలు నీటమునిగాయి. పలు ప్రాంతాల్లో రోడ్లు తెగిపోయాయి, మరికొన్ని చోట్ల వంతెనలు కొట్టుకుపోయాయి. నేపాల్లోని ఇలాం జిల్లాలో కొండచరియలు విరిగిపడి ఏకంగా 37 మంది చెందారు. రాత్రి భారీగా వర్షాలు కురవడంతో కొండచరియలు విరిగిపడ్డాయని అక్కడి జిల్లా అధికారి సునీతా



నేపాల్ తెలిపారు. అనేక రోడ్లు బ్లాక్ అయ్యాయని.. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు రాజధాని ఖట్మాండ్లో కూడా వర్షాల ధాటికి నదులు పొంగిపోర్లుతున్నాయి. అక్కడి స్థానికులను భద్రతా సిబ్బంది హెలికాప్టర్లు, మోటార్ బోట్లతో సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇక నేపాల్ సరిహద్దు ప్రాంతమైన పశ్చిమ బెంగాల్లోని డార్జిలింగ్ జిల్లాలో వరదల ప్రభావానికి 20 మంది మృతి చెందారు. రాత్రి భారీగా వర్షాలు కురవడంతో వరదలు పోటెత్తాయి. కొండచరియలు విరిగిపడ్డాయి. అనేక ఇళ్లు ధ్వంసమయ్యాయి. ఇక్కడ కూడా ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# సంబంధాలను నాశనం చేస్తున్న అమెరికా

## అమెరికా ఆధిపత్యం సహించం పుతిన్ వార్నింగ్



మాస్కో: రష్యా-ఉక్రెయిన్ యుద్ధం రోజురోజుకు తీవ్రతరం అవుతుంది కానీ, ముగింపు దిశగా అడుగులు మాత్రం పడటం లేదు. తాజా ఈ యుద్ధంలోకి అమెరికా సూపర్ వెపన్ ఎంట్రీ ఇస్తుందనే వార్తలు తెగ హల్చల్ చేస్తున్నాయి. తాజాగా ఈ వెపన్పై, అమెరికా తీరుపై రష్యా అధ్యక్షుడు పుతిన్ వార్నింగ్ ఇచ్చారు. అమెరికా-రష్యా సంబంధాలను పూర్తిగా నాశనం చేస్తుంది రష్యా లోపల సుదూర దాడులు చేయడానికి ఉక్రెయిన్కు అమెరికా టోమాహక్ క్షిపణులను అందిస్తే, ఇది మాస్కో-వాషింగ్టన్ల మధ్య సంబంధాలను పూర్తిగా నాశనం చేస్తుందని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ హెచ్చరించారు. అలాస్కాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్ మధ్య శిఖరాగ్ర సమావేశం జరిగి రెండు నెలల కన్నా తక్కువ సమయం మాత్రమే గడిచింది. ఈ నేపథ్యంలో తాజాగా పరిణామాల మధ్య మాస్కో-కీవ్ల మధ్య శాంతి అనేది మరింత దూరంగా ఉన్నట్లు కనిపిస్తున్నాయి. ఉక్రెయిన్లో రష్యన్ దళాలు ముందుకు సాగుతూనే ఉన్నాయి, రష్యన్ డ్రోన్లు నాటో భూభాగంలోకి ప్రవేశించినట్లు పలు నివేదికలు తెలిపాయి. రష్యా లోపల దాడులు చేసే అవకాశాన్ని ఇప్పుడు అమెరికా బహిరంగంగా పరిశీలిస్తోందని సమాచారం. శాంతి కోసం మధ్యవర్తిత్వం చేయడంలో పుతిన్ అసమర్థతపై ఇటీవల ట్రంప్ నిరాశ వ్యక్తం చేశారు. ట్రంప్ మాట్లాడుతూ.. ఉక్రెయిన్ను లొంగదీసుకోవడంలో విఫలమైన "కాగితపు పులి" అని రష్యాను అభివర్ణించారు.

**ఉక్రెయిన్కు అమెరికా టోమాహాక్ క్షిపణులు :** రష్యాలోకి లోతుగా, మాస్కో వరకు కూడా దాడి చేయడానికి అనువైన లాంగ్ రేంజ్ టోమాహాక్ క్షిపణుల కోసం ఉక్రెయిన్ చేసిన అభ్యర్థనను వాషింగ్టన్ పరిశీలిస్తోందని అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి. వాన్స్ గత నెలలో అన్నారు. అయితే దీనిపై తుది నిర్ణయం తీసుకున్నారా లేదా అనేది అస్పష్టంగా ఉంది. "ఇది మన సంబంధాన్ని నాశనం చేస్తుంది, ఇది జరిగితే, మన సంబంధాలు పూర్తిగా నాశనమవుతాయి లేదా కనీసం వాటిలో ఇటీవల కనిపించిన సానుకూల సంకేతాలు పూర్తిగా పోతాయి" అని పుతిన్ ఆదివారం రష్యా టీవీ ఛానెల్లో జర్నలిస్ట్ పావెల్ జరుబిను ఇచ్చిన ఇంటర్వ్యూలో అన్నారు. ఒక రకంగా ఆయన రష్యా వేదికగా అమెరికాకు వార్నింగ్ ఇచ్చారని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. అగ్రరాజ్యం తన సూపర్ వెపన్ను ఉక్రెయిన్కు ఇవ్వకుండా చూడటానికి పుతిన్ ఈ రకంగా చేస్తున్నట్లు తెలిపారు. రష్యా అధ్యక్షుడి వార్నింగ్ను అగ్రరాజ్యం పట్టించుకుంటుందా లేదా అనేది వేచి చూడాలని చెబుతున్నారు.

# దండకారణ్యంలో చీలిక? విప్లవమా? విరమనా?

- మావోయిస్టుల్లో భిన్నాభిప్రాయాలు
- సాయుధ పోరాటమే మార్గమని ఒకరు..ఆయుధాలు వదిలేయడమే మంచిదని మరొకరు



హైదరాబాద్: దండకారణ్య మావోయిస్టు పార్టీ లో చీలిక వచ్చిందా? సాయుధ పోరాటమే మార్గమని ఒకరు..ఆయుధాలు వదిలేయడమే మంచిదని మరొకరు వాదిస్తున్న సమయంలో మావోయిస్టుల్లో చీలిక తప్పదా? అంటే అవుననే సమాధానం వస్తోంది. విప్లవోద్యమంలో ముందుకు సాగాలా? ఆయుధాలు వదిలేయాలా? అన్న విషయంపై మావోయిస్టు పార్టీలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ఆయుధ విరమణ అంశంపై కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ మాత్రమే తన వైఖరిని వ్యక్తం చేశారు. అయితే తాజాగా నార్త్ బస్తర్, గడ్చిరోలి ప్రాంత కమిటీలు కూడా అభయ్ అభిప్రాయానికి అనుగుణంగా విడుదల చేసిన ప్రకటనలు మావోయిస్టు పార్టీ నాయకత్వంలో నెలకొన్న అభిప్రాయ బేధాలను తేటతెల్లం చేస్తున్నాయి. అభయ్, జగన్ ల భిన్నాభిప్రాయం : కేంద్ర ప్రభుత్వం వచ్చే ఏడాది మార్చి 30 నాటికి మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా ఆపరేషన్ "కగార్"తో దండకారణ్య జోన్ లో విరుచుకుపడుతోంది. ఇటీవల కాలంలో జరుగుతున్న ఎన్ కౌంటర్లు కేంద్ర కమిటీ అస్థిత్వాన్ని ప్రశ్నిస్తున్నాయి. సుధీర్ఘ కాలంగా అజ్ఞాతంలో ఉన్న ముఖ్య నాయకులు మరణిస్తున్నారు. అందులోనూ కేంద్ర కమిటీ ప్రధానకార్యదర్శితో పాటు పలువురు కేంద్ర కమటీ నాయకులు మరణించారు. ఈ క్రమంలోనే ఆయుధ విరమణ అంశం గురించి చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. కేంద్ర కమిటీ కార్యదర్శి నంబల్ల కేశవరావు అలియాస్ బసవరాజ్ ఎన్ కౌంటర్ కు ముందు కూడా ఈ విషయంపై చర్చ జరిగినట్టుగా అభయ్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఆయుధాల తాత్కాలిక విరమణకే మొగ్గు చూపినట్టుగా ఆయన వెల్లడించారు. అయితే మొదట అభయ్ విడుదల చేసిన ప్రకటనలో కేంద్ర కమిటీ చర్చ గురించి ప్రస్తావించకుండా తాత్కాలిక ఆయుధ విరమణకు అనుకూలంగా ఉన్నట్టుగా ఆయన చేసిన కామెంట్స్ చర్చనీయంశంగా మారాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ మరో లేఖను విడుదల చేస్తూ అభయ్ ప్రకటన ఆయన వ్యక్తిగతమన్నారు. అలా బహిరంగ ప్రకటన చేయడం సరికాదని, అంతర్గతంగా చర్చించాల్సిన విషయాన్ని ఓపెన్ గా చెప్పడాన్ని జగన్ తప్పుబడుతూ లేఖ రాశారు. ఇందుకు స్పందనగా అభయ్ కూడా ఘాటుగానే స్పందించారు. కేంద్ర కమిటీ చర్చతో పాటు పార్టీ డాక్యుమెంట్లను జగన్ చదవాలన్నారు. తాను చేసింది కేంద్ర కమిటీ అభిప్రాయమేనని అభయ్ స్పష్టం చేస్తూ మరో లేఖ విడుదల చేశారు. అభయ్ కి

**మద్దతుగా మరో రెండు లేఖలు :** ఇదిలా ఉండగానే తాజాగా విడుదల అయిన మరో రెండు లేఖలు సరికొత్త చర్చకు దారి తీశాయి. నార్త్ బస్తర్ డివిజన్ కమిటీ ప్రతినిధి సుఖ్ దేవ్ కౌడో ఆయుధ విరమణ నిర్ణయాన్ని స్వాగతించారు. సోనూదాదా అలియాస్ అభయ్ కి మద్దతుగా నిలవాలని ఆయన తన లేఖలో కోరారు. నంబళ్ల కేశవరావు చేసిన శాంతి చర్చల ప్రతిపాదనకు రూపేష్ కూడా మద్దతిచ్చారని వెల్లడించారు. నిర్బంధం తీవ్రంగా పెరిగిన నేపథ్యంలో చాలా మంది ఉద్యమాన్ని వదిలి వెళ్లిపోతున్న తీరు కూడా ఆందోళన కల్గిస్తోందని గడ్చిరోలి డివిజన్ కమిటీ ప్రతినిధి కలంసాయి వేలడి, 10 కంపెనీ కమాండర్ నిఖిల్, సాంకేతిక విభాగం ఇంఛార్జి మేనులు విడుదల చేసిన మరో ప్రకటనలో వెల్లడించారు. ఆశించిన రీతిలో విప్లవోద్యమం ఉధృతి పెంచుకోలేకపోతున్నామని వారు తమ లేఖలో అభిప్రాయ పడ్డారు. ప్రతికూల పరిస్థితుల్లో బలహీనపడుతున్న ఈ సమయంలో ఆయుధ విరమణ నిర్ణయాన్ని స్వాగతించాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. అన్ని వర్గాల ప్రజలు తమ నిర్ణయానికి సానుకూలతను వ్యక్తం చేయాలని కోరడం విశేషం. కొన్ని నెలల వ్యవధిలోనే ఎనిమిది మంది కేంద్ర కమిటీ సభ్యులను కోల్పోయామని, 20 మంది వరకు రాష్ట్ర కమిటీ బాధ్యులను కూడా కోల్పోయామని ఆందోళన వ్యక్తం చేశారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తాత్కాలిక ఆయుధ విరమణకు సుముఖంగా ఉన్నామని వారు ప్రకటించడం గమనార్హం.

**పార్టీలో చీలిక?**

కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ ప్రకటనకు అనుగుణంగా ఉత్తర బస్తర్, గడ్చిరోలి డివిజన్ కమిటీలు కూడా సానుకూలత వ్యక్తం చేయడంతో మావోయిస్టు పార్టీలో ఏం జరుగుతుందన్న చర్చ మొదలైంది. ఉద్యమం ఎటువైపు వెలుతుందన్నదే విషయం ప్రశ్నార్థకంగా మారింది. ఈ క్రమంలోనే పార్టీ ముఖ్య నేతలు అభయ్, ఆశన్నతో పాటు భారీ ఎత్తున పార్టీ ముఖ్య నాయకులు జనజీవన స్రవంతిలో కలుస్తున్నారన్న ప్రచారం కూడా ఊపందుకుంది. అయితే తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తున్న జగన్ తో పాటు బడే దామోదర్, కంకణాల రాజిరెడ్డి అలీయాస్ వెంకటేష్ వంటి నాయకులు మాత్రం సాయుధ పోరుతోనే ముందుకు సాగాలన్న అభిప్రాయం వ్యక్తం చేసినట్టుగా ప్రచారం సాగుంతోంది. ఈ నేఫథ్యంలో కేంద్ర కమిటీలో అత్యంత సీనియర్ నాయకులు అయిన అభయ్, ఆశన్నల నేతృత్వంలో పార్టీ ముఖ్యనేతలు బాహ్య ప్రపంచంలోకి అడుగు పెడతారా లేక తమ పంథా మార్చుకుని వేరు కుంపటి పెడతారా అన్న విషయంపై మాత్రం స్పష్టత రాలేదు. ఒకవేళ అభయ్ బయటకు వస్తే పార్టీలో చీలిక తప్పదన్న ప్రచారం సాగుతోంది.

**జనజీవన స్రవంతిలోకి ముఖ్యనేతలు :** చత్తీస్ గడ్, మహారాష్ట్ర, ఒడిషా రాష్ట్రాల్లో విస్తరించిన దండకారణ్య అటవీ ప్రాంతంలో తాజాగా నెలకొన్న పరిణామాలు మావోయిస్టు పార్టీలో చీలిక మొదలైందన్న చర్చ సాగుతోంది. దండకారణ్య అటవీ ప్రాంతంలో రెండు దశాబ్దాలుగా క్రాంతి కారీ జనతన్ సర్కార్ పేరిట సమాంతర ప్రభుత్వాన్ని నిర్వహిస్తున్న మావోయిస్టు పార్టీ నిర్బంధం ఎక్కువవడంతో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటుంది. దీంతో పార్టీ కీలక నాయకుల్లో కూడా అభిప్రాయబేధాలు పొడసూపడం విప్లవోద్యమంపై తీవ్రమైన ప్రభావం పడుతోంది. ఫ్రంటల్ ఆర్గనైజేషన్స్ ప్రతినిధులు కూడా ఈ అంశంపై ఆచితూచి వ్యవహరిస్తున్నారు. అయితే మావోయిస్టులు ఆయుధాలు వదిలి జనజీవన స్రవంతిలో కలుస్తున్నారన్న వార్తను పలువురు జీర్ణించుకోలేకపోతున్నారు.

# భూటాన్‌ను ముంచెత్తిన వరదలు..సహాయచర్యల్లో భారత సైన్యం



ఖాట్మండ్ : కొద్ది రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండడంతో పొరుగుదేశం భూటాన్లో వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. నదీ పరివాహ ప్రాంతాల్లో ఆకస్మిక వరదల కారణంగా వేలమంది ప్రజలు వరదల్లో చిక్కుకున్నారు. దీంతో అక్కడి ప్రజలకు సహాయం అందించేందుకు భారత సైన్యం రంగంలోకి దిగింది. భూటాన్ అధికారులు, భారత సైనికులు సంయుక్తంగా చేపట్టిన సహాయక చర్యల్లో భాగంగా వరద ప్రభావిత ప్రాంతాల్లో చిక్కుకున్న భూటాన్ ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. భారీ వర్షాలు కురుస్తుండడం వల్ల వల్ల ప్రతికూల వాతావరణం కారణంగా బాధితులను తరలిస్తున్న భూటాన్ హెలికాప్టర్ పని చేయకపోవడంతో ఆ దేశం భారత్ను అత్యవసరం సాయం కోరిందని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. వెంటనే స్పందించిన భారత్ సైన్యం వరద ప్రభావిత ప్రాంతాల్లో చిక్కుకున్న కార్మికులను సురక్షితంగా తరలించి.. వారికి తక్షణ వైద్య సహాయం అందేలా రెండు హెలికాప్టర్లను మోహరించిందని తెలిపాయి. మరోవైపు నేపాల్ లోనూ భారీ వర్షాలు కురుస్తుండడంతో తూర్పు నేపాల్లో శనివారం రాత్రి కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో 14 మంది ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో ప్రజలు గాయపడ్డారు. నేపాల్లో నెలకొన్న ప్రకృతి విపత్తుపై భారత ప్రధాని నరేంద్ర మోదీ వారికి తక్షణ వైద్య సహాయం అందేలా రెండు హెలికాప్టర్లను మోహరించిందని తెలిపాయి. మరోవైపు దీంతో అక్కడి ప్రజలకు సహాయం అందించేందుకు భారత సైన్యం రంగంలోకి దిగింది. భూటాన్ అధికారులు, భారత సైనికులు సంయుక్తంగా చేపట్టిన సహాయక చర్యల్లో భాగంగా వరద ప్రభావిత ప్రాంతాల్లో చిక్కుకున్న భూటాన్ ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. భారీ వర్షాలు కురుస్తుండడం నేపాల్ లోనూ భారీ వర్షాలు కురుస్తుండడంతో తూర్పు నేపాల్లో శనివారం రాత్రి కొండచరియలు విరిగిపడ్డాయి. ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో భారత్.. నేపాల్ ప్రజలకు అండగా ఉంటుందని.. అక్కడి ప్రజలకు అవసరమైన సహాయం అందించడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.

# హమాస్ ఆయుధాలను వదిలేస్తుంది

## మనదే విజయం నెతన్యాహు ధీమా



గాజా : హమాస్- ఇజ్రాయెల్ యుద్ధం ముగింపు దిశగా గాజాలోని బలగాల ఉపసంహరణకు ఇజ్రాయెల్ అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు దేశ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. సులభమైనా..కఠినమైనా హమాస్ను నిరాయుధీకరించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. త్వరలో ఇజ్రాయెల్ విజయం సాధిస్తుందని.. హమాస్ వద్ద ఉన్న తమ పౌరులు విడుదలై తిరిగి తమ దేశానికి చేరుకుంటారని అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. హమాస్ చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నట్లు గాజా నుంచి ఇజ్రాయెల్ పూర్తిగా తమ బలగాలను ఉపసంహరించుకోదని నెతన్యాహు అన్నారు. ట్రంప్ ప్రణాళికలోని తొలి దశ అమలు చేయడానికి తాము సిద్ధమవుతున్నామని.. రెండో దశలో దౌత్యపరంగా లేదా సైనిక శక్తితో హమాస్ను నిరాయుధీకరిస్తామన్నారు. ఈ విషయంలో ఇంకా ఆలస్యం చేయడాన్ని ట్రంప్ అంగీకరించరని పేర్కొన్నారు. సోమవారం ఈజిప్టులో ఇజ్రాయెల్-హమాస్ల మధ్య పరోక్ష చర్చలు జరగనున్న నేపథ్యంలో తమ వద్ద ఉన్న వారిని కూడా త్వరలో విడుదల చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. యుద్ధం ముగింపునకు సంబంధించి ట్రంప్ ప్రణాళికలపై హమాస్ సానుకూలంగా స్పందించిన సంగతి తెలిసిందే. బందీల విడుదల, గాజా పాలనను తాత్కాలిక ప్రభుత్వానికి అప్పగించేందుకు సిద్ధమేనని వెల్లడించింది. అయితే, మరికొన్నింటిపై చర్చలు జరపాలని కోరింది. దీన్ని ట్రంప్ కూడా స్వాగతించారు. ఈ క్రమంలోనే గాజాపై బాంబు దాడులు చేయొద్దంటూ ఇజ్రాయెల్కు సూచించారు. అయినప్పటికీ ఇజ్రాయెల్ శనివారం మళ్లీ గాజాపై దాడులకు పాల్పడింది. తాజాగా ఈ విషయంపై అమెరికా అధ్యక్షుడు స్పందిస్తూ కీలక ప్రకటన చేశారు. గాజాలోని బలగాల ఉపసంహరణకు ఇజ్రాయెల్ అంగీకరించిందని.. హమాస్ కూడా దీన్ని అంగీకరిస్తే తక్షణమే కాల్పుల విరమణ అమల్లోకి వస్తుందన్నారు. ఈ నేపథ్యంలో నెతన్యాహు ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

# కోళ్లు.. గొర్రెల వివరాలు అడగవద్దు

## కులగణనపై కన్నడ డిప్యూటీ సింఎం వ్యాఖ్యలు



బెంగళూరు: కర్ణాటక ప్రభుత్వం చేపట్టిన కులగణన పూర్తి కావడానికి ఇంకా మూడు రోజులే మిగిలి ఉండడంతో.. అధికారులు సర్వేను మరింత వేగవంతం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కులగణనకు వెళ్లే అధికారులకు ముందే తాను పలు సూచనలు చేసినట్లు తెలిపారు. ప్రజలను వారికి ఎన్ని కోళ్లు, గొర్రెలు, మేకలున్నాయి? ఎంత బంగారం ఉందనే వ్యక్తిగత ప్రశ్నలు, వివరాలు అడగవద్దని సూచించానన్నారు. సర్వే చేస్తున్న సమయంలో ప్రజలు పంచుకోలేని వ్యక్తిగత ప్రశ్నలు అడిగవద్దని చెప్పినట్లు తెలిపారు. కానీ సర్వే నిర్వహించే అధికారులు స్వతంత్ర కమిషన్కు చెందిన వారు కాబట్టి..ఆ సమయానికి వారు ఏమి చేస్తున్నారో తెలియదన్నారు. రూ.420 కోట్ల అంచనా వ్యయంతో నిర్వహిస్తున్న ఈ సర్వే లో 60 ప్రశ్నల ప్రశ్నాపత్రం ఉందని..అందులో అడిగే అన్ని ప్రశ్నలకు ప్రజలు కచ్చితంగా సమాధానాలు ఇవ్వాల్సిన అవసరం లేదని శివకుమార్ అన్నారు. సమాధానం చెప్పడం ఇష్టంలేకపోతే అధికారులు వారిని బలవంతం చేయకూడదని కోర్టు సైతం పేర్కొన్నట్లు తెలిపారు. సర్వేకు సంబంధించిన అభ్యంతరాలను, ఖర్చును ప్రస్తావిస్తూ, ఎవరు ఎన్ని అభ్యంతరాలు వ్యక్తం చేసినా కులగణనను పూర్తి చేస్తామన్నారు.

**విమానంలో కో పైలట్గా భాజపా ఎంపీ!**

2015లో కర్ణాటక వెనకబడినవర్గాల కమిషన్ జస్టిస్ కాంతరాజ నేతృత్వంలో కులగణన చేపట్టగా, ఈ డేటా ఆధారంగా కె.జయప్రకాశ్ హెగ్డే నేతృత్వంలో పూర్తిస్థాయి నివేదిక తయారుచేసి గతేడాది సర్కారుకు సమర్పించిన విషయం తెలిసిందే. కులగణన, ఆర్థిక, సామాజిక సమీక్షపై రూపొందించిన ఈ నివేదికను కర్ణాటక సర్కారు గతంలోనే ఆమోదించింది. నిపుణులు రూపొందించిన ఈ నివేదికపై భిన్నాభిప్రాయాలు, పలు వర్గాల నుంచి ఆందోళనలు వ్యక్తమవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో మరోసారి కులగణనను చేపట్టింది. సెప్టెంబరు 22న ప్రారంభమైన ఈ సర్వే అక్టోబర్ 7న ముగియనుంది.

# ఎక్కడున్నా మనమంతా హిందువులమే

## సింధీ క్యాంప్‌లో ఆర్ఎస్ ఎస్ చీఫ్ కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ: చాలా మంది సింధీలు పాకిస్థాన్కు వెళ్లలేదని.. మనమంతా అవిభక్త భారతదేశం అని గుర్తించుకోవాలని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ వ్యాఖ్యానించారు. సత్నాలో సింధీ క్యాంప్ గురుద్వారా ప్రారంభోత్సవానికి హాజరైన ఆయన బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగించారు. "ఈ రోజు మనం మనల్ని మనం భిన్నంగా పిలుచుకుంటాం.. కానీ మనం ఏ మతం లేదా భాషతో అనుబంధం కలిగి ఉన్నా.. నిజం ఏమిటంటే మనమందరం ఒకటే.. మనమంతా హిందువులమే." అని వ్యాఖ్యానించారు. "చాలా మంది సింధీ సోదరులు ఇక్కడ కూర్చున్నారు. నేను చాలా సంతోషంగా ఉన్నాను. వారు పాకిస్థాన్కు వెళ్లలేదు. వారు అవిభక్త భారతదేశంలో ఉన్నారు. పరిస్థితులు ఆ ఇంటి నుంచి ఇక్కడికి పంపాయి. ఎందుకంటే ఆ ఇల్లు-ఈ ఇల్లు భిన్నంగా లేవు. భారతదేశం మొత్తం అంతా ఒకే ఇల్లు. కానీ ఎవరో మన ఇంటిలోని వస్తువులు దొంగిలించారు. వారు దానిని ఆక్రమించారు. రేపు దానిని మనం తిరిగి తీసుకోవాలి. అందువల్ల మనం అవిభక్త భారతదేశం అని గుర్తుంచుకోవాలి." అని పేర్కొన్నారు. "తెలివైన బ్రిటీషర్లు మనతో పోరాడి పాలించారు. మన ఆధ్యాత్మిక మనస్సాక్షిని లాక్కొని మనకు భౌతికమైన వస్తువులను ఇచ్చారు. అప్పటి నుంచి ఒకరికొకరు భిన్నంగా భావించాం. కొన్నిసార్లు తమను తాము హిందువులుగా భావించని వ్యక్తులు విదేశాలకు వెళతారు. అయినప్పటికీ ప్రపంచం వారిని హిందువులుగానే పిలుస్తుంది. ఇది వారిని ఆశ్చర్యపరుస్తుంది. ఎందుకంటే వారు అలా గుర్తించబడకుండా ఉండటానికి తమ వంత ప్రయత్నం చేస్తారు. కానీ నిజం ఏమిటంటే వారు హిందువులే." అని ఆయన చెప్పుకొచ్చారు.

# మళ్లీ కలుసుకున్న ఠాక్రే సోదరులు



ముంబై: ముంబైలో ఆదివారం నాడు జరిగిన ఈవెంట్లో ఠాక్రే సోదరులు మరోసారి కలుసుకున్నారు. శివసేన యూబీటీ అధ్యక్షుడు ఉద్ధవ్ ఠాక్రే , మహారాష్ట్ర నవనిర్మాణ సేన వ్యవస్థాపకుడు రాజ్ ఠాక్రే ముంబైలో జరిగిన సంజయ్ రౌత్ మనవడి నామకరణోత్సవానికి హాజరయ్యారు. సోదరులిద్దరూ ఆప్యాయంగా పలకరించుకున్నారు. త్వరలో మహారాష్ట్రలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో శివసేన యూబీటీ-ఎంఎన్ఎస్ కలిసి పోటీ చేయనున్నాయనే ఊహాగానాల నేపథ్యంలో ఠాక్రే సోదరులు మరోసారి సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఉద్ధవ్ ఠాక్రే, రాజ్ ఠాక్రే, ఆదిత్య ఠాక్రే, ఉద్ధవ్ శివసేన నేతలు అనిల్ దేశాయ్, మిలింద్ నార్వేకర్ సందడిగా నామకరణోత్సవంలో పాల్గొన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



"మీకు ఏమి జరుగుతుందో కాదు, దానికి మీరు ఎలా స్పందిస్తారనేది ముఖ్యం."
- ఎపిక్టెటస్



"కొన్నిసార్లు ప్రశ్నలు సంక్లిష్టంగా ఉంటాయి మరియు సమాధానాలు సరళంగా ఉంటాయి."
- డాక్టర్ స్యూస్



"విజయం సాధారణంగా దాని కోసం వెతకడానికి చాలా బిజీగా ఉన్నవారికే వస్తుంది."
- హెన్రీ డేవిడ్ థోరియా

అడ్డుకుంటే ఖబడ్దార్

# బీసీలకు వాటా ఇవ్వాల్సిందే

● స్థానిక సంస్థల్లో 40% రిజర్వేషన్లు దక్కించుకోవాల్సిందే ● సుప్రీంలో ప్రభుత్వం బలమైన వాదన వినిపించాలి ● బడుగు బలహీన వర్గాల హక్కులు కాపాడాలి ● అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చినపుడు 50 శాతం సీలింగ్ గుర్తుకు రాలేదా? ● బి.సి రిజర్వేషన్లు ఇచ్చేటప్పుడు 50 శాతం సీలింగ్ గుర్తుకు రాలేద ● బిసి అఖిలపక్ష సమావేశంలో పలువురు వక్తల డిమాండ్ ● మంత్రి వాకటి శ్రీహరి బీసీ నేత ఎంపీ ఆర్ కృష్ణయ్య మాజీ గవర్నర్ ● దత్తాత్రేయతో పాటు మాజీ మంత్రులు మాజీ స్పీకర్‌తో పాటు హాజరైన పలువురు నేతలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఏది ఏమైనా స్థానిక సంస్థ ఎన్నికలలో బిసి రిజర్వేషన్లు 42 శాతం దక్కించుకుందాం. బీసీ సంఘాల బీసీ అఖిలపక్ష ప్రజా ప్రతినిధుల రౌండ్ టేబుల్ సమావేశం నిర్ణయం పిలుపు..ఇచ్చింది. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో మంత్రి వాల్కడీ శ్రీహరి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాజీ ఎంపీ వి హనుమంతరావు మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, గంగుల కమలాకర్ మాజీ స్పీకర్ మధుసూదనా చారి తో పాటు పలువురు ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏదేమైనా, ఎంతవరకైనా తెగిద్దాం. బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు దక్కించుకుందాం. ఎంతవరకైనా తెగించి పోరాడుదాం అంటూ పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పిలుపునిచ్చారు. నేడు హైదరాబాదులో అఖిల పక్ష పార్టీల ప్రజాప్రతినిధులు, ప్రముఖ నాయకులు, బీసీ సంఘం నాయకులు సమావేశమై సుప్రీంకోర్టు - హైకోర్టులలో బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా వేసిన కేసులపై భవిష్యత్తు కార్యచరణ పై చర్చించారు..సుప్రీంకోర్టు - హైకోర్టులలో వేసిన కేసులను ఎదుర్కోవడానికి ప్రముఖ అడ్వకేట్లను నియమించి పోరాడాలి. హైకోర్టులో వెంటనే కేసులు వేయాలని నిర్ణయించారు. సుప్రీంకోర్టులో వేసిన కేసుల్లో అన్ని రాజకీయ పార్టీలు ఇంప్లీడు కేసులు వేయాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రముఖులైన సీనియర్ అడ్వకేట్లను నియమించి కేసును వాదించాలని కోరారు.బీసీలు ఎన్నో పోరాటాలు ఉద్యమాలు చేసిన తర్వాత 42 శాతం రిజర్వేషన్లు సాధించాం. ప్రభుత్వం స్పందించి జీవో నెంబర్ 9 జారీ చేశారు. దీని ప్రకారం ఎన్నికలు జరపడానికి రాజీలేని పోరాటం చేసి దీన్ని కాపాడుకుందాం. ఈ 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత, న్యాయబద్ధత, రాజ్యాంగబద్ధత ఉంది. చాలామంది కొందరు రిజర్వేషన్లు గిట్టని దీనికి 50 శాతం సీలింగ్ ఉందని చెప్పి ప్రజలలో ప్రచారం చేస్తున్నారు. లేకలేక బీసీ ప్రజలకు న్యాయమైన వాటా వస్తుందంటే కొందరు కోర్టుకు పోయి అడ్డుకోవడానికి కుట్రలు చేస్తున్నారు. దీన్ని గట్టిగా ప్రతిఘండిస్తున్నామని హెచ్చరించారు. అగ్రకులాలు 50 శాతం సీలింగ్ లేదు. ఒక బి.సి. లేకే సీలింగ్ యని ప్రశ్నించారు.సమాజంలో ఏ వర్గం వారు కూడా బీసీ రిజర్వేషన్లు వ్యతిరేకించరాదని విజ్ఞప్తి చేస్తున్నాము. బీసీలు అగ్రకులాలు వందల సంవత్సరాలుగా కలిసి జీవిస్తున్నాము. ఒక సంప్రదాయంతో సోదర భావంతో బ్రతుకుతున్నాము. బీసీలు పోరాడి పోరాడి సాధించుకున్న రిజర్వేషన్ ను వ్యతిరేకిస్తే తగిన గుణపాఠం నేర్పుతామన్నారు.గతంలో 1990లో మండల కమిషన్ ఉద్యమం సందర్భంగా రిజర్వేషన్లను వ్యతిరేకించిన వారికి ఏ గతి పట్టిందో ఒకసారి చరిత్ర చూసుకోవాలి. రిజర్వేషన్లను వ్యతిరేకించే వారిని తరిమి తరిమి కొట్టారు. గ్రామాలలో కూడా రిజర్వేషన్లను వ్యతిరేకించే వారిని తరిమి తరిమి గ్రామాల నుంచి వెళ్ళగొట్టారు. అనవసరంగా రిజర్వేషన్లు వ్యతిరేకించి గ్రామాలలో శాంతియుత వాతావరణం చెడగొట్టొద్దు అన్నారు. ఇప్పుడు స్థానిక సంస్థలలో బీసీలకు ఇచ్చిన షన్లకు రాజ్యాంగబద్ధ, చట్టబద్ధత, న్యాయబద్ధత ఉంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-0-6 ప్రకారం రిజర్వేషన్లు యించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. అలాగే అసెంబ్లీలో బీసీ బిల్లు చట్టం చేశారు. జనాభా లెక్కలు తీసి న్యాయ బద్ధం చేశారు. గతంలో సుప్రీంకోర్టు అనేకసార్లు తీర్పులలో జనాభా లెక్కలు ఉంటే దాని ప్రకారం రిజర్వేషన్లు సించవచ్చని తీర్పు చెప్పారు. అన్ని కోణాలలో పెంపుదలకు మద్దతు ఉంది.రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-%ణ%6 ప్రకారం స్థానిక సంస్థలోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగ అధికారం ఇచ్చింది కావున అసెంబ్లీ చట్టం చేశారు జీవో తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు ఏమైనా న్యాయపరమైన సమస్యలు వస్తే సుప్రీంకోర్టుకు ఏ కోర్టుకు ఎవరైనా వెళ్లిన బీసీల, కేసులు గెలిచే అవకాశం ఉంది ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి అసెంబ్లీ చట్టం చేశారు అలాగే సుప్రీంకోర్టు అగ్ర కులకు 10శాతం రిజర్వేషన్లు పెట్టినప్పుడు కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది. పైగా ఇందిరా సహానీ కేసులో ఎంపరికల్ డాటా ఉంటే 50% సీలింగ్ ను అధిగమించవచ్చునని సుప్రీం కోర్టు అభిప్రాయం కూడా ఉన్నది. ఇప్పుడు అన్ని కోణాల్లో చూస్తే కేసు గెలిచే అవకాశం ఉంది. చట్ట ప్రకారము, న్యాయప్రకారము రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు కావున సుప్రీంకోర్టులో కేసు గెలుస్తుంది. ఎందుకంటే రిజర్వేషన్లు పెంచడానికి న్యాయపరమైన చట్టపరమైన రాజ్యాంగపరమైన అవరోధాలు ఏమీ లేవు కేసు బలంగాయుంది. రిజర్వేషన్లు పెంచడానికి కులాల వారీగా లెక్కలు తీశారు. అసెంబ్లీలో చట్టం చేశారు.ముఖ్యంగా అగ్రకులాల సోదరులు కొందరు రిజర్వేషన్ వ్యతిరేకులు దీనిని పాజిటివ్ గా ఆలోచించి మద్దతు ఇవ్వాలి. ఇది ప్రజాస్వామ్య దేశం. ఏ సామాజిక వర్గానికి వారి, వారి జనాభా ప్రకారం విద్యా, ఉద్యోగ రంగాలలో వాటా ఇవ్వాలి. ఎస్సీ, ఎస్టీ వారి జనాభా ప్రకారం విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో వాటా ఉంది. కానీ బీసీలకు ఇంతకాలం లేదు. ఇప్పుడు బీసీల జనాభా 56శాతం ఉంటే 42శాతం రిజర్వేషన్లు ఇచ్చారు. జనాభా కంటే తక్కువ ఇచ్చారు. అగ్రకులాల జనాభా 6శాతం యుంటే 10శాతం రిజర్వేషన్లు ఇచ్చారు. జనాభాకు మించి రిజర్వేషన్లు ఇచ్చారు. బీసీలకు ఇంకా అన్యాయం జరుగుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది. దీనిని కూడా ఓర్వక పోతే సహించేది లేదని హెచ్చరించారు. అగ్రకులాలకు రిజర్వేషన్లు ఇస్తే బీసీలు వ్యతిరేకించలేదు అని గుర్తు చేశారు.

## ఆర్టీసీ ఛార్జీల పెంపుదలను

### వెంటనే విరమించుకోవాలి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాదు - సికింద్రాబాదు జంట నగరాల్లో ఆర్టీసీ ఛార్జీలు మొదటి మూడు స్టేజీలకు రూ.5 లు, నాలుగవ స్టేజీకి రూ.10ల చొప్పున పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తూ, పెంచిన ఛార్జీలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నదని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొత్త డిపోలు, కొత్త ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటుకు రూ.392 కోట్లు ఖర్చు అవుతుందని, ఈ ఛార్జీలను పెంచుతున్నట్లు, అందుకు ప్రజలు సహకరించాలని ప్రభుత్వం చెప్పడం హాస్యాస్పదంగా వున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హైదరాబాదులో ఎలక్ట్రికల్ బస్సు చార్జీలను, బస్సు పాస్ చార్జీలను భారీగా పెంచింది. అలాగే పండగల పేరుతో ప్రజల నుండి 50 శాతం ప్రత్యేక చార్జీలు వసూలు చేస్తూనే ఉన్నారు. మౌలిక సదుపాయాలకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించకుండా ప్రజలపై మరోసారి అదనంగా భారాలు వేయడం సమంజసం కాదు. ఆర్టీసీలోనే కార్గో సేవలు కొనసాగాంచాలి.ఆర్టీసీ కార్గో సర్వీసులను ప్రైవేటీకరించడానికి ప్రయత్నిస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. కార్గో సేవలను ప్రైవేటీకరించాలనే ప్రయత్నాలను విరమించుకొని ఆర్టీసీలోనే కార్గోసేవలను కొనసాగిస్తూ ప్రజలకు మరింత అందుబాటులోకి తేవాలని, అవసరమైతే అదనపు సిబ్బందిని రిక్రూట్ చేసుకోవాలని సిపిఐ(ఎం) కోరుతున్నదన్నారు.

## ఔటర్ రింగ్ రోడ్డుపై ఏడు కార్లు ఢీ

### పలువురికి స్వల్ప గాయాలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాజేంద్రనగర్ ఔటర్ రింగ్ రోడ్డులో రోడ్డు ప్రమాదం జరిగింది. ఏడు కార్లు ఒకదానినొకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కార్లు దెబ్బతిన్నాయి. అందులోని ప్రయాణికులకు గాయాలయ్యాయి. కార్లలోని ప్రయాణికులతో పాటు ఇతర వాహనదారులు గాయపడ్డారు. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఈ ప్రమాదం ఆదివారం(అక్టోబర్ రాజేంద్రనగర్ నుంచి అప్పా జంక్షన్ వైపు వస్తుండగా జరిగింది.ఓ కారు డ్రైవర్ మితిమీరిన వేగంతో వెళ్లి ఒక్కసారి బ్రేక్ వేశాడు. దీంతో దాని వెనుక వస్తున్న ఏడుకార్లు వరుసగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కిలోమీటర్ల మేర భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.ప్రమాదంపై సమాచారం అందుకున్న ట్రాఫిక్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు ప్రారంభించారు. గాయపడిన వారిని అత్యవసర చికిత్స కోసం సమీప ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## మైనార్టీల అభివృద్ధే బీఆర్ఎస్ పార్టీ లక్ష్యం

### జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్పేట్ డివిజన్ సమావేశంలో వక్తలు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్పేట్ డివిజన్ సత్యా కాలనీలో మైనార్టీ సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ , ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశం డివిజన్ అధ్యక్షుడు దుర్గం ప్రదీప్ ఆధ్వర్యంలో, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఘౌస్ , చంద్ భాయ్ సమన్వయంతో నిర్వహించారు. ఈ సభలో నేతలు ట్లాడుతూ కె.సి.ఆర్ నాయకత్వంలో మైనార్టీ వర్గాల అభివృద్ధి కోసం చేపట్టిన శాదీ ముబారక్, రంజాన్ తోఫా, ఫీ రీయింబర్స్మెంట్, మౌలాలకు నెలకు రూ.5000 మంజూరు వంటి పథకాల ద్వారా మైనార్టీల ఆర్థిక, సామాజిక స్థితిగతుల్లో విప్లవాత్మక మార్పు చోటుచేసుకుందని వివరించారు. సత్యా కాలనీ ప్రాంత ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి పూర్తి సహకారం అందిస్తామని నేతలు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే విష్ణు వర్ధన్ రెడ్డి , చార్మినార్ నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ తరఫున పోటీ చేసిన సలాహుద్దీన్ లోధీ , బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సోహైల్ ఖాన్ , మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ మసిఉల్లా ఖాన్ , ముఠా జైసింహా తదితరులు పాల్గొన్నారు.




## ఆర్టీసీ బస్సు ఛార్జీల పెంపు భారాన్ని

● పేదలపై రుద్దడం సరికాదు ● ఒక్క స్టేజీ దాటితే రూ.10 అదనపు చార్జీలా ? ● సామాన్యులు, నిత్యం పని చేసుకుంటేనే బతికేవారి పరిస్థితి ఏం కావాలి ? ● తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. రూప్ సింగ్ నాయక్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో సిటీ బస్సు చార్జీల పెంపు నిర్ణయాన్ని విమరించుకోవాలని తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. రూప్ సింగ్ నాయక్ డిమాండ్ చేశారు బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు మహిళలకు ఉచిత బస్సు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. బస్సుల సంఖ్యను గణనీయంగా తగ్గించి.. బస్సు ప్రయాణాన్ని ఇబ్బందికరంగా మార్చేసింది.. బస్సుల సంఖ్యను పెంచడాన్ని పక్కన పెట్టి చార్జీల భారాన్ని భారీగా పెంచేసింది. పండుగల పేరుతో ప్రజలపై అదనపు చార్జీల భారాన్ని మోపిన రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం పండుగ ముగియగానే సిటీలో చార్జీలను భారీగా పెంచింది. ఒక్క స్టేజీ దాటితే రూ.10 అదనపు చార్జీ అంటే సామాన్యులు, నిత్యం పని చేసుకుంటేనే బతికేవారి పరిస్థితి ఏం కావాలి?ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేదే సామాన్యులు, పేద, మధ్య తరగతి ప్రజలు.. వారిపై ఇంతలా చార్జీల భారం మోపడం సరికాదు.. ప్రజలకు ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పిన కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిన తర్వాత అన్ని చార్జీలు పెంచి పేదల నడ్డి విరుస్తోందని మండిపడ్డారు రేవంత్ రెడ్డి గారి తప్పుడు విధానాలతో తెలంగాణ రాష్ట్రం అతలాకుతలం అవుతోందని.. ఇప్పుడు చార్జీల పెంపుతో సామాన్యులు మరిన్ని ఇబ్బందుల పాలవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. చార్జీల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకుంటే ప్రజల భాగస్వామ్యంతో తెలంగాణ జాగృతి పక్షాన ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈవిలేకరుల సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ రావు, యువ జాగృతి అధ్యక్షుడు శివారెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పాండురంగారెడ్డి, నాయకులు సత్యనారాయణ, జితేందర్, రవి రాథోడ్, పాలె నిష, కిషన్ నాయక్, కళ్యాణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భాజపా, కాంగ్రెస్ రెండు పార్టీలు తెలంగాణకు శత్రువులే

● చోటా భాయ్, బడే భాయ్ ఇద్దరిదీ ఒకే తీరు ● బీజేపీ పార్టీ వల్ల రాష్టానికి కూడా లాభం లేదు ● బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు ధ్వజం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మోసగించడం, దోచుకోవడంలో కాంగ్రెస్, భాజపా దొందూ దొందేనని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్రావు విమర్శించారు. ఒక పార్టీది మోస చరిత్ర, మరో పార్టీది ద్రోహ చరిత్ర అన్నారు. చోటా భాయ్, బడే భాయ్ ఇద్దరిదీ ఒకే తీరు అని విమర్శించారు. సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండల భాజపా నేతలు హరీశ్రావు సమక్షంలో భారత రాష్ట్ర సమితిలో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికల్లో సంగారెడ్డి జడ్పీ స్థానం తమ పార్టీదే అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో గులాబీ జెండా ఎగురుతుందని చెప్పారు. భాజపా, కాంగ్రెస్ రెండు పార్టీలు తెలంగాణకు శత్రువులే అని పేర్కొన్నారు. "8 మంది ఎంపీలను గెలిపించారన్న కృతజ్ఞత కూడా భాజపాకు లేదు. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలే కేంద్రానికి ప్రాధాన్యం. జీఎస్టీ పెంచింది మీరే.. తగ్గించినట్లు డ్రామాలు ఆడుతున్నది మీరే. తెలంగాణకు కేసీఆర్, భారత రాష్ట్ర సమితినే శ్రీరామరక్ష. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్, భాజపాకు బుద్ధి చెప్పాలి" అని హరీశ్రావు అన్నారు.బీజెపి పార్టీ వల్ల రాష్ట్రానికి కూడా లాభం లేదు ముక్కు ముఖం తెలియకున్నా, ఏనాడు ప్రజల కోసం పోరాటం చేయకున్నా 8 మంది బీజేపీ ఎంపీలను ఈ రాష్ట్రంలో గెలిపించారని వారి వల్ల రాష్ట్రానికి కూడా లాభం లేదని హరీష్ రావు ఆరోపించారు. గెలిచిన 8 మంది బీజేపీ ఎంపీలు రాష్ట్రంలో యూరియా దొరక్కుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతంగానికి కనీసం 8 యూరియా బస్తాలు కూడా ఇప్పించలేకపోయారు . తెలంగాణలో 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్న తెలంగాణకు ఒక మెడికల్ కాలేజీ రాదు కొత్త జిల్లాలకు ఒక నవోదయ పాఠశాల రాదు తెలంగాణ రాష్ట్ర ప్రజల ప్రయోజనాల గురించి నరేంద్ర మోడీని అడగాలంటే బిజెపి ఎంపీలకు లాగులు తడుస్తున్నాయి 8 మంది బీజేపీ ఎంపీలవల్ల తెలంగాణ రాష్ట్రానికి జరిగింది శూన్యం. తెలంగాణ రాష్ట్రానికి బిజెపి వల్ల ఒరిగేదేమీ లేదని ప్రజల్లో బిజెపి పార్టీపై భ్రమలు తొలగిపోతున్నాయి తెలంగాణ రాష్ట్రం నుండి వివిధ టాక్స్ ల ద్వార కేంద్రానికి సుమారు 10 లక్షల కోట్లు కడతా ఉంటే కేంద్రం తెలంగాణకు ఇస్తున్నది 4 లక్షల కోట్లు మాత్రమే తెలంగాణ రాష్ట్రం నుండి వసూలు చేసిన టాక్స్ లలో సుమారు 6 లక్షల కోట్లు ఇతర రాష్ట్రాల్లో నరేంద్ర మోడీ ఇష్టం వచ్చినట్లు ఖర్చు పెడుతున్నాడు దీనిపై మాట్లాడకుండా బిజెపి ఎంపీల నోర్లు ఎందుకు మూగబోయినాయి. బిజెపి ఎంపీలు దీనికి సమాధానం చెప్పాలి స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బిజెపి చేస్తున్న మోసాన్ని ప్రజలకు అర్థం అయ్యేలా వివరించాలి బిజెపి పార్టీ నుండి ఒక ఎంపీ పో ఒక జడ్పిటిసి గెలిస్తే తెలంగాణ రాష్ట్రానికి వచ్చే ప్రయోజనం లేదు టిఆర్ఎస్ పార్టీ నుండి ఎంపీపీలు జెడ్పిటిసిలు గెలిపించి మాకు బలాన్ని ఇచ్చినట్లయితే కేటీఆర్ గారు హరీష్ రావు గారు ప్రజల పక్షాన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పై గట్టిగా పోరాడుతారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల కాలంలో ప్రజల పక్షాన అసెంబ్లీలో కానీ బయట కానీ బిజెపి ఎమ్మెల్యేలు ఎంపీలు ఈ ప్రభుత్వంపై ఏనాడైనా పోరాటం చేసినారా? కానీ టిఆర్ఎస్ పార్టీ నుండి కేటీఆర్ హరీష్ రావు ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చే దాకా గట్టిగా పోరాడుతున్నారు ఏనాడైనా ఎన్నటికైనా తెలంగాణకు టిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ శ్రీరామరక్ష బిజెపికి ఓటు వేసినట్లయితే ఆ ఓటు మురిగిపోతుంది ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన పరువు అయన తీసుకుంటూ ఈ రాష్ట్రం పరువును కూడా తీస్తున్నాడు నేను ఎక్కడికి వెళ్ళినా రూపాయి అప్పు పుట్టట్లేదు నన్ను చూస్తే ఢిల్లీలో దొంగను చూసినట్టు చూస్తున్నారని ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడవచ్చునా ఇటువంటి వ్యక్తి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా అవసరమా? తెలంగాణ ఆడబిడ్డలకు రెండు చీరలు ఇస్తానని అన్నాడు. ఆ చీరలు ఇవ్వ శతనైత లేదు కానీ లక్షల కోట్లతో ఫ్యూచర్ సిటీ కడతాడంట అమెరికా చేస్తానని బుడ్డర్ ఖాన్ మాటలు మాట్లాడుతున్నారు ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల అనేక రోడ్లు బ్రిడ్జిలు దెబ్బతిన్నాయి, పంటలు నష్టపోయాయి, వాటిని బాగు చేయ వీలు కాదు కానీ లక్ష కోట్లతో మూసీ నది బాగు చేస్తాడట ప్రజలందరి దీనిని అర్థం చేసుకోవాలి ఎల్లారెడ్డి నియోజకవర్గంలో దెబ్బతిన రోడ్లు బ్రిడ్జిలు బాగు చేయడానికి, పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వడానికి డబ్బులు ఇస్తే దానిలో రేవంత్ రెడ్డికి కమిషన్ రాదు. అదే లక్ష కోట్లతో మూసినది బాగు చేస్తే, నాలుగు లక్షల కోట్లతో ఫోర్త్ సిటీ లేదా ఫ్యూచర్ సిటీ కడితే అక్కడ భూములు అమ్ముకొని కమిషన్లు దండుకోవచ్చు మూటలు నింపుకోవచ్చు, ఇది రేవంత్ రెడ్డి తీరు మహిళలకు 2500, వృద్ధులకు పెన్షన్ 4000 ఇస్తేనో రేవంత్ రెడ్డికి కమిషన్ రాదు కాబట్టి హామీలు అమలు చేయడం లేదు. కానీ మూసినది బాగు కోసం, ఫోర్త్ సిటీ కోసం లక్షల కోట్లు ఖర్చుపెట్టి కమిషన్లు దండుకొని ప్రయత్నం చేస్తున్నాడు ఆయన రియల్ ఎస్టేట్ దందాల కోసం ఈ రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకోవడానికే రేవంత్ రెడ్డి పాలనా చేస్తున్నాడు రేవంత్ రెడ్డి ప్రజా పాలన పేరిట తెలంగాణ రాష్ట్రంలో చేస్తున్న అరాచక పాలనను అడుగడుగునా ప్రశ్నిస్తూ కేటీఆర్ గారు హరీష్ రావు గారు రేవంత్ రెడ్డికి నిద్ర లేకుండా చేస్తున్నారు కాబట్టి రేవంత్ రెడ్డి కేటీఆర్ హరీష్ రావులపై రక్ష పెంచుకున్నారు ఎలాగైనా వారిద్దరిని జైల్లో పెట్టినట్లయితే ఇక మిమ్మల్ని ప్రశ్నించేవారు ఉండరని అనుకుంటున్నాడు ఈ బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి మోసాలు అన్నిటిని ప్రజలకు చేరువయ్యేలా కార్యకర్తలు కృషి చేయాలి స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించే దిశగా ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని ఎమ్మెల్యే అన్నారు ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్న మా కార్యకర్తలపై స్థానిక ఎమ్మెల్యే కేసులు పెట్టిస్తున్నాడు మీరు పెట్టే కేసులకు ఊకదంపుడు బెదిరింపులకు ఇక్కడ ఎవరూ భయపడరు. మా కార్యకర్తలను కేసులతో వేధిస్తే ఇక్కడ వేదికపై ఉన్న జిల్లా నాయకత్వం అవసరమైతే హరీష్ రావు అందరం వచ్చి ఆ కార్యకర్తకు అండగా నిలబడతాం ఇవాళ ఎల్లారెడ్డి నియోజకవర్గంలోనైతే నేమి ఆర్మూర్ బాల్కొండ రూరల్ నియోజకవర్గంలో ఉమ్మడి జిల్లాలో మక్కా పంట చేతికి వచ్చింది ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక రైతులు ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు పంటను అమ్ముకొని తీవ్రంగా నష్టపోతున్నారు క్వింటాలకు వేయి రూపాయల చొప్పున ఎకరానికి సుమారు 30 వేల రూపాయలు రైతు నష్టపోతున్నాడు కనీస మద్దతు ధర క్వింటాల్కు 2400 ఉంది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు ధరకు అదనంగా మెరుగైన ధర కలిపి పంటను కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చింది నేను ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న మద్దతు ధర 2400కు అదనంగా 400 కలిపి క్వింటాలకు 2800 తో మక్క పంటను కొనుగోలు చేయాలి ప్రభుత్వమే ఊరురా మక్క కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుండి పంటను కొనుగోలు చేయాలి సోయా పంట కూడా చేతికి వచ్చింది. ప్రభుత్వం ఊరురా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు మద్దతు ధర 5,500 కు అదనంగా 500 కలిపి క్వింటాలకు 6000 తో సొయా పంట కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేస్తూన్న సీఎం రేవంత్రెడ్డికి హరీశ్రావు బహిరంగ లేఖ సీఎం రేవంత్రెడ్డికి హరీశ్రావు బహిరంగ లేఖ రాశారు. పీజీ వైద్య విద్య ప్రవేశాల్లో రిజర్వేషన్లు లేక రాష్ట్ర విద్యార్థులకు అన్యాయం జరిగిందని అందులో పేర్కొన్నారు. మేనేజ్మెంట్ కోటా సీట్లలో స్థానిక రిజర్వేషన్ కల్పించలేదన్నారు. దీంతో వందలాది విద్యార్థులు పీజీ సీట్లు కోల్పోతున్నారని వివరించారు. ఏపీలో మేనేజ్మెంట్ కోటా కింద 85 శాతం సీట్లు స్థానికులకే ఇస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ నిర్ణయ లోపంతో 450 పీజీ సీట్లు ఆల్ ఇండియా కోటాకు వెళ్తున్నాయని తెలిపారు. మేనేజ్మెంట్ కోటాలో 85 శాతం స్థానిక రిజర్వేషన్ తక్షణం అమలు చేయాలని.. ప్రస్తుతం విడుదల చేసిన పీజీ ప్రవేశాల నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కొత్త జీవో జారీ చేసి రాష్ట్ర విద్యార్థుల ప్రయోజనాలను కాపాడాలన్నారు.

వాహన ఛాలాన్లపై

## షాక్ ఇచ్చిన కేంద్రం

● నెలన్నర లోగానే ఛాలన్లు కట్టాలని షరతులు
● ఐదుకి మించి ఛాలన్లు పెండింగ్‌లో ఉండకుండా చూసుకోవాలి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ట్రాఫిక్ రూల్స్ బ్రేక్ చేసే వాహన దారులకు హెచ్చరిక. ట్రాఫిక్ రూల్స్ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే ఇకపై తగిన మూల్యం చెల్లించక తప్పదు. చలాన్ల చెల్లింపు విషయంలో కేంద్రం కీలక సవరణలను ప్రతిపాదించింది. దీని ప్రకారం.. 45 రోజుల్లోగా చలాన్లు కట్టాలి.. వాహనాలపై ఐదుకు మించి చలాన్లు ఉంటే ఏకంగా లైసెన్స్ సైతం రద్దు కావచ్చు. ఇకపై వాహనదారులు అప్రమత్తంగా ఉండాల్సిందే.వివరాల ప్రకారం.. సెంట్రల్ మోటారు వెహికిల్స్ రూల్స్-1989లో కేంద్ర రవాణాశాఖ ఈ కీలక సవరణలను ప్రతిపాదించింది. ఈ క్రమంలో చలాన్లపై చర్యల విషయమై కొత్తగా పలు కఠిన నిబంధనల్ని కేంద్ర రవాణాశాఖ తీసుకొచ్చింది. ఈ మేరకు డ్రాఫ్ట్ రూల్స్ నోటిఫికేషన్ను తాజాగా విడుదల చేసింది. చలాన్ల జారీ, చెల్లింపు, అప్పీల్ చేయడం వంటి అంశాలను డిజిటల్ మానిటరింగ్, ఆటోమేషన్ ఆధారంగా వేగవంతం చేయాలని తెలిపింది. నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనదారుకు సంబంధిత అధికారులు మూడురోజుల్లోగా ఎలక్ట్రానిక్ రూపంలో నోటీసు జారీ చేయాలని, ఫిజికల్ రూపంలో 15 రోజుల్లోగా నోటీసు పంపాలని స్పష్టం చేసింది.

**కొత్త రూల్స్ ప్రకారం..**

ఎంవీ(మోటారు వెహికిల్) యాక్టు ప్రకారం.. ఒక వాహనంపై ఐదు, అంతకంటే ఎక్కువ చలాన్లు ఉంటే.. డ్రైవింగ్ లైసెన్సును సంబంధిత అథార్టీ సస్పెండ్ చేసే అధికారం ఉంది.అంతేకాకుండా లైసెన్స్ విషయంలో ఇప్పటికే ఉన్న నిబంధనలు కూడా అలాగే కొనసాగుతాయి.కొత్త నిబంధనల ప్రకారం.. చలాన్ చెల్లింపు గడువును 45 రోజుల్లో కట్టాల్సిందే. ప్రస్తుతం 90 రోజుల్లోగా చలాన్ చెల్లించాలి.చలాన్ కట్టకపోతే వాహనాన్ని స్వాధీనం చేసుకునే అధికారం పోలీసులకు ఉంటుంది.ఒకవేళ చలాన్ల చెల్లింపు సకాలంలో జరగకపోతే.. సదరు వాహనంపై రవాణాశాఖ ఎలాంటి లావాదేవీలను అనుమతించదు.ఈ కారణంగా వాహనం అమ్మకం, కొనుగోలు వంటి జరగలేవు. లైసెన్సులో చిరునామా, పేరు మార్పుతోపాటు రెన్యువల్ కూడా కుదరదు.ప్రస్తుతం చలాన్లు వాహన యజమాని పేరుతో జారీ అవుతున్నాయి.కొత్త రూల్ ప్రకారం.. డ్రైవింగ్ చేస్తున్న సమయంలో యజమాని వాహనం నడపలేదని నిరూపిస్తే.. డ్రైవింగ్ చేసిన వ్యక్తి బాధ్యుడు అవుతారు.

**అభ్యంతరాల స్వీకరణ..**

కేంద్ర రవాణా శాఖ ప్రతిపాదించిన ముసాయిదా నిబంధనలపై అభ్యంతరాలు, సూచనలు ఉంటే ఢిల్లీలో రహదారి రవాణా మంత్రిత్వశాఖలోని అదనపు కార్యదర్శికి పంపవచ్చని కేంద్రం తెలిపింది.comments-morth@gov.in కు ఈ-మెయిల్ కూడా చేయవచ్చని సూచించింది.



బీసీ రిజర్వేషన్లు

## అడ్డుకుంటే రాష్ట్రంలో అగ్గి రాజేస్తం

● మాధవ రెడ్డి, గోపాల్ రెడ్డి బీసీ ద్రోహులు ● బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవడానికి రెడ్డి సంఘం ఉన్న అర్హత ఏంది ? ● బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంటున్న రెడ్డి సంఘం పై అఖిలపక్ష పార్టీలు తమ వైఖరి వెల్లడించాలి ● బీసీ రిజర్వేషన్లు రక్షించడం కోసం హైకోర్టు, సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తాం ● ఈనెల 7న పూలే అంబేద్కర్ విగ్రహాల వద్ద రాష్ట్ర వ్యాప్త నిరసనలు చేపడతాం ● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బీసీలకు న్యాయబద్ధంగా రావలసిన 42 శాతం రిజర్వేషన్లను రెడ్డి సంఘం పేరుతో మాధవరెడ్డి, గోపాల్ రెడ్డిలు అనేక కుట్రలు కుతంత్రాలతో అడ్డుకోవాలని చూస్తున్నారని, బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటే రాష్ట్రవ్యాప్తంగా బీసీలంతా అగ్గి రాజేస్తారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు ఈ మేరకు మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు బీసీ రిజర్వేషన్లు పెంచడం మూలంగా తెలంగాణ రాష్ట్రంలో ఏ సామాజిక వర్గానికి నష్టం లేనప్పటికీ బీసీ రిజర్వేషన్లను ఎలాగైనా అడ్డుకొని తీరాలని తెరవెనుక ఎంతోమంది అగ్రకుల శక్తులు కుటీల ప్రయత్నాలు మొదలు పెట్టారని అందులో భాగంగానే రెడ్డి జాగృతికి చెందిన మాధవరెడ్డి గోపాల్ రెడ్డి లను ముందు పెట్టి బీసీ రిజర్వేషన్లకు గండిగొట్టి బీసీలను రాజకీయంగా అణిచివేయాలని పథకం పన్నుతున్నారని ఆయన ఆరోపించారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు కామారెడ్డి డిక్లరేషన్లు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించినప్పుడు గానీ రాష్ట్రంలో కులగన చేసినప్పుడు గాని అసెంబ్లీలో బిల్లు పెట్టి చట్టం చేసినప్పుడు గాని ఎప్పుడూ నోరు ఎత్తని రెడ్డి సంఘం వారు తీరా 42 శాతం రిజర్వేషన్లు పెంచుతు జీవోను విడుదల చేయగానే రాత్రికి రాత్రే కోర్టులను వేదికగా చేసుకొని బీసీలకు అన్యాయం తలపెట్టాలని చూస్తున్నారని ఆయన మండిపడ్డారు బీసీల పక్షాన ధర్మం న్యాయం ఉన్నదనీ హైకోర్టులో సుప్రీంకోర్టులో బీసీలకు న్యాయం జరుగుతుందని విశ్వాసం తమకుందన్నారు ఒకవేళ బీసీ రిజర్వేషన్లు తగ్గితే చరిత్రలో మాధవరెడ్డి గోపాల్ రెడ్డిలు బీసీ ద్రోహులుగా మిగిలిపోతారని వారిని చరిత్ర క్షమించాలని ఆయన అన్నారు బీసీ రిజర్వేషన్లను రక్షించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా పూలే అంబేద్కర్ విగ్రహాల ముందు శాంతియుతంగా నిరసనలు తెలపాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు



## ఉత్తరాంధ్ర ప్రత్యేకం

# సిరిమానోత్సవం

### వందల ఏళ్లుగా జరుగుతున్న ఉత్సవం
### రేపు విజయనగరం పైడితల్లి సంబరం
### లక్షలాదిగా తరలివస్తున్న భక్త గణం

**జగన్మాత ఎన్నో రూపాలతో, మరెన్నో పేర్లతో భక్తులను అనుగహిస్తుంటుంది. ఇటు నవదుర్గలుగా, అటు గ్రామ దేవతలుగా కూడా అమ్మవారు తన లీలలు ప్రదర్శిస్తూ ఉంటుంది. ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్యదైవం అయిన పైడితల్లి జాతర ఆంధ్ర ప్రాంతంలో జరిగే అతి పెద్ద జాతర! తోలేళ్ల ఉత్సవంతో మొదలై, ఉయ్యాల కంబాల జాతరలో పూర్తయ్యే సిరిమాను సంబరాలకు ఏర్పాట్లు రెండు నెలల ముందే మొదలవుతాయి. ఆశ్వయుజం మాసం ఆరంభంలో 10 రోజుల పాటు దేవి నవరాత్రులు, దసరా పండుగతో కోలాహలంగా గడిచిపోయింది. ఇక దసరా పండుగ పూర్తి కాగానే వచ్చే మరో ఉత్సవం పైడితల్లి సిరిమాను ఉత్సవం. ఈ ఏడాది పైడితల్లి సిరిమాను ఉత్సవం ఎప్పటి నుంచి ప్రారంభం కానుంది? ఆ విశేషాలేమిటో ఈ కథనంలో చూద్దాం.**

### 250 సంవత్సరాల నుంచి మొక్కులు

సిరిమానును గుర్తించాక తల్లికి చల్లదనం పేరుతో రెండు వారాల పాటు ఘటాల పూజలు సాగుతాయి. రోజుకో వీధిచొప్పున కదలి వెళతారు. వివిధ రకాల పూలతో అందమైన కుండలను ముస్తాబు చేసి, రంగులద్ది పసుపు, కుంకుమలు పూసి నెత్తిన పెట్టుకుంటారు. ఈ క్రమంలో వారిని అమ్మవార్లుగా భావిస్తారు. మరోవైపు పురుషులంతా మహిళల్లా అలంకరించుకుని సిద్ధమవుతారు.

తల్లి దర్శనం అమోఘం, నయనానందకరం. అమ్మరూపం దేదీప్యమానం. అందరినోటా జై పైడితల్లి, జైజై పైడిమాంబ నామస్మరణే. ఆ అపురూప ఘట్టం చూసిన కనులదే భాగ్యం. తరించిన భక్తకోటి పుణ్యఫలం. తల్లి దర్శనం అమోఘం, నయనానందకరం. అమ్మరూపం దేదీప్యమానం. ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం, విజయనగరం ప్రజల ఇలవేల్పు అయిన శ్రీ పైడితల్లమ్మ సిరిమాను ఘట్టం ప్రతి ఏడాది అంగరంగ వైభవంగా జరుగుతుంది. ఈ నేపథ్యంలో నెల రోజులపాటు విజయనగరమంతా ఆధ్యాత్మికత ఉట్టిపడుతుంది. ఈ ఉత్సవాన్ని చూసేందుకు భక్తజనం లక్షలాదిగా తరలి వస్తుంటారు.విజయనగరం జిల్లాలో నిర్వహించబడే పరాత్పర, ఆధ్యాత్మిక, సంప్రదాయాత్మక ఉత్సవాల్లో ఒకటైనది పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం. ఈ ఉత్సవం, సిరిమానోత్సవం అన్న పద్ధతిలో, అమ్మవారిని "సిరిమను" (అమ్మవారి ప్రతిరూపం) రూపంలో ఊరేగింపుతో ప్రజల ముందు తీసుకువెళ్లి దర్శనం చేయించటం ద్వారా జరుగుతుంది. ఉత్సవానికి ఉత్తరాంధ్ర ప్రభావం ఉన్న గ్రామలు, పట్టణాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారు. ఈ వేడుక తాత్కాలిక విశిష్టత, మత ఆచార ప్రతీభ చూపించడమే కాదు, స్థానిక ఆర్థిక సాంస్కృతిక కార్యకలాపాలకు కూడా ప్రేరణ అవుతుంది. **అసలు ఎవరీ పైడితల్లి? :** ఉత్తరాంధ్ర వాసుల కల్పవల్లి పైడితల్లి గజపతుల వారి ఆడపడుచు. విజయనగరంలో వెలసిన శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయం 18వ శతాబ్దంలో నిర్మించినట్లుగా తెలుస్తోంది. చారిత్రక ఆధారాల ప్రకారం విజయనగరం రాజు బొబ్బిలి రాజుకు మధ్య జరిగిన యుద్ధంలో బొబ్బిలి కోట దాదాపుగా ధ్వంసమైంది. యుద్ధం జరిగే సమయంలో రామరాజు సోదరి పైడిమాంబ మసూచి వ్యాధితో బాధపడుతున్నారు. ఆ సమయంలో పైడిమాంబ పూజ నిర్వహిస్తుండగా అతని సోదరుడు కష్టాల్లో ఉన్నాడని తెలిసింది. ఈ యుద్ధంలో తాండ్ర పాప రాయుడు రాజు విజయ రామరాజును సంహరించాడు. సోదరుని మరణ వార్త తెలిసి పైడిమాంబ దుఃఖంతో తనువు చాలిస్తుంది.

**స్వప్న సందేశం :** పైడిమాంబ మరణానంతరం ఆ రాజ్యంలో ఒక సైనికుడైన పతివాడ అప్పల నాయుడుకి కలలో కనిపించి ఓ సందేశాన్ని అందిస్తుంది. అదేమిటంటే ఆ ప్రాంతంలోని ఓ సరస్సులో పడమర వైపు నుంచి వెతికితే తన విగ్రహం దొరుకుతుందని, ఆ విగ్రహాన్ని ఆ స్థలంలో ప్రతిష్ఠించి ఆలయాన్ని నిర్మించమని చెప్పింది. ఆ ఆలయంలో నిత్యం పూజలు, ఉత్సవాలు చేయమని చెప్పి ఆమె దేవిలో ఐక్యమయ్యింది. ఆనాటి నుంచి ఆలయంలో నిత్య పూజోత్సవాలు నిరాటంకంగా కొనసాగుతున్నాయి.



**మంగళవారంతో మంగళకరంగా :** సాధారణంగా దసరా పండుగ తర్వాత వచ్చే మొదటి మంగళవారం రోజున సిరిమానోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. కొన్ని ఏళ్లుగా ఇదే పద్ధతిని అనుసరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది అక్టోబర్ 7 వ తేదీ పైడితల్లి సిరిమాను ఉత్సవం జరుగనుంది. వాస్తవానికి సిరిమాను ఉత్సవాలు లాంఛనంగా ఇప్పటికే ప్రారంభం అయ్యాయి.

**తోలేళ్ల ఉత్సవం :** అక్టోబర్ 6 సోమవారం తోలేళ్ల ఉత్సవం జరుగుతుంది. రైతులు పొలాన్ని దున్నే నాగలిని ఉత్తరాదిలో 'ఏరు' అని కూడా అంటారు. అమ్మవారి అనుగ్రహంతో వచ్చిన విత్తనాలను తొలుత దున్నే ఉత్సవాన్ని 'తొలి' 'ఏరు' అని వారు అదే కాలక్రమేణా తోలేళ్ల ఉత్సవంగా మారింది. ఈ ఉత్సవం సందర్భంగా రోజు రాత్రి చదురు గుడి నుంచి అమ్మవారి ఘటాలను విజయనగరం కోటలోకి తీసు కెళ్తారు. అక్కడ కోటకు పూజ చేసి అమ్మవారి ఆశీర్వాదం పొందిన విత్తనాలను బస్తాలలో ఉంచుతారు. అనంతరం పూజారి చేతుల మీదుగా రైతులు ఆ విత్తనాలను అందుకొని తమ పొలంలో చల్లే విత్తనాల బస్తాలలో వాటిని కలుపుతారు. ఈ ఉత్సవంలో అందించిన విత్తనాలతో సాగు చేస్తే పంటలు సమృద్ధిగా పండుతాయని విశ్వాసం.

**అంతా అమ్మవారి ఆదేశం మేరకే! :** పైడితల్లి అమ్మవారి విగ్రహాన్ని చెరువులో నుంచి బయటకు తీసిన పతివాడ వంశీయులే ఇప్పటికీ ఈ ఆలయ పూజారులుగా కొనసాగుతున్నారు. సిరిమాను ఉత్సవానికి సంబంధించిన ఏర్పాట్లన్నీ అమ్మవారి స్వయంగా పర్యవేక్షిస్తారని విశ్వాసం. అందుకు నిదర్శనంగా సిరిమానోత్సవానికి నెల రోజుల ముందు పైడితల్లి అమ్మవారు ఆలయ పూజారికి స్వప్నంలో సాక్షాత్కరించి సిరిమాను చెట్టు ఎక్కడుందో చెబుతారు. అమ్మవారు సూచించిన చింతచెట్టునే సిరిమానుగా ఉపయోగిస్తారు. ఆ చెట్టు యజమానితో మాట్లాడి సిరిమానును సిద్ధం చేస్తారు.

**సిరిమాను సిద్ధం :** నిపుణులైన వడ్రంగులు సిరిమాను చెక్కుతుండగా ప్రజలు నీళ్లు, పసుపు చల్లుతూ మొక్కులు తీర్చుకుంటారు.

**మహాప్రసాదం :** ఉత్సవం పూర్తయ్యాక పూజారి అధిరోహించిన సిరిమానును చిన్న చిన్న ముక్కలుగా చేసి ఆ ముక్కలను భక్తులకు ప్రసాదంగా పంచిపెడతారు.

**ఉత్సవ కార్యకలాపాలు**

**పూజా, అర్చనలు, అభిషేకాలు :** నిరివమానమాతండవడే ముందు, అమ్మవారి విభిన్న రూపాల్లో, పంచామృత, చందనం, ఊర్వశి అర్చనలు, హోమాలు నిర్వహిస్తారు. ఈ పూజలు సాయంత్ర కాలంలో ఉత్సవాన్ని ప్రారంభించగానే, భక్తుల హృదయాలు ప్రార్థనతో నిండతాయి.

## సిరిమాను షెడ్యూల్!



సెప్టెంబరు 12 , చదురు, వనంగుడి వద్ద పందిరిరాటతో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఇక్కడ నుంచి అక్టోబరు 22 వరకు మండల దీక్షలు ఉంటాయి. అక్టోబర్ 6 తోలేళ్ల ఉత్సవం, అక్టోబర్ 7 మంగళవారం అమ్మవారి సిరిమానోత్సవం జరుగుతుంది. అక్టోబరు 14 మంగళవారం తెప్పోత్సవం, ఉయ్యాల కంబోత్సవం నిర్వహిస్తారు. చివరి రోజు వనంగుడిలో చండీహోమం, పూర్ణాహుతితో దీక్షలు ముగుస్తాయి.

**సాంస్కృతిక ప్రదర్శనలు** ఉత్సవ సమయాల్లో, జిల్లా స్థానిక కళాకారులు సంగీతం, నృత్యం, లఘు నాటకాలు ప్రదర్శిస్తారు. ఈ కార్యక్రమాలు భక్తులను వినోదంగా ఆకర్షించగలవు.

**విదేశాల నుంచి రావడం:** ఏపీ, తెలంగాణ, ఒడిశా ప్రాంతాల నుంచి, ఇతర ప్రాంతాల నుంచి కూడా భక్తులు ఈ ఉత్సవాన్ని చూడటానికి విశాల స్థాయిలో వస్తారు.

**ధనధాన్యాలు అందించే సిరిమాను ప్రసాదం :** ఉత్సవంలో పంచిపెట్టిన సిరిమాను ప్రసాదాన్ని భక్తులు మహాప్రసాదంగా భావించి తమ ఇంటికి తీసుకెళ్లి పూజామందిరంలో ఉంచుకుని పూజ చేస్తారు. ఈ సిరిమాను ప్రసాదం తమ ఇంట్లో సిరులు నింపుతుందని భక్తుల విశ్వాసం. కొందరు ఈ సిరిమాను ప్రసాదాన్ని తమ పొలంలో రక్షగా ఉంచుతారు. కొందరు రైతులు తమ పొలాల్లో ఈ ప్రసాదాన్ని విత్తనాలతో పాటు చల్లుతారు. ఇలా చేయడం వలన పంటలు సమృద్ధిగా పండుతాయని నమ్మకం. చివరగా అక్టోబరు 14 మంగళవారం తెప్పోత్సవం, ఉయ్యాల కంబోత్సవంతో నెల రోజుల పాటు కొనసాగిన పైడితల్లి సిరిమాను ఉత్సవాలు ముగుస్తాయి.

**సిరిమాను ఉత్సవం! భక్తులకు సంబరం! :** విజయనగరంలో అతి ప్రాచీన కాలం నుంచి జరుగుతున్న ఈ పైడితల్లి సిరిమాను ఉత్సవాలకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాలైన ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌ల నుంచి కూడా లక్షలాదిమంది భక్తులు తరలి వస్తారు. పైడితల్లి అమ్మవారి సిరిమాను జాతరంటే భక్తులకు ఎంతో సంబరం. జీవితంలో ఒక్కసారైనా ఆ జాతరను చూసి తరించాలని తపించే వారు ఎందరో!

**సాంఘిక ఆర్థిక ప్రభావం**

**పర్యాటక ఆకర్షణ :** సిరిమానోత్సవం సమయంలో భారీగా భక్తులు వస్తుండటంతో స్థానిక వాణిజ్య, హోటల్, రవాణా రంగాల ఆర్థిక కార్యకలాపాలు చురుకవుతాయి.

**సాంస్కృతిక రక్షణ :** సంప్రదాయ, మతీయ భక్తి, కళారూపాలను ప్రోత్సహించడం ద్వారా యువతలో ఆచార, సంప్రదాయాలపై గౌరవ భావన పెరుగుతుంది.

**స్థానిక వ్యాపార ప్రోత్సాహం :** ఉత్సవంలో కావాల్సిన వస్తువుల కొనుగోలు, భక్తులకు అవసరమైన సౌకర్యాల ఏర్పాట్లు స్థానిక వ్యాపారులను ఉత్సాహపరుస్తాయి.

**పట్టణ అభివృద్ధి :** వీధుల మరమ్మత్తులు, శుభ్రత, విద్యుత్-నీటి సరఫరా మెరుగుదలలు ఉత్సవ నిమిత్తం ముందుగా చేయబడడం ద్వారా పట్టణ యొక్క సామాన్య జీవన ప్రమాణాలు మెరుగవుతాయి.

**సర్వం సిద్ధంః**

అక్టోబర్ 7 (మంగళవారం)న సిరిమానోత్సవం అంగరంగ వైభవంగా జరగనుంది. ఇప్పటికే సర్వం సిద్ధమైంది. ఐదు లక్షల మంది భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. సిరిమాను 55 నుంచి 60 అడుగుల పొడువు ఉంటుంది. దాని చివరి భాగంలో ఇరుసు బిగించి పీట ఏర్పాటు చేస్తారు. ఈ పీటపై ఆలయ ప్రధాన పూజారి కూర్చుంటారు. సిరిమాను వేరొక చివరి రథంపై అమర్చుతారు. సిరిమాను ఊరేగిపంఉ మూడులాంతర్లు వద్ద గల పైడితల్లి అమ్మవారి గుడి నుంచి రాజా బజారు మీదుగా కోట వరకూ మూడు సార్లు తిరుగుతుంది. ఈ సిరిమాను ముందుండే బెస్తవారివల, పాలధార, తెల్ల ఏనుగు, అంజలి రథం ప్రత్యేక ఆకర్షణగా ఉంటాయి. ఈ ఉత్సవానికి భక్తుల రద్దీ దృష్ట్యా రెండు వేల మంది పోలీసులతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.

**బివి రమణ, 94407 40015**

## చరిత్ర మరియు మహత్యం



సిరిమానోత్సవం ఉత్సవానికి పూర్వక చరిత్ర ఉంది. "పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం" అని చెప్పడంలో "పైడితల్లి" అనే పేరు ముఖ్యమైనది. ఈ అమ్మవారి ఆలయ మరియు దైవీయ గాథలు, రాజ కుటుంబ అనుబంధాలు ప్రాచీన కాలంనుంచి ఉంటాయని భావిస్తున్నారు. సిరిమానోత్సవం సందర్భంగా అమ్మవారి "సిరిమను" అనే రూపాన్ని ఏర్పరిచే ఆచారం ఈ ఉత్సవానికి ప్రత్యేకతనిస్తుంది. ఈ ఉత్సవం, భక్తుల విధేయత, నమ్మకం, దేవబిమ్బ దర్శన కళను పటించడమే కాక, ప్రాంతీయ ఐక్యతకు, సంస్కృతిక పరిరక్షణకు కూడా ఒక వేదికగా నిలుస్తుంది. ఉత్సవంలో పాల్గొనే పెద్ద సంఖ్యలో భక్తులు తమ దైవకోరికలు నమోదు చేసుకొని, వ్రతాది పురస్కారాలు కోరుకుంటారు.



## కమనీయం సిరిమాను ఉత్సవం

సుమారు 60 అడుగుల పొడవైన సిరిమాను చివర పూజారి కూర్చున్న తర్వాత సిరిమాను పైకి లేస్తుంది. ఈ సిరిమాను విజయనగరం పట్టణంలోని మూడు లాంతర్ల జంక్షన్ నుంచి కోట వరకు మూడుసార్లు తిరుగుతుంది. ఈ సందర్భంగా రాజకుటుంబీకులు, ప్రముఖులు కోట బురుజు దగ్గర కూర్చుని పైడితల్లి అమ్మవారిని దర్శించుకుంటారు. అమ్మవారి రూపంగా భావించే సిరిమానును అధిరోహించిన పూజారి ప్రజలందరికీ దీవెనలు అందిస్తారు. సిరిమానోత్సవంలో బెస్తవారి వల, పాలధార, తెల్ల ఏనుగు, అంజలి రథం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి.

# 2027 వన్డే ప్రపంచకప్‌లో ఆడాలనుంది..

## రోహిత్ శర్మ వీడియో వైరల్! - భారత సెలెక్టర్ల కీలక నిర్ణయం

## భారత్ సారథిగా శుభ్ మన్ గిల్ ఎంపిక - సెలెక్టర్ల నిర్ణయంపై మండిపడుతున్న రోహిత్ అభిమానులు

ఆస్ట్రేలియా పర్యటనకు ముందు భారత సెలెక్టర్లు కీలక నిర్ణయం తీసుకున్నారు. రోహిత్ శర్మను వన్డే కెప్టెన్సీ నుంచి తొలగొంచి.. శుభ్మన్ గిల్ను సారథిగా ఎంపిక చేశారు. బీసీసీఐ నిర్ణయం క్రికెట్ ప్రపంచంను ఆశ్చర్యంకు గురిచేసింది. సెలెక్టర్ల ఈ నిర్ణయంపై రోహిత్ అభిమానులు మండిపడుతున్నారు. ఎందుకంటే రోహిత్ కెప్టెన్సీలో కొన్ని నెలల క్రితం ఛాంపియన్స్ ట్రోఫీ 2025ని భారత్ గెలుచుకుంది. ఫైనల్లో హిట్మ్యాన్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా కూడా ఎంపికయ్యాడు. ప్రస్తుతం రోహిత్ పేరు ట్రెండింగ్లో ఉంది. ఈ నేపథ్యంలో హిట్మ్యాన్కు సంబంధించిన ఓ పాత వీడియో వైరల్గా మారింది.

కొన్ని నెలల క్రితం క్రికెట్ జర్నలిస్ట్ విమల్ కుమార్తో జరిగిన పాడ్కాస్ట్ సందర్భంగా రోహిత్ శర్మ అభిమానులతో మాట్లాడాడు. 2023లో మీ కళ తృటిలో చేజారింది, 2027 ప్రపంచకప్లో భారత్కు కెప్టెన్గా ఉండి మీ కళను నెరవేర్చుకుంటారా? అని విమల్ అడిగినప్పుడు హిట్మ్యాన్ భావోద్వేగానికి గురయ్యాడు. 'అవును, 2027 ప్రపంచకప్ ఖచ్చితంగా నా మనసులో ఉంది. 2023లో ఏదైతే నెరవేరలేదో, నేను దానిని 2027లో నెరవేర్చగలిగితే సంతోషంగా ఉంటుంది' అని రోహిత్ అన్నాడు. ఇప్పుడు రోహిత్ టీమిండియాకు కెప్టెన్గా లేడు కాబట్టి ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. 'రోహిత్ ఇప్పుడు కెప్టెన్ కాదు. కానీ అతను 2027 ప్రపంచకప్ను ఆటగాడిగా ఆడాలని నేను కోరుకుంటున్నాను' అని ఓ అభిమాని కామెంట్ చేశాడు. 'రోహిత్ శర్మను కెప్టెన్గా మిస్ అవుతున్నా' అం మరో అభిమాని పేర్కొన్నాడు.

2024 టీ20 ప్రపంచకప్ గెలిచిన తర్వాత రోహిత్ శర్మ పొట్టి ఫార్మాట్ నుంచి రిటైర్ అయ్యాడు. అనంతరం ఇంగ్లాండ్ పర్యటనకు ముందు టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. ఇప్పుడు అతడు వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్నాడు. ఇప్పుడు ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపికయ్యాడు. 2027 ప్రపంచకప్లో ఆడాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. అయితే హిట్మ్యాన్ మెగా టోర్నీలో ఆడడం ఇప్పుడు అనిశ్చితంగా మారింది. మరో రెండేళ్ల పాటు వన్డేల్లో మాత్రమే ఆడుతూ కుర్రాళ్ల నుంచి పోటీని తట్టుకుంటూ.. ఫామ్ నిరూపించుకుంటూ, ఫిట్నెస్ను కాపాడుకోవాల్సి ఉంటుంది. కెప్టెన్గా హిట్మ్యాన్కు మంచి రికార్డ్ ఉంది. 2024 టీ20 ప్రపంచకప్, ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో టీమిండియాను విజేతగా నిలిపాడు. ఇక 2023 వన్డే ప్రపంచకప్లో రన్నరప్ కప్ అందించాడు.




# అదరగొట్టిన హర్ష్ దూబె..

## ఇరానీ కప్ విజేతగా విదర్భ



నాగ్‌పూర్: రెస్టాఫ్ ఇండియాతో జరిగిన ఇరానీ కప్‌లో రంజీ ఛాంపియన్ విదర్భ విజేతగా నిలిచింది. 361 పరుగుల లక్ష్యఛేదనలో 30/2 స్కోరుతో ఐదో రోజు ఆటను కొనసాగించిన రెస్టాఫ్ ఇండియా 267 రన్స్‌కు ఆలౌటైంది. దీంతో విదర్భ 93 పరుగుల తేడాతో గెలుపొందింది. సెకండ్ ఇన్నింగ్స్‌లో రెస్టాఫ్ ఇండియా బ్యాటర్లలో యశ్ ధుల్ (92బీ 117 బంతుల్లో), మానవ్ సుతార్ (56లిబీ 113 బంతుల్లో) రాణించారు. ఇషాన్ కిషన్ (35), సారాంశ్ జైన్ (29) ఫర్వాలేదనిపించారు. అభిమన్యు ఈశ్వరన్ (17), రుతురాజ్ గైక్వాడ్ (7), రజత్ పటిదార్ (10), ఆర్యన్ జుయల్ (6) విఫలమయ్యారు. విదర్భ బౌలర్లలో హర్ష్ దూబె (5/73) అదరగొట్టాడు. ఆదిత్య థాకరే, యశ్ ఠాకూర్, దర్శన్ నల్కండే, పార్థ్ రేఖడే తలో వికెట్ పడగొట్టారు. 2018, 2019 సీజన్లలోనూ విదర్భ ఇరానీ కప్ ఛాంపియన్‌గా నిలిచింది.

# ధోనీ నాయకత్వంలో ఆడలేకపోయా

## ఇప్పటికీ చింతిస్తుంటా: సూర్యకుమార్




రోహిత్, విరాట్ కోహ్లీ సారథ్యంలో ఆడిన సూర్యకుమార్ ఇప్పుడు తానే కెప్టెన్గా మారాడు. అయితే, తన కెరీర్లో ఇప్పటికీ ఓ విషయంలో మాత్రం తీవ్రంగా చింతిస్తుంటానని వెల్లడించాడు. ప్రస్తుతం సూర్య ఆస్ట్రేలియాతో పొట్టి సిరీస్ కోసం సిద్ధమవుతున్నాడు. ఈ క్రమంలో ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'కెప్టెన్ కూల్'.. మూడు ఐసీసీ ట్రోఫీలను అందించిన ఏకైక సారథి ధోనీ నాయకత్వంలో సూర్య ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ఐపీఎల్లోనూ ఇద్దరూ వేర్వేరు జట్లకు ప్రాతినిధ్యం వహిస్తోన్న సంగతి తెలిసిందే.

**భారత్ – పాక్ మ్యాచ్.. వర్షం ముప్పు ఉందా..? :** "ధోనీ భారత జట్టు సారథిగా ఉన్నప్పుడు ఒకటే కోరుకొనేవాడిని. అతడి నాయకత్వంలో ఒక్క మ్యాచ్లోనైనా ఆడాలనుకునేవాడిని. కానీ, ఆ అవకాశం రాలేదు. ఐపీఎల్లోనూ మేమిద్దరం ప్రత్యర్థులుగా తలపడ్డాం. ధోనీ 'కూల్'గా ఉండటం ఆశ్చర్యమేసేది. స్టంప్స్ వెనుక అంత ప్రశాంతంగా ఎలా ఉండగలుగుతున్నాడో అర్థమయ్యేది కాదు. ధోనీకి ప్రత్యర్థిగా ఆడేటప్పుడు నేను నేర్చుకున్న ఒకే ఒక్క విషయం.. ఒత్తిడిలోనూ రిలాక్స్గా ఎలా ఉండాలోనని. తన చుట్టూ జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నిర్ణయాలు తీసుకుంటాడు" అని సూర్య కొనియాడాడు.

**విరాట్ సారథ్యంపై..** "విరాట్ కోహ్లీ నాయకత్వంలోనే నేను భారత జట్టులోకి ఎంట్రీ ఇచ్చా. అతడు కష్టమైన టాస్కు ఇచ్చే మాస్టర్. పరిధిని నిర్దేశించి అత్యుత్తమ ప్రదర్శన రాబట్టేందుకు ప్రయత్నిస్తాడు. ఇతర సారథులూ బెస్ట్ ఆటనే రాబడతారు. కానీ, విరాట్ ప్రత్యేకత కలిగిన సారథి. మైదానంలో, ఆవల చాలా ఉత్సాహంగా ఉంటాడు. అందుకే, ఇతరులతో పోలిస్తే కాస్త భిన్నం" అని సూర్య తెలిపాడు.

**రోహిత్ తో అనుబంధంపై..** "నేను ఎక్కువగా రోహిత్ శర్మ నా౦కత్వంలోనే ఆడా. భారత జట్టుతోపాటు ఐపీఎల్లో కలిసి ఆడాం. తన చుట్టూ ఉన్న ప్రతి ఒక్కరూ కంఫర్ట్గా ఉన్నారా? లేదా? అని చూసుకుంటాడు. యువ క్రికెటర్లకు స్ఫూర్తిగా నిలుస్తాడు. కుర్రాళ్లకు అండగా ఉండేందుకు 24/7 తన తలుపులు తెరిచే ఉంటాయి" అని సూర్య వ్యాఖ్యానించాడు

# టీమిండియాలో పర్మినెంట్ ప్లేయర్ ఒక్కడేనా?

## గంభీర్ ఫేవరిజంపై మాజీ క్రికెటర్ విమర్శలు..



ఆస్ట్రేలియా పర్యటన కోసం ప్రకటించిన టీమ్ ఇండియా వన్డే, టీ20 జట్ల ఎంపికపై మాజీ చీఫ్ సెలెక్టర్, దిగ్గజ క్రికెటర్ కృష్ణమాచారి శ్రీకాంత్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా యువ పేసర్ హర్షిత్ రాణా జట్టులో స్థానం దక్కించుకోవడంపై ఆయన విస్మయం చెందారు. దీనికి టీమ్ ఇండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ప క్షపాతమే కారణమని శ్రీకాంత్ సంచలన ఆరోపణలు చేశారు. తన యూట్యూబ్ ఛానెల్లో మాట్లాడిన శ్రీకాంత్, "జట్టులో ఒకే ఒక్క 'శాశ్వత సభ్యుడు' ఉన్నాడు, అతడే హర్షిత్ రాణా అతను జట్టులో ఎందుకు ఉన్నాడో ఎవరికీ తెలియదు. అయినా సరే, అతను ప్రతీ సిరీస్లో ఉంటున్నాడు," అని పేర్కొన్నారు.

హర్షిత్ రాణా నిలకడ లేని ప్రదర్శన చేస్తున్నప్పటికీ, అతనికి నిరంతరం అవకాశాలు ఇవ్వడం వెనుక ఉన్న ఏకైక కారణాన్ని శ్రీకాంత్ సూటిగా ప్రశ్నించారు. "కొంతమంది బాగా ఆడినా మీరు తీసుకోరు. మరికొంతమంది సరిగా ఆడకపోయినా తీసుకుంటారు. భారత జట్టులో స్థానం దక్కించుకోవాలంటే.. హర్షిత్ రాణా లాగా మారడమే ఉత్తమం. గౌతమ్ గంభీర్కు నిరంతరం 'అవును' (%వం-మీుఅ%) చెప్పే వ్యక్తిగా ఉంటే చాలు, ఖచ్చితంగా ఎంపికవుతారు" అంటూ శ్రీకాంత్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.గంభీర్ కోచ్ అయిన తర్వాత యువ ఆటగాళ్లకు పెద్దపీట వేస్తున్నా, సెలక్షన్ పాలసీలో స్థిరత్వం లేకపోవడంపై శ్రీకాంత్ మండిపడ్డారు. "నిరంతరం ఇలా మార్పులు, చేర్పులు చేస్తూ పోతే ఆటగాళ్ల ఆత్మవిశ్వాసం దెబ్బతింటుంది. ఒకరోజు యశస్వి జైస్వాల్ ఉంటాడు, మరుసటి రోజు ఉండడు. సెలక్షన్ ఎలా ఉంటుందో సెలెక్టర్లకే తెలియదు," అని విమర్శించారు.

2027 వన్డే ప్రపంచకప్ కోసం జట్టును నిర్మించడంలో టీమ్ మేనేజ్మెంట్ వైఫల్యం చెందిందని శ్రీకాంత్ అన్నారు. "మీరు హర్షిత్ రాణా, నితీశ్ కుమార్ రెడ్డి (మరొక యువ ఆటగాడు) వంటి వారిని జట్టులో కొనసాగిస్తే.. 2027 ప్రపంచకప్ ట్రోఫీని గెలుచుకోవాలనే ఆలోచనను మర్చిపోవచ్చు" అని శ్రీకాంత్ ఘాటుగా వ్యాఖ్యానించారు.

శ్రీకాంత్ చేసిన ఈ వ్యాఖ్యలు భారత క్రికెట్ వర్గాల్లో, అభిమానుల మధ్య పెద్ద చర్చకు దారి తీశాయి. గౌతమ్ గంభీర్ నేతృత్వంలో కొనసాగుతున్న సెలక్షన్ విధానాలపై ఈ విమర్శలు కొత్త సందేహాలను లేవనెత్తాయి.

# ఇండియా-పాకిస్తాన్ మ్యాచ్‌లో దోమల బెడద



మహిళల ఓడిఐ ప్రపంచ కప్ 2025 టోర్నీ రసవత్తరంగా సాగుతోంది. ఇందులో భాగంగా ఇవాళ భారత్ – పాకిస్తాన్ మధ్య మ్యాచ్ జరుగుతోంది. మొదట టాస్ గెలిచిన పాకిస్తాన్ బౌలింగ్ ఎంచుకుంది. దీంతో భారత్ బ్యాటింగ్‌కు దిగింది. భారత్ మొదటి నుంచి పేవలమైన బ్యాటింగ్ చేస్తుంది. ఇప్పటికి ముగ్గురు కీలక ఆటగాళ్లను కోల్పోయింది. ఇప్పుడిప్పుడే టీమిండియా మహిళల జట్టు కోల్కుంటోందన్న సమయంలో గ్రౌండ్‌లో దోమల బెడద ఒక పెద్ద సమస్యగా మారింది.

అధిక దోమలు, ఎగిరే కీటకాలతో ఇరు జట్ల ఆటగాళ్లు తీవ్ర సమస్యను ఎదుర్కొంటున్నారు. బ్యాటింగ్ సమయంలో భారత్ బ్యాటర్లు, బౌలింగ్ చేస్తున్నప్పుడు పాకిస్తాన్ ఆటగాళ్లు దోమలతో ఇబ్బందిపడుతున్నట్లు కనిపించారు. దీంతో వారు ఆన్-ఫీల్డ్ అంపైర్‌కు కూడా ఫిర్యాదు చేశారు. దీని తర్వాత పాక్ ప్లేయర్స్ తమ డ్రెస్సింగ్ రూమ్ నుండి స్ప్రే బాటిల్‌ను తీసుకుని గ్రౌండ్‌లోకి వచ్చారు. అక్కడ మ్యాచ్ మధ్యలో దానిని స్ప్రే చేస్తున్నట్లు కనిపించారు.

అయితే ఎంత స్ప్రే కొట్టినప్పటికీ గ్రౌండ్‌లో దోమలు, కీటకాల సమస్య తగ్గలేదు. మ్యాచ్ ప్రారంభంలో వాటి సంఖ్య తక్కువగా ఉన్నట్లు అనిపించింది. కానీ మ్యాచ్ సాగుతున్న కొద్దీ వాటి సంఖ్య క్రమంగా పెరిగింది. ఆటగాళ్ళు తమ రుమాలుతో దోమలను కొడుతూ కనిపించారు. సమస్య చాలా తీవ్రంగా మారడంతో మ్యాచ్ 15 నిమిషాలు ఆగిపోయింది. దోమల బెడద నిరంతరం ఉండటంతో మ్యాచ్‌ను 15 నిమిషాలు ఆపేశారు. అనంతరం దోమలను కంట్రోల్ చేసే

# నామమాత్రపు స్కోర్ కే పరిమితమైన టీమిండియా




మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో భాగంగా పాకిస్తాన్తో అక్టోబర్ 5 మ్యాచ్లో టీమిండియా సామర్థ్యం మేరకు రాణించలేకపోయింది. కొలొంబో వేదికగా జరుగుతున్న మ్యాచ్లో టాస్ ఓడి పాక్ ఆహ్వానం మేరకు తొలుత బ్యాటింగ్ చేసి ఓ మోస్తరు స్కోర్కే పరిమితమైంది. నిర్ణీత 50 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేసి 247 పరుగులకు ఆలౌటైంది.

46 పరుగులతో హర్లీన్ డియోల్ టాప్ స్కోరర్గా నిలువగా.. రిచా ఘోష్ 35 (నాటౌట్), జెమీమా రోడ్రిగెజ్ 32, ప్రతీక రావల్ 31, దీప్తి శర్మ 25, స్మృతి మంధన 23, స్నేహ్ రాణా 20, హర్మన్ప్రీత్ 19, శ్రీ చరణి 1, క్రాంతి గౌడ్ 8, రేణుకా సింగ్ డకౌటయ్యారు. ఈ మ్యాచ్లో భారత బ్యాటర్లకు మంచి ఆరంభాలు లభించినా పెద్దగా స్కోర్లుగా మలచలేకపోయారు.పాక్ బౌలర్లలో డయానా బేగ్ 4 వికెట్లతో సత్తా చాటగా.. సదియా ఇక్బాల్, కెప్టెన్ ఫాతిమా సనా తలో 2, రమీన్ షమీమ్, సన్రా సంధు చెరో వికెట్ పడగొట్టారు.

**స్ప్రే ఉపయోగించిన పాక్ కెప్టెన్ీ** భారత్ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో చిన్నచిన్న పురుగులు పలు మార్లు మ్యాచ్కు అంతరాయం కలిగించాయి. ఓ దశలో పురుగుల సమస్య ఎక్కువ కావడంతో అంపైర్ అనుమతితో పాక్ కెప్టెన్ పురుగుల నివారణ స్ప్రేను ప్రయోగించింది. ఇన్నింగ్స్ 28వ ఓవర్లో ఇది జరిగింది. స్ప్రే ఉపయోగించిన తర్వాత పురుగుల ప్రభావం తగ్గడంతో భారత బ్యాటింగ్ సజావుగా సాగింది.

**టాస్ సమయంలో గందరగోళం :** టాస్ సమయంలో గందరగోళం నెలకొంది. పాకిస్తాన్ కెప్టెన్ ఫాతిమా సనా టాస్ గెలిచినట్లు రిఫరీ షాండ్రే ఫ్రిట్జ్, అనౌన్సర్ మెల్ జోన్స్ ప్రకటించారు. వాస్తవానికి పాక్ కెప్టెన్ టాస్ గెలవలేదు. భారత కెప్టెన్ హర్మన్ప్రీత్ కౌర్ టాస్ వేయగానే ఫాతిమా "టెయిల్స్" అని చెప్పింది. కానీ రిఫరీ ఫ్రిట్జ్, అనౌన్సర్ మెల్ జోన్స్ "హెడ్స్"గా వినిపించుకున్నారు. తీరా నాణెం "హెడ్స్"గా పడడంతో టాస్ పాకిస్తాన్ గెలిచిందని ప్రకటించారు. టాస్ గెలిచిన ఫాతిమా ఫీల్డింగ్ ఎంచుకోగా, దీనిపై భారత కెప్టెన్ హర్మన్ప్రీత్ ఎలాంటి అభ్యంతరం వ్యక్తం చేయకపోవడం ఆసక్తికరం.

# మేం కూడా తగ్గేదే లే..

## మహిళల ప్రపంచ కప్ లో పాక్ కు 'నో హ్యాండ్ షేక్'




ఐసీసీ మహిళల వన్డే ప్రపంచ కప్ 2025లో భాగంగా ఇవాళ భారత్ - పాకిస్తాన్ మధ్య ఉత్కంఠభరితమైన పోరు ప్రారంభమైంది. శ్రీలంకలోని కొలంబోలో ఆర్. ప్రేమదాస స్టేడియం వేదికగా ఇరు జట్లు తలపడుతున్నాయి. హర్మన్ప్రీత్ కౌర్ నేతృత్వంలోని టీమ్ ఇండియా.. వన్డే ఫార్మాట్లో పాకిస్థాన్పై తిరుగులేని ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. ఇప్పటివరకు ఇరు జట్ల మధ్య జరిగిన మొత్తం వన్డే మ్యాచ్లో భారత్ ఒక్కసారి కూడా ఓడిపోలేదు. దీంతో ఈ ప్రపంచకప్ మ్యాచ్లో కూడా భారతే ఫేవరెట్గా బరిలోకి దిగుతోంది. గత మ్యాచ్లో శ్రీలంకపై డక్వర్త్ లూయిస్ పద్ధతిలో 59 పరుగుల తేడాతో విజయం సాధించి టోర్నీని విజయంతో ప్రారంభించిన భారత జట్టు మంచి ఊపులో ఉంది. మరోవైపు పాకిస్థాన్ తమ తొలి మ్యాచ్లో బంగ్లాదేశ్తో ఓటమి పాలైంది. దీంతో ఇప్పుడు భారత్తో జరుగుతోన్న మ్యాచ్ గెలిచి టోర్నీలో బోణీ కొట్టాలని పాకిస్థాన్ మహిళల జట్టు లక్ష్యంగా పెట్టుకుంది. కాగా ఈ ప్రపంచ కప్ను భారత్, శ్రీలంక సంయుక్తంగా నిర్వహిస్తున్నప్పటికీ.. ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా పాకిస్థాన్ ఆడే మ్యాచ్లన్నీ శ్రీలంకలోని కొలంబో వేదికగానే ఏర్పాటు చేశారు. ఇవాళ్టి మ్యాచ్ ప్రారంభానికి ముందు ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. పురుషుల ఆసియా కప్లో భారత ఆటగాళ్లు పాకిస్థాన్ జట్టుతో హ్యాండ్ షేక్ చేయకపోవడం పెద్ద చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు మహిళల జట్టు కూడా తాము కూడా తగ్గేదే లేదు అన్నట్లుగా ప్రవర్తించారు. పురుషుల ఆసియా కప్లో భారత జట్టు అనుసరించిన విధానాన్నే మహిళా జట్టు కూడా కొనసాగించింది.

2025 మహిళల ప్రపంచ కప్ లోనూ నో హ్యాండ్ షేక్ వివాదం బయటపడింది. టీం ఇండియా కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ పాకిస్తాన్ కెప్టెన్ ఫాతిమా సనాతో కరచాలనం చేయడానికి నిరాకరించింది. 2025 ఆసియా కప్ నుంచి చర్చనీయాంశంగా మారిన నో హ్యాండ్ షేక్ వివాదం ఇప్పుడు మహిళల ప్రపంచ కప్ కు కూడా వ్యాపించింది.

**తేసియా కప్ 2025లో హ్యాండ్ేషేక్ వివాదం :** గత ఆసియా కప్ 2025లో భారత్, పాకిస్తాన్ పురుషుల జట్ల మధ్య జరిగిన మ్యాచ్ల సందర్భంగా ఉద్రిక్తతలు నెలకొన్నాయి. భారత జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ టాస్ సమయంలో, మ్యాచ్ ముగిసిన తర్వాత కూడా పాకిస్తాన్ ఆటగాళ్లతో హ్యాండ్ షేక్ చేయలేదు. ఫైనల్ గెలిచిన తర్వాత పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీ తీసుకోవడానికి కూడా నిరాకరించారు. ఈ సంఘటనల నేపథ్యంలోనే బీసీసీఐ (భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు) మహిళా జట్టుకు కూడా ఈ 'నో హ్యాండ్షేక్' విధానాన్ని అమలు చేయాలని ఆదేశించినట్లు సమాచారం.

సూర్య
suryachitramagazine@gmail.com
హైదరాబాద్
సోమవారం
6 అక్టోబర్ 2025



# సూర్య సినిమా

## బాలయ్య కోసం గోపీచంద్

గాడ్ ఆఫ్ మాసెస్, నటసింహ నందమూరి బాలకృష్ణ వరుస సక్సెస్‌లతో మంచి జోష్ మీదున్నారు. సక్సెస్ ఇస్తున్న సంతోషంలో గ్యాప్ లేకుండా సినిమాలు చేస్తున్న బాలయ్య ప్రస్తుతం బోయపాటి శ్రీను దర్శకత్వంలో అఖండ2 సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. బ్లాక్ బస్టర్ అఖండ సినిమాకు సీక్వెల్ గా తెరకెక్కుతున్న ఈ సినిమాపై అందరికీ భారీ అంచనాలున్నాయి. అఖండ2ను పూర్తి చేసే పనిలో బాలయ్య అసలే అఖండకు సీక్వెల్ పైగా బాలయ్య- బోయపాటి కాంబినేషన్ కావడంతో ఈ సినిమాపై మంచి హైప్ నెలకొంది. ప్రస్తుతం అఖండ2 ను పూర్తి చేసే పనిలో ఉన్న బాలయ్య, డిసెంబర్ 5న ఆ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. అఖండ2 తర్వాత బాలయ్య, గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఓ సినిమా చేయనున్న విషయం తెలిసిందే. అక్షయ్ కుమార్ మరోసారి గోపీచంద్ తో సినిమా ఆల్రెడీ గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వీర సింహారెడ్డి సినిమా రాగా, ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయం సాధించింది.






రెండోసారి బాలయ్య- గోపీచంద్ కాంబినేషన్ లో సినిమా వస్తుండటంతో ఈ సినిమా ఎలా ఉంటుందా? ఏ నేపథ్యంలో ఉంటుందా అనేది అందరికీ ఆసక్తికరంగా మారింది. ఇదిలా ఉంటే బాలయ్య కెరీర్లో 111వ సినిమాగా రానున్న ఈ మూవీపై ఇప్పుడో ఇంట్రెస్టింగ్ న్యూస్ వినిపిస్తోంది. డ్యూయల్ రోల్ లో బాలయ్య ఎన్‌బికె111లో బాలకృష్ణ మరోసారి ద్విపాత్రాభినయం చేయనున్నారని తెలుస్తోంది. ఆ పాత్రల్ని గోపీచంద్, స్పార్టకస్ మరియు అలెగ్జాండర్ నుంచి ఇన్‌స్పైర్ అయి డెవలప్ చేశారని సమాచారం. కాగా ఈ సినిమాను గోపీచంద్ సోషియో ఫాంటసీ జానర్ లో భారీ వీఎఫ్ఎక్స్‌తో తెరకెక్కించనున్నారని, గోపీచంద్ గత చిత్రాలకు భిన్నంగా ఎన్‌బికె111 ఉంటుందని తెలుస్తోంది. ఇప్పటికే బాలయ్య పలు సినిమాల్లో డ్యూయల్ రోల్స్ చేయగా, వాటిలో ఎక్కువ సినిమాలు బాలయ్యకు మంచి ఫలితాన్నే అందించాయి. ఇప్పుడు మరోసారి బాలయ్య డ్యూయల్ రోల్ చేస్తున్నడని తెలిసి ఫ్యాన్స్ సంతోషిస్తున్నారు. అయితే ఈ విషయంలో అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## నేషనల్ క్రష్ రీప్లేస్



రిషబ్ శెట్టి కాంతారా ప్రీక్వెల్‌గా కాంతారా చాప్టర్ 1 గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రిషబ్ శెట్టి డైరెక్ట్ చేస్తూ నటించిన ఈ సినిమా మళ్లీ అతని మ్యాజిక్ తో మెస్మరైజ్ చేశాడు. సినిమా చూసిన ఆడియన్స్ సూపర్ అనేస్తున్నారు. కాంతారా సినిమా ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చి సక్సెస్ అయ్యింది. ఆ సినిమాలో క్లైమాక్స్ యాక్టింగ్ తో రిషబ్ శెట్టి నేషనల్ అవార్డ్ అందుకున్నాడు. కాంతారా ప్రీక్వెల్ అదే కాంతారా చాప్టర్ 1 లో కూడా రిషబ్ శెట్టి నెక్స్ట్ లెవెల్ యాక్టింగ్ తో అదరగొట్టాడు. సినిమాపై ఉన్న అంచనాలకు తగినట్టుగానే ఈ సినిమా విజువల్ ఎక్స్ పీరియన్స్ అందించింది. అక్షయ్ కుమార్ సప్త సాగరాలు దాటి సినిమాతో.. ఐతే ఈ సినిమాలో మరో హైలెట్ ఏంటంటే కనకావతి రోల్ చేసిన రుక్మిణి వసంత్. సప్త సాగరాలు దాటి సినిమాతో సౌత్ ఆడియన్స్ కి దగ్గరైన రుక్మిణి వరుస సినిమాలతో అదరగొట్టేస్తుంది. ఈమధ్యనే శివ కార్తికేయన్ మదరాసి సినిమాలో నటించింది రుక్మిణి. ఇక కాంతారా చాప్టర్ 1లో తన రోల్ తో సర్ ప్రైజ్ చేసింది రుక్మిణి. ఆల్రెడీ యూత్ ఆడియన్స్ ఆమె వల్లో పడగా.. తన పెర్ఫార్మెన్స్ తో మరింత సర్ ప్రైజ్ చేస్తుంది అమ్మడు. కాంతారా చాప్టర్ 1 చూసిన ప్రతి ఒక్కరు కూడా రుక్మిణి గురించి ప్రత్యేకంగా చెప్పుకుంటున్నారు. ఇక కొందరైతే నేషనల్ క్రష్ ట్యాగ్ ని రుక్మిణికి ఇచ్చేయాల్సిందే అని అంటున్నారు. నేషనల్ క్రష్ గా రష్మిక మందన్న కొనసాగుతుంది. గ్లామర్, యాక్టింగ్ రెండిటిలో రష్మిక దూసుకెళ్తుంది. ఐతే ఇప్పుడు ఆ నేషనల్ క్రష్ ట్యాగ్ ని రుక్మిణితో రీప్లేస్ చేస్తుందని అంటున్నారు. రుక్మిణి నిజంగానే ఆ రేంజ్ కెపాసిటీ ఉందని ప్రూవ్ చేసుకుంటుంది. ఎన్టీఆర్ సినిమాలో.. కాంతారా చాప్టర్ 1లో ఆమె లుక్స్, యాక్టింగ్ అన్నీ కూడా అదుర్స్ అనిపిస్తున్నాయి. ఇక నెక్స్ట్ అమ్మడు ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబో సినిమాలో ఛాన్స్ అందుకుంది. సో ఆ సినిమాతో మళ్లీ అమ్మడు పాన్ ఇండియా లెవెల్ లో డిస్కషన్స్ లో ఉంటుంది. రుక్మిణి వసంత్ చూస్తుంటే సౌత్ లో టాప్ రేంజ్ కి వెళ్లే ఛాన్స్ ఉందని అనిపిస్తుంది. కాంతారా 1 ని రిషబ్ శెట్టి కోసం మాత్రమే కాదు రుక్మిణి వసంత్ కోసం చూసే వాళ్లు కూడా ఉన్నారంటే నమ్మాల్సిందే. సౌత్ లో ఏమో కానీ టాలీవుడ్ లో మాత్రం రుక్మిణికి క్రేజీ ఫ్యాన్స్ ఉన్నారు.

## స్పిరిట్‌లో విలన్‌గా...!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం రెండు సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ, ఆయన ఫ్యాన్స్ తో పాటూ సాధారణ సినీ ప్రియులు కూడా ఎక్కువగా ఎదురుచూస్తున్న సినిమా స్పిరిట్. అర్జున్ రెడ్డి, యానిమల్ ఫేమ్ సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కబోయే స్పిరిట్ లో ప్రభాస్ పవర్‌ఫుల్ పోలీసాఫీసర్ గా కనిపించనున్నట్టు ఇప్పటికే డైరెక్టర్ వెల్లడించారు. 70% స్పిరిట్ బీజీఎం పూర్తి ఆల్రెడీ ఈ సినిమాకు సంబంధించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌ను కూడా 70% పూర్తి చేయించిన సందీప్ రెడ్డి వంగా, ప్రభాస్ ఎప్పుడెప్పుడు ఖాళీ అవుతారా? ఎప్పుడెప్పుడు స్పిరిట్ ను మొదలుపెడదామా అని వెయిట్ చేస్తున్నారు. వీలైనంత త్వరగా స్పిరిట్ ను సెట్స్ పైకి తీసుకెళ్లడానికి అటు ప్రభాస్, ఇటు సందీప్ ఇద్దరూ ఎంతో ఉత్సాహంగా ఉన్నట్టు తెలుస్తోంది. అక్షయ్ కుమార్ ప్రభాస్ తో పోటీ పడనున్న వివేక్ ఒబెరాయ్ స్పిరిట్ సినిమాలో యానిమల్ ఫేమ్ త్రిప్తి డిమ్రీ హీరోయిన్‌గా నటించనుండగా, ప్రభాస్ తో విలన్ గా పోటీ పడేదెవరని అందరిలోనూ ఎంతో క్యూరియాసిటీ నెలకొంది. ఈ నేపథ్యంలో ఇప్పుడు స్పిరిట్ లో నటించబోయే విలన్ గురించి ఓ అప్డేట్ ఫిల్మ్ నగర్ సర్కిల్స్ లో వినిపిస్తోంది. స్పిరిట్ లో బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ ను విలన్‌గా తీసుకోవాలని సందీప్ సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. గతంలో వినయ విధేయ రామలో విలన్‌గా.. ఇప్పటికే సందీప్, వివేక్ ఒబెరాయ్ కు కథ వినిపించి, గ్రీన్ సిగ్నల్ తెచ్చుకున్నారని సమాచారం. రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో వచ్చిన కంపెనీ మూవీతో నటుడిగా మారిన వివేక్ ఒబెరాయ్, తర్వాత తెలుగులో రక్తచరిత్రలో నటించి అందరినీ తన నటనతో మెప్పించారు. ఆ తర్వాత రామ్ చరణ్ వినయ విధేయ రామలో కూడా వివేక్ విలన్‌గా నటించారు.

## 'పెద్ది' ఫస్ట్ సింగిల్

ఈ ఇయర్ సంక్రాంతికి గేమ్ ఛేంజర్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ఆ సినిమాతో తీవ్ర నిరాశను ఎదుర్కొన్నారు. ప్రస్తుతం ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సాన దర్శకత్వంలో పెద్ది అనే సినిమా చేస్తున్నారు రామ్ చరణ్. విలేజ్ బ్యాక్ డ్రాప్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ పాన్ ఇండియా సినిమాపై అందరికీ భారీ అంచనాలున్నాయి. భారీ అంచనాలతో తెరకెక్కుతున్న పెద్ది ఆ అంచనాలకు ఏ మాత్రం తీసిపోకుండా పెద్ది సినిమాను రూపొందిస్తు



న్నారు బుచ్చిబాబు. అందులో భాగంగానే ఇప్పటివరకు సినిమా నుంచి వచ్చిన పోస్టర్లు, గ్లింప్స్ ఆడియన్స్ ను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా, పెద్ది మూవీకి ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న సంగతి తెలిసిందే. అక్షయ్ కుమార్ స్పెషల్ ఎట్రాక్షన్ గా రెహమాన్ మ్యూజిక్ పెద్ది సినిమాకు రెహమాన్ మ్యూజిక్ స్పెషల్ ఎట్రాక్షన్ కానుందని మేకర్స్ ముందు నుంచి చెప్పుకుంటూ వస్తుండగా, ఫస్ట్ సింగిల్‌ను త్వరలోనే రిలీజ్ చేయనున్నామని మొన్నా మధ్య మేకర్స్ చెప్పారు. దీంతో దసరాకు పెద్ది ఫస్ట్ సింగిల్ వస్తుందని అందరూ అనుకోవడంతో పాటూ వార్తలు కూడా వచ్చాయి. తీరా చూస్తే దసరాకు పెద్ది నుంచి ఎలాంటి సాంగ్ రాలేదు. తాజా సమాచారం ప్రకారం, పెద్ది ఫస్ట్ సింగిల్ రెడీగా ఉన్నప్పటికీ పాటను షూట్ చేశాక లిరికల్ వీడియోలో కొన్ని విజువల్స్ ను యాడ్ చేసి ఆ తర్వాతే సాంగ్ ను రిలీజ్ చేద్దామని భావించి పాటను రిలీజ్ చేయలేదని తెలుస్తోంది. పెద్ది నుంచి రానున్న ఫస్ట్ సింగిల్ మంచి లవ్ సాంగ్ అని, రెహమాన్ ఆ సాంగ్ ను చాలా ఫ్రెష్ గా కంపోజ్ చేశారని యూనిట్ సభ్యులంటున్నారు.

## మాస్ రాజా అనార్కలి..!

మాస్ మహారాజ్ రవితేజ నెక్స్ట్ మాస్ జాతర సినిమాతో ప్రేక్ష కుల ముందుకు రాబోతున్నాడు. భాను భోగవరపు డైరెక్షన్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాను సితార నాగవంశీ నిర్మిస్తు న్నారు. మాస్ జాతర సినిమాలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తుంది. ధమాకా హిట్ పెయిర్ మరోసారి మాస్ ఆడియన్స్ కి జాతర శోభ తెచ్చేలా ఈ సినిమా వస్తుంది. ఈ సినిమా రిలీజ్ విషయంలో కాస్త కన్ ఫ్యూజన్ ఏర్పడగా ఫైనల్‌గా అక్టోబర్ 31న ఈ సినిమా రిలీజ్ లాక్ చేశారు. ఈసారి మాస్ రాజా ఫ్యాన్స్‌కి కచ్చితంగా మాస్ ఫీస్ట్ అంటున్నారు మేకర్స్. ఇక ఈ సినిమా తర్వాత రవి తేజ కిషోర్ తిరుమల డైరెక్షన్‌లో సినిమా చేస్తున్నాడు. అనార్కలి టైటిల్‌తో వస్తున్న ఈ సినిమాలో కెతిక శర్మ, ఆషిక రంగనాథ్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. కిషోర్ తిరుమల సినిమాలన్నీ చాలా సైలెంట్‌గా ఎమోషనల్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్స్‌గా ఉంటాయి. అతను మాస్ మహారాజ్ రవితేజతో సినిమా చేయడం సంథింగ్ స్పెషల్‌గా ఉంది. ఐతే ఈ సినిమా



యూరప్ షెడ్యూల్ ఒక్కటి పెండింగ్ ఉందట. అక్షయ్ కుమార్ త్వరలోనే యూరప్ వెళ్లి అక్కడ లాంగ్ షెడ్యూల్‌లో సినిమా పూర్తి చేస్తారట. ఈ సినిమాను 2026 సంక్రాంతికి రిలీజ్ చేసేలా ప్లానింగ్ ఉంది. ఎస్. ఎల్.వి బ్యానర్‌లో సుధాకర్ చెరుకూరి ఈ సినిమా నిర్మిస్తున్నారు. అనార్కలి సినిమా రవితేజ సినిమాల్లో ప్రత్యేకమైన సినిమాగా మరోసారి రవితేజ వింటేజ్ డేస్ ని గుర్తు చేసేలా ఉంటుందని అంటున్నారు. మాస్ జాతర రిలీజ్ అవ్వడమే ఆలస్యం.. మాస్ జాతర రిలీజ్ అవ్వడమే ఆలస్యం నవం బర్ కల్లా అనార్కలిని కూడా పూర్తి చేసి జనవరి రిలీజ్‌కు రెడీ అవ్వాలని ఫిక్స్ అయ్యారు మేకర్స్. రవితేజ అనార్కలి దూకుడు చూస్తుంటే కచ్చితంగా సినిమా సంథింగ్ స్పెషల్ అనిపిం చేలా ఉంది. ఐతే సంక్రాంతి బరిలో ఆల్రెడీ చిరంజీవి మన శంకరవరప్రసాద్, ప్రభాస్ రాజా సాబ్ వస్తున్నాయి. అవి చాలదు అన్నట్టు నవీన్ పొలిశెట్టి అనగనగా ఒక రాజు వస్తుంది. రవితేజ అనార్కలి కూడా పొంగల్ ఫైట్ కి రెడీ అనేస్తు న్నారు. మరి ఈ టఫ్ ఫైట్‌లో ఎవరు విజేతగా నిలుస్తా రన్నది చూడాలి. రవితేజ కూడా ఈమధ్య వరుస ఫ్లాపులతో కెరీర్ కాస్త ట్రాక్ తప్పారు. అందుకే రాబోతున్న రెండు సిని మాలతో రవితేజ మరోసారి తన ఎనర్జీ ఏంటన్నది చూపించాలని ఫిక్స్ అయ్యారు.

## నాని సుజిత్ రిలీజ్ టార్గెట్



ఓజీ తో పవర్ ప్యాక్డ్ హిట్ అందుకున్నాడు సుజిత్. పవన్ కళ్యాణ్ మీద అతనికి ఉన్న అభిమానం ఏంటో చూపించాడు. ఫ్యాన్స్ అంతా ఆయన్ను ఎలా చూడాలని అనుకున్నారో అలా చూపించాడు. ఐతే ఓజీ తర్వాత సుజిత్ తన నెక్స్ట్ సినిమా న్యాచురల్ స్టార్ నానితో చేస్తున్నాడు. ఈ సినిమా ఒక రొమాంటిక్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా రాబోతుందని తెలుస్తుంది. బ్లడీ రోమియో టైటిల్ ని ఈ సినిమాకు పెట్టబోతున్నారని టాక్. ఐతే బ్లడీ రోమియో సినిమా డిఫరెంట్ ఎక్స్ పీరియన్స్ అందిస్తుందని తెలుస్తుంది. అక్షయ్ కుమార్ ఒత్తైన జుట్టు గుబురు గడ్డంతో.. ఈ సినిమాను దసరా సందర్భంగా ముహూర్తం పెట్టారు. నాని ది ప్యారడైజ్ కోసం ఒత్తైన జుట్టు గుబురు గడ్డంతో కనిపించాడు. ఐతే బ్లడీ రోమియోలో నాని ఎలా కనిపిస్తా డన్నది తెలియాల్సి ఉంది. ఐతే ఈ సినిమా ముహూర్తం రోజే రిలీజ్ టార్గెట్ ఫిక్స్ చేసుకున్నారు. నాని ది ప్యారడైజ్ సినిమా 2026 మార్చి 26న రిలీజ్ లాక్ చేశారు. ఆ డేట్ కి ఎట్టి పరిస్థితుల్లో సినిమా తెచ్చేలా ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఐతే మార్చిలో నాని ది ప్యారడైజ్ రిలీజ్ ఉండగా డిసెంబర్ లో మరో సినిమా వచ్చేలా ప్లాన్ చేస్తున్నారు. సుజిత్ సాహో, ఓజీ రెండు సినిమాలు కూడా ఎక్కువ టైం తీసుకుని చేశాడు. కానీ నాని సినిమాను మాత్రం మొత్తం 8, 9 నెలల్లో రిలీజ్ పూర్తి చేయబోతున్నారు. ఓజీ సినిమా తర్వాత సుజిత్ సినిమా మీద భారీ హైప్ ఉంది. అందులోనూ నానితో చేస్తున్న సినిమా కాబట్టి మరింత క్రేజ్ ఉంది. బ్లడీ రోమియోలో డిఫరెంట్ అటెంప్ట్.. నాని ప్రతి సినిమాను పఫెక్ట్ ప్లానింగ్‌తో వస్తున్నాడు. ది ప్యారడైజ్ సినిమాలో జడల్ రోల్‌తో డిఫరెంట్ ఎక్స్ పెరిమెంట్ చేస్తున్నాడు. మరోసారి బ్లడీ రోమియోలో డిఫరెంట్ అటెంప్ట్ చేస్తున్నాడు. సుజిత్ టేకింగ్ తప్పకుండా నాని ఫ్యాన్స్‌కి స్పెషల్ ట్రీట్ ఇస్తుందని చెప్పొచ్చు. నాని ది ప్యారడైజ్ సినిమా కూడా శ్రీకాంత్ ఓదెల డిఫరెంట్ కాన్సెప్ట్‌తో వస్తుంది. సినిమాలో ప్రతి యాస్పెక్ట్ ఆడియన్స్ ని థ్రిల్ చేసేలా ఉంటుందట. దసరాతో శ్రీకాంత్ ఓదెల నానికి మాస్ హిట్ ఇచ్చాడు. ది ప్యారడైజ్‌తో మరో సూపర్ హిట్ ఇవ్వాలని చూస్తు న్నాడు. నాని సుజిత్ కలయికలో వస్తున్న సినిమా కూడా నెక్స్ట్ ఇయర్ రిలీజ్ కు రెడీ ప్లాన్ చేస్తున్నారు.

## బెడిసికొట్టిన జాన్వీ స్ట్రాటజీ



బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ ఓ పక్క సౌత్ ఇండస్ట్రీలో స్టార్ హీరోలతో నటిస్తూనే.. మరోవైపు బాలీవుడ్‌లో టైర్2 హీరోలతో నటిస్తోంది. సౌత్ ఇండస్ట్రీలో ఈ హీరోయిన్ నటించిన సినిమా హిట్ అయినా క్రెడిట్ మాత్రం దక్కలేదు. ఇప్పుడు బాలీవుడ్‌లో వరుస సినిమాలు చేసినప్పటికీ ఒక్క సినిమా కూడా పేరు తెచ్చిపెట్టడం లేదు. దానికి కారణం అవుట్ డేటెడ్ కథలను ఎంచుకోవడమే. అన్నీ పాత చింతకాయ పచ్చడి కథలను ఎంచుకోవడం వల్లే జాన్వీకపూర్‌కి బాలీవుడ్‌లో వరుస ఫ్లాప్‌లు ఎదురవుతున్నాయి అని సినీ విశ్లేషకులు కూడా చెబుతున్నారు.. అలా అని యాక్టింగ్ బాలేదని కాదు. తనకు ఇచ్చిన పాత్రకి 100% న్యాయం చేస్తుంది. కానీ ఎందుకో ఈమె ఎంచుకునే కథలు ప్రేక్షకులను ఆకట్టుకోవడం లేదు. ఫలితంగా సినిమాలన్నీ బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్స్‌గా నిలుస్తున్నాయి. అయితే రీసెంట్‌గానే ఈ హీరోయిన్ పరమ్ సుందరి అనే మూవీతో మన ముందుకు వచ్చింది.కానీ ఈ సినిమా ఎలాంటి రిజల్ట్ ఇచ్చిందో చెప్పనక్కర్లేదు. అక్షయ్ కుమార్ మళ్లీ బెడిసి కొట్టిన మూవీ.. దీనికి తోడు ఇటీవల హోమ్ బౌండ్ అనే సినిమా కూడా విడుదలయ్యింది. ఈ సినిమా ఏకంగా ఆస్కార్ ప్రదర్శనకి కూడా ఎంపికైంది. కానీ ఈ సినిమా థియేటర్లలోకి వచ్చిన విషయం కూడా తెలియదు. అలా మొదటి రోజు కేవలం 30 లక్షల కలెక్షన్స్ మాత్రమే వసూలు చేసింది. దసరా సందర్భంగా విడుదలైన సన్నీ సంస్కారికీ తులసీ కుమారి సినిమా కూడా పాత చింతకాయ పచ్చడి లాగే ఉంది. ఈ సినిమా అక్టోబర్ 2న కాంతార: చాప్టర్1 మూవీకి పోటీగా విడుదలైనప్పటికీ.. ఆ సినిమా కలెక్షన్ల ముందు ఈ సినిమా నిలవలేకపోయింది. ముఖ్యంగా ఈ సినిమా కోసం జాన్వీ కపూర్, వరుణ్ ధావన్ లు ఇద్దరు గట్టి ప్రమోషన్స్ చేసినప్పటికీ సినిమాకి ఫలితం లేకుండా పోయింది. రొటీన్ కథతో బోర్ కొట్టించారుగా.. ముఖ్యంగా ఈ సినిమా స్టోరీ చూసుకుంటే ప్రేమించిన వాళ్లపై రివేంజ్ తీర్చుకునే నేపథ్యంలో తెరకెక్కిన స్టోరీ.. ఇందులో సన్నీ పాత్రలో వరుణ్ ధావన్, తులసి కుమారి పాత్రలో జాన్వీ కపూర్ నటించారు. ఇందులో సన్నీ పాత్రలో చేసిన వరుణ్ ధావన్ మొదట హీరోయిన్ సన్యా మల్హోత్రాని ప్రేమిస్తాడు. కానీ సన్యా మల్హోత్రా మాత్రం వాడు కొని వదిలేసి కోటీశ్వరుడిని వివాహం చేసుకోవాలని ఫిక్స్ అవుతుంది. దాంతో వరుణ్ ధావన్ ఎలాగైనా ప్రేమించిన అమ్మాయిపై రివేంజ్ తీర్చుకోవడం కోసం తన గర్ల్ ఫ్రెండ్‌ని పెళ్లి చేసుకోబోతున్న వ్యక్తి మాజీ గర్ల్ ఫ్రెండ్ అయినా తులసి కుమారి అంటే జాన్వీ కపూర్‌తో చేతులు కలిపి రివేంజ్ తీర్చుకోవడానికి ఇద్దరు ప్లాన్ వేస్తారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044